


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 76

మంగళవారం | 9 జనవరి 2024 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ త్రయోదశి రా.8.46, జ్యేష్ఠ రా.8.04 వర్జ్యం తె.3.56 నుండి 5.30 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.35 వరకు తిరిగి రా.10.52 నుంచి 11.44 వరకు

## బిల్కిస్ బానో కేసులో

# వాళ్లు దోషులే

### ఆ 11 మంది దోషుల విడుదల చెల్లదు



● విడుదల హక్కు గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టీకరణ ● రెండు వారాల్లోగా దోషులు పోలీసులకు లొంగిపోవాలని ఆదేశం ● 1992 నాటి చట్టాన్ని ఆధారంగా చూపిన ప్రభుత్వం

వివరాలు-2లో

## పార్లమెంట్ ఎన్నికలపై

# బిజెపి దృష్టి

● తెలంగాణలో లోక్‌సభ నియోజకవర్గాలకు బీజేపీ ఇన్‌చార్జీల నియామకం ● లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బీజేపీ ● హైదరాబాద్ ఇన్‌చార్జ్‌గా రాజాసింగ్ ● సికింద్రాబాద్ ఇన్‌చార్జ్‌గా డాక్టర్ లక్ష్మణ్

త్వరలోనే దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో బీజేపీ లోక్ సభ ఎన్నికలపై దృ్వాష్టి సారించింది. రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలకు ఇన్ ఛార్జులను నియమించింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్నారు.




3లో

## విద్యతోటే అభివృద్ధి సాధ్యం



● అందుకు పేదలకు నాణ్యమైన విద్యను అందించాలి ● 40వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి ● బి.సి ఉద్యోగ సంఘం సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

6లో

## పుణె ఉప ఎన్నికపై సుప్రీం స్టే

● వృథా ప్రయాసే అవుతుందని వెల్లడి ● బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పు సరికాదు ● ఈ ఏడాది జూన్ 16తో ముగియనున్న లోక్‌సభ పదవీకాలం



6లో

## బిల్ట్ మిల్లులో

# పురోగతి

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ ● పునరుద్ధరించడానికి ఫిన్ క్వెస్ట్ రెడీ ● ఐటీసీ ప్రతినిధులతో సీఎం సమీక్ష ● మిల్లును తెరిపించేందుకు సాధ్యాసాధ్యాలపై ఆరా ● పాల్గొన్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి, సీఎంఓ అధికారులు, ములుగు కలెక్టర్ తదితరులు

ములుగు జిల్లా కమలాపురంలో బల్లాపూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ పునరుద్ధరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతడ్డి సోమవారం రాష్ట్ర సచివాలయంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మిల్లులో వస్త్రాల తయారీకి ఉపయోగించే కలప గుజ్జు తయారీ చేస్తారు. 2014లోనే ఈ మిల్లు మూతపడింది.



6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 22న రామాలయ ప్రాణప్రతిష్ఠ

● కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు ● కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని మోడీ ● పలువురు సినీ, రాజకీయ, క్రీడారంగ ప్రముఖులకూ ఆహ్వానపత్రికలు

అయోధ్యలో జనవరి 22న జరగనున్న శ్రీ రామ మందిర ప్రారంభోత్సవానికి వడివడిగా ఏర్పాట్లు జరగుతున్నాయి. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ క్రమంలో అయోధ్య నగరాన్ని అద్భుతంగా అలంకరిస్తున్నారు. ప్రధాన రహదారుల్లో సూర్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. నయాఘాట్ సమీపంలోని లతా మంగేష్కర్ చౌక్‌ను అయోధ్య బైపాస్‌తో కలిపే ధర్మమార్గం రహదారికి ఇరువైపులా 40 సూర్య స్తంభాలను ఏర్పాటు చేశారు.



### అంతా ఇంతే!



అయినా సరే లగడపాటి సర్వేలు తప్పవా

## డ్రగ్స్ రహిత ఏపీ కోసం

# యుద్ధం చేద్దాం

● వైసీపీ సర్కారు పాపాలు ● స్కూలు విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయి : లోకేశ్ ● ఏపీలో బాలల భవిష్యత్తు నాశనం అవుతోందన్న లోకేశ్ ● స్కూళ్లలోకి గంజాయి, డ్రగ్స్ ప్రవేశించాయని విమర్శ ● రండి... మహమ్మారిపై పోరాడుదాం అంటూ ప్రజలకు పిలుపు ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



వైసీపీ సర్కారు పాపాలు..పాఠశాల విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. పాఠశాలల్లో గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలతో విద్యార్థి దశలోనే పిల్లల బంగారు భవిష్యత్తు నాశనమవుతోందన్నారు. ప్రజలారా కలిసి రండి..మహమ్మారిపై యుద్ధం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు లోకేశ్ ఓ వీడియో విడుదల చేశారు. వైసీపీ పాలనలో బడి, గుడిలోకి గంజాయి వచ్చేసింది. విద్యార్థులు మద్యం మత్తులో బడికొస్తున్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలకు

# రంగం సిద్ధం

● మరో రెండు పథకాలపై కసరత్తు పూర్తి ● ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి దిశా నిర్దేశం ● కొత్త రేషన్ కార్డులపై కూడా త్వరలో కార్యాచరణ ● పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన నెల రోజుల లోపే పాలనా రంగంలో రేవంత్ రెడ్డి అప్రతిహతంగా దూసుకుపోతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్ధమవు తున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం గ్యారంటీల అమలుపై వేగంగా అడుగులు వేస్తోంది.



6లో

సూర్య
విజయవాడ
మంగళవారం
9 జనవరి 2024



## 90 రోజుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు : హోమ్ మంత్రి తానేటి వనిత



సూర్య, కొవ్వూరు బ్యూరో ప్రతినిధి : దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ 90 రోజుల్లో ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత అన్నారు. హోంమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో సోమవారం చాగల్లు మండలం ఇళ్ల పట్టాల పంపిణీ జరిగింది. చాగల్లు మండలంలోని వివిధ గ్రామాల నుండి 27 మంది లబ్ధిదారులకు 90 రోజుల్లో ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. అలాగే చాగల్లు మండలంలో నెలటూరు గ్రామంలో 18 మందికి, నందిగంపాడులో 21 మందికి మొత్తం 39 మందికి 49 ఎకరాల 39 సెంట్ల ఏనాం భూములను పంపిణీ చేశారు. వీటి విలువ దాదావు 9 కోట్ల 54 లక్షల 47 వేల ఎనిమిది వందలు ఉంటుందని తెలిపారు. కలవలపల్లి(1.70 సెంట్లు), దారవరం(0.55 సెంట్లు), మల్లవరం శివారు గౌరీ పల్లి(0.27 సెంట్లు)లోని ఎస్సీ సామాజిక వర్గ ప్రాంతాలకు స్మశాన వాటికల కోసం 44 లక్షల 60 వెల్ రూపాయల విలువగల మొత్తం రెండెకరాల 52 సెంట్ల భూమిని హోంమంత్రి అందించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వనిత మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయని తెలిపారు. పట్టాలతో పాటు లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. డ్వాక్రా గ్రూపుల్లో ఉంటే ఇంటి నిర్మాణానికి రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నారన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీరు, రోడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకి మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సీఎం జగనే మళ్లీ ముఖ్యమంత్రిగా, కొవ్వూరు ఎమ్మెల్యేగా తానేటి వనితనే గెలుస్తారని తెలిపారు.

# బిల్కిస్ బానో కేసులో వాళ్లు దోషులే



● విడుదల హక్కు గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టీకరణ ● రెండు వారాల్లోగా దోషులు పోలీసులకు లొంగిపోవాలని ఆదేశం ● 1992 నాటి చట్టాన్ని ఆధారంగా చూపిన ప్రభుత్వం

న్యూఢిల్లీ ... బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సోమవారం ఉదయం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2002 సంవత్సరంలో జరిగిన గుజరాత్ అల్లర్లలో బిల్కిస్ బానోపై అత్యాచారం చేసి ఆమె కుటుంబాన్ని హతమార్చిన 11 మంది దోషులను విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం రెండేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. అత్యాచారం, హత్య కేసుల్లో దోషులుగా తేలిన 11 మందిని గుజరాత్ సర్కారు 2022 సంవత్సరంలో విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బిల్కిస్ బానో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బి.వి. నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం సమర్థించింది. ఈ కేసుకు సంబంధించిన విచారణ మహారాష్ట్రలో జరిగినందున ఆ 11 మంది దోషుల విడుదల ఆర్డర్‌ను ఆమోదించే హక్కు గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. నేరస్థులను విచారించిన రాష్ట్రం (మహారాష్ట్ర) మాత్రమే వారి విడుదలపై నిర్ణయం తీసుకోగలదు అని సుప్రీంకోర్టు తెలిపింది. రెండు వారాల్లోగా 11 మంది దోషులు పోలీసులకు లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ తీర్పు ఇచ్చే క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యవసానాల అలజడులను పట్టించుకోకుండా చట్టబద్ధమైన పాలనను మనం కాపాడుకోవాలి. బాధితురాలి హక్కులను పరిరక్షించడం ముఖ్యం. మహిళలకు గౌరవం దక్కి తీరాలి. ఒక మహిళ సమాజంలో ఏ స్థితిలో జీవిస్తున్నా.. గౌరవింపబడాలి. ఒక మహిళ ఏ మతానికి చెందినదైనా.. గౌరవం పొందాలి. మహిళలపై జరిగిన క్రూరమైన నేరాలలో పాల్గొన్న వారికి ఉపశమనం ఇవ్వాలనే ఆలోచన సరికాదు అని జస్టిస్ నాగరత్న కామెంట్ చేశారు. 11 మంది దోషులను గుజరాత్ ప్రభుత్వం ఎదుట ముందస్తు ఉపశమనం కోసం అప్పీల్ చేసుకోవడానికి అనుమతిస్తూ 2022 మేలో నాటి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి (రిటైర్డ్) ఇచ్చిన తీర్పును కూడా ధర్మాసనం తప్పుపట్టింది. 2002 గుజరాత్ అల్లర్ల టైంలో బిల్కిస్ బానోతో, ఆమె కుటుంబంతో చేసిన దారుణాల వాస్తవాలను దాస్తూ.. జైలు నుంచి విడుదలను కోరుతూ మోసపూరిత మార్గంలో 11 మంది దోషులు ఆనాడు గుజరాత్ సర్కారుకు దరఖాస్తు చేసుకున్నారని సుప్రీంకోర్టు తెలిపింది. 2022లో స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుజరాత్ ప్రభుత్వం 11 మంది బిల్కిస్ బానో కేసులోని దోషులకు క్షమాభిక్ష ప్రసాదించి విడుదల చేసింది. వీరి విడుదలపై సిఫారసు చేసేందుకు గుజరాత్ ప్రభుత్వం అప్పట్లో నియమించిన కమిటీ దోషులకు అనుకూలంగా నివేదిక ఇచ్చింది. ఇప్పటికే 14 ఏళ్ల జైలు శిక్ష అనుభవించిన 11 మంది ఖైదీలు సత్ప్రవర్తనను ప్రదర్శిస్తున్నారు.

# సంక్షేమ సారథి జగన్‌ని మళ్లీ గెలిపించుకుందాం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా సంక్షేమమే పరమావధిగా నాలుగున్నర ఏళ్ల కాలంలో విప్లవాత్మకమైన సంస్కరణను తెచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ సిపి దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ద్వితీయ తృతీయ స్థాయి నాయకుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో సమస్యలను స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోని పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏవైనా సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తానని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్తానని వారికి వివరించారు. వైఎస్సార్సీపీ మరోసారి అధికారంలోకి తీసుకొచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించుకోవాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో వైఎస్ఆర్ సిపి 2014,2019 లో గెలిచిన విధంగానే మరోసారి గెలిపించి హాట్రిక్ సాధించాలని అన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రతి కుటుంబం సంతోషమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. నాలుగున్నరేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. పార్టీలో నాయకులు మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పార్టీ విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అందరం కట్టుబడి కలిసి ముందుకు వెళ్లాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అది కేవలం జగన్ కృషి పట్టుదల వల్లనే వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్రం దశ దిశను మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. ఆయన సారథ్యంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని చెప్పారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు గజ్జల బ్రహ్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,హనీఫ్,ఓబుల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# యువతకు చేరువగా 'ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్'




● నైపుణ్యాభివృద్ధి,శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ● ఉపాధి,శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ ప్రారంభం ● ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీ భవన నిర్మాణాల పురోగతిపై సమీక్ష ● నైపుణ్యం, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా మంత్రి మార్గనిర్దేశం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : యువతీయువకులకు ఉద్యోగావకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. విద్యార్హత, అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల సమాచారం తెలుసుకుని ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వీలుగా వెబ్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సోమవారం 'ఎంప్లాయ్ మెంట్ ఎక్ఛేంజ్' వెబ్ పోర్టల్ ను ఆవిష్కరించారు. ఎంప్లాయ్ మెంట్ ఎక్ఛేంజ్ నమోదులో గతంలో సీనియార్టిని బట్టి ఉద్యోగాల భర్తీ జరిగేదని..ఇప్పుడు మారుతున్న పరిస్థితులకు తగ్గట్లు వెబ్ పోర్టల్ ప్రారంభించడం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ఉద్యోగం అనివార్యమనుకునే యువత ఎక్కడెక్కడో శోధించాల్సిన పని లేకుండా సమస్త సమాచారం, సమగ్ర రంగాలకు సంబంధించిన వివరాలను ఈ వెబ్ పోర్టల్ ద్వారా యువతకు మరింత చేరువ చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. టెన్త్ దగ్గర నుంచి డిగ్రీ, డిప్లమో ఏది చేసినా సరే ... పోర్టల్ లో నమోదు చేసుకుంటే పూర్తి సమాచారాన్ని బట్టి ఆయా రంగాలలో గల ఉపాధి అవకాశాలు వెంటనే తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎంప్లాయ్ మెంట్ కార్డు లాగిన్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. గతంలో ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి ఉద్యోగవకాశాలలో ప్రాధాన్యత ఉండడం వలన రిజిస్ట్రేషనం నంబర్ ను పదిలంగా దాచుకునేవారని నాటి పరిస్థితులను మంత్రి బుగ్గన ప్రస్తావించారు. మంత్రి బుగ్గన సొంత నియోజకవర్గం డోన్ లోని ప్యాపిలి మండలంలో ఇటీవల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసిన నేపథ్యంలో దానికి సమీపంలోని ఖాళీ స్థలంలో సెంటర్ కు అనుబంధంగా వర్క్ షాప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని నైపుణ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ను ఆదేశించారు. కర్నూలు ఎయిర్ పోర్టులో పైలెట్ శిక్షణా కేంద్రంతో పాటు ఏరో స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడమే కాకుండా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు దిశగా మంత్రి బుగ్గన మార్గనిర్దేశం చేశారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, డిగ్రీ కోర్సులు సహా ఐ.టీ, టెక్నికల్ రంగాలపై యువత ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో 'ఎంప్లాయ్ మెంట్ ఎక్ఛేంజ్' ను వారి అవసరాలకు పెద్దపీట వేస్తూ రూపొందించినట్లు నైపుణ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ ఆన్లైన్ సేవలు భారత ప్రభుత్వ నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ తో అనుసంధానం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం, ప్రైవేట్ ఉద్యోగమేదైనా దానికి సంబంధించిన సమాచారం అధికారికంగా తెలుసుకుని, దరఖాస్తు చేసుకునేందుకు అనువుగా పోర్టల్ ను తీర్చిదిద్దినట్లు ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య పేర్కొన్నారు. ఆధార్, ఫోన్ నంబర్ ద్వారా లాగిన్ అయి విద్యార్హతల వివరాలను పోర్టల్ లో వెల్లడించగానే రిజిస్ట్రేషన్ నంబర్ మొబైల్ కి సందేశంగా వస్తుందన్నారు. అభ్యర్థుల వివరాలు జిల్లా స్థాయి అధికారికి చేరి, వారి ఆమోదంతో ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ తెలియజేయడం జరుగుతుందన్నారు.

ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీ భవన నిర్మాణాల పురోగతిపై సమీక్ష : ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటివరకు 29 మోడల్ కెరీర్ సెంటర్ల స్థాపనకు రూ. 5 కోట్ల ప్రతిపాదనలను భారత ప్రభుత్వము ఆమోదించిందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. అందులో భాగంగా ఇప్పటికే 12 ఉపాధి కార్యాలయాలను మోడల్ కెరీర్ సెంటర్లుగా నవీకరించినట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీ భవన నిర్మాణాల పురోగతిపై ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఎంపీల నిధుల ద్వారా నిర్మాణం చేపడుతున్న ఐటీఐ కళాశాల భవనాలు అనంతపురం, చిత్తూరు, కర్నూలు, పశ్చిమగోదావరి జిల్లాలలో పూర్తయ్యాయి. కృష్ణా,గుంటూరు, నెల్లూరు జిల్లాలలో నిర్మిస్తోన్న ఐటీఐ కళాశాల భవనాలు తుది దశకు చేరాయి. కొత్తగా నిర్మించే భవన నిర్మాణాలకు సంబంధించి పలు అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. రాజమండ్రి, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలలో చేపడుతున్న ఐటీఐ భవన నిర్మాణాలు కూడా ముగింపు దశకు చేరాయి. విశాఖపట్నం, కడప జిల్లాలలో భవనాలు కడుతున్న స్థలాలు మారడం కారణంగా కొంచెం వెనుకబడినట్లు మంత్రి బుగ్గనకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వివరించారు. జనవరి 9వ తేదీ మంగళవారం నిర్వహించనున్న రీజనల్ ఇండస్ట్రీ వర్క్ షాప్ కు 101 మంది ఐ.టీ, మానుఫాక్చరింగ్ , పరిశ్రమ రంగాలకు చెందిన వారిని ఆహ్వానించినట్లు ఏపీఎస్ఎస్డీసీ ఎండీ డాక్టర్ వినోద్ కుమార్ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు వివరించారు.

# డ్రగ్స్ రహిత ఏపీ కోసం యుద్ధం చేద్దాం



● వైసీపీ సర్కారు పాపాలు ● స్కూలు విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయి : లోకేశ్ ● ఏపీలో బాలల భవిష్యత్తు నాశనం అవుతోందన్న లోకేశ్ ● స్కూళ్లలోకి గంజాయి, డ్రగ్స్ ప్రవేశించాయని విమర్శ ● రండి... మహమ్మారిపై పోరాడుదాం అంటూ ప్రజలకు పిలుపు ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

సూర్య, అమరావతి బ్యూరో ప్రతినిధి : వైసీపీ సర్కారు పాపాలు..పాఠశాల విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. పాఠశాలల్లో గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలతో విద్యార్థి దశలోనే పిల్లల బంగారు భవిష్యత్తు నాశనమవుతోందన్నారు. ప్రజలారా కలిసి రండి..మహమ్మారిపై యుద్ధం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు లోకేశ్ ఓ వీడియో విడుదల చేశారు. వైసీపీ పాలనలో బడి, గుడిలోకి గంజాయి వచ్చేసింది. విద్యార్థులు మద్యం మత్తులో బడికొస్తున్నారు. సీఎం జగన్ ఇంటి ఎదురుగా గంజాయికి బానిసైన పిల్లాడి తల్లి ఆవేదన వ్యక్తం చేస్తే.. ఆమెని పోలీసులు బెదిరించి నోరు మూయించారు. సీఎం ఇంటికి సమీపంలో డ్రగ్స్ మత్తులో గ్యాంగ్ రేప్ జరిగితే నేటికీ నిందితుడిని పట్టుకోలేదు. అక్కడే మద్యం మత్తులో ఓ ఉన్మాది.. అంధురాలిని హత్యచేస్తే చర్యల్లేవు. గంజాయి, మద్యం, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల నుంచి పిల్లల్ని కాపాడే వరకూ పోరాడుతూనే ఉంటా. చంద్రగిరిలో 9వ తరగతి అమ్మాయి గంజాయికి బానిసైంది. చోడవరంలో ఏడో తరగతి విద్యార్థులు స్కూలులో మద్యం తాగారు. వీడియో తీసిన వ్యక్తిపై వారు దాడికి పాల్పడ్డారు. దండుపాళ్యం వైకాపా సర్కారుకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఈ మహమ్మారిపై ప్రతిపక్షంగా ఉంటూనే రాజీలేని పోరాటం సాగిస్తున్నాం. తెదేపా-జనసేన ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం మనమంతా కలిసి యుద్ధం చేద్దాం. మన పిల్లల్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

## రాజకీయాల్లోకి తిరిగి వచ్చే ప్రసక్తే లేదు



సూర్య, రాజమహేంద్రవరం బ్యూరో ప్రతినిధి : రాజకీయాల్లోకి తిరిగి వచ్చే ప్రసక్తే లేదని మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలో మాజీ ఎంపీ హర్షకుమార్‌ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాకినాడలో శుభ కార్యానికి వెళ్లాల్సి ఉంది. మార్గ మధ్యంలో హర్షకుమార్‌ను కలిశా. ప్రజల కోసం భవిష్యత్తును లెక్కచేయకుండా కాంగ్రెస్‌ను విడిచిపెట్టాం. ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలతో మేం పూర్తిగా విభేదించాం. నాకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచనే లేదు. ఉండవల్లి అరుణ్‌కుమార్, హర్షకుమార్ ఎక్కడ పోటీ చేసినా మద్దతిస్తా. అవసరమైతే వారి తరవున ప్రచారం చేస్తా. గతంలో జాతీయ, ప్రాంతీయ పార్టీల మధ్య పోటీ ఉండేది. ఇప్పుడు ప్రాంతీయ పార్టీల మధ్య పోటీ విపరీతంగా ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా సంతోషమని లగడపాటి వెల్లడించారు.

## ఏపీలో 108, 104 సిబ్బంది సమ్మె నోటీసులు



సూర్య, అమరావతి బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో 108, 104 సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. జనవరి 22లోవు తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే 23 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు సమ్మె నోటీసుల ప్రతులను ఆరోగ్యశ్రీ సీఈవో, వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేశారు. మొత్తం 7వేల మంది ఉద్యోగులు 108, 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో పనిచేస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈఎంటీ పోస్టుల భర్తీలో వెయిటేజీ కల్పించాలని కోరారు. ఈ నెల 22 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.

## ఓటరు జాబితా సవరణకు చర్యలు



సూర్య, వెలగపూడి బ్యూరో ప్రతినిధి : ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామని ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12లోవు పరిష్కరిస్తామని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గందరగోళం లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు. మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ కేసులు, ఓటు బదిలీ దరఖాస్తులను ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించాం. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా తేల్చాం. కొన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. చంద్రగిరి నియోజకవర్గంలో ఐపీసీ, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టాం. అక్కడ ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది బీఎల్‌వోలపై చర్యలు తీసుకున్నాం. పర్చూరులో 10 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశాం. జీరో డోర్ నంబర్లు, ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97 శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించాం. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయని ముకేశ్‌కుమార్ మీనా వివరించారు.

## అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం పిరికిపంద చర్య



సూర్య, వెలగపూడి బ్యూరో ప్రతినిధి :ఏపీలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయ సిబ్బంది తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ 28 రోజులుగా సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినప్పటికీ అంగన్వాడీలు బెదిరేది లేదంటూ సమ్మెను కొనసాగిస్తున్నారు. అంగన్వాడీలకు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో, టీడీపీ నేత, మాజీ మంత్రి పీతల సుజాత ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని తప్పుబట్టారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని అడుగుతున్న అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం పిరికిపంద చర్య అని మండిపడ్డారు. భీమవరంలో పీతల సుజాత ఇవాళ అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, టీడీపీ హయాంలో అంగన్వాడీలకు రెండు సార్లు జీతాలు పెంచామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం వచ్చాక అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

## జగన్ ఆ విషయంలో మాత్రం మాటకు కట్టుబడ్డాడు



సూర్య, వెలగపూడి బ్యూరో ప్రతినిధి :తాము చేపడుతున్న 'రా కదలిరా' సభలకు ప్రజలు పోటెత్తుతుండడం.. సూపర్ సిక్స్ పథకాలకు విపరీతమైన ఆదరణ లభిస్తుండడం చూసి జగన్ రెడ్డి, మంత్రులు ఓర్వలేకపోతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. అందుకే తమపై పిచ్చిప్రేలాపనలు పేలుతున్నారని మండిపడ్డారు. మాట తప్పను-మడమ తిప్పను, విశ్వసనీయతతో ఉంటానన్న జగన్... ప్రజల్ని రాష్ట్రాన్ని దోచుకునే విషయంలో మాత్రమే తనమాటకు కట్టుబడ్డాడని కొల్లు రవీంద్ర వ్యంగ్యం ప్రదర్శించారు. హామీల అమలుకు రోడ్డెక్కిన అంగన్ వాడీ సిబ్బందిపై ఎస్మా చట్టం ప్రయోగించడమేనా మాట తప్పకపోవడం అంటే? అని ప్రశ్నించారు.మాట తప్పకపోవడం అంటే రైతుఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో తొలిస్థానంలో నిలపడమా? మడమ తిప్పకపోవడమంటే, మద్యనిషేధమని చెప్పి మహిళల తాళిబొట్లు తెంచడమా? తల్లిని, చెల్లిని రాష్ట్రం నుంచి తరిమేయడమేనా జగన్ రెడ్డి చెప్పిన విశ్వసనీయత? అంటూ కొల్లు రవీంద్ర నిలదీశారు. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో కొల్లు రవీంద్ర మీడియా సమావేశం నిర్వహించారు. రా కదలిరా కార్యక్రమం ద్వారా చంద్రబాబు రాష్ట్రంలోని ప్రజలతో మమేకమవుతున్నారని, టీడీపీ చేపట్టిన బహిరంగ సభలకు ప్రజలు భారీస్థాయిలో తరలి వచ్చి, ఈ అరాచక ప్రభుత్వ దుర్మార్గ పాలనను ఇకపై సహించేది లేదని గొంతెత్తుతున్నారని వివరించారు.

## కథ విభాగలో గౌరీశంకర్‌కు ఉత్తమ ప్రశంస

సూర్య, రాజమహేంద్రవరం బ్యూరో ప్రతినిధి : రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 5,6,7 తేదీలలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభలలో కథ విభాగలో గౌరీశంకర్ కు ఉత్తమ ప్రశంస లభించింది. ఆయన గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాలలో తెలుగు విభాగాధిపతి గా చేస్తున్నారు. గౌరీశంకర్ ఇంతవరకు వందకు పైగా కథలు, 200 పైగా సాహితీ వ్యాసాలు రాశారు. ఏడు పుస్తకాలు వేశారు. కథ విభాగం లో రెండు వందలమంది పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా గౌరీశంకర్ ను గురజాడ విద్యాసంస్థల అధినేత జి. వి.స్వామి నాయుడు, గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వులఖండ శ్రీనివాసరావు, డా. మార్తాండ కృష్ణ, కె. వి. వి.సత్యన్నారాయణ, మానేజ్ మెంట్ విభాగాధిపతి మహేష్, అధ్యాపక బృందం అభినందించారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
9 జనవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

"భారత్ మరో మైలురాయిని సృష్టించింది. భారత దేశ మొట్టమొదటి సోలార్ అబ్జర్వేటరీ ఆదిత్య-ఎల్1 గమ్యస్థానానికి చేరుకుంది. అత్యంత సంక్లిష్టమైన మరియు జటిలమైన అంతరిక్ష యాత్రలను విజయవంతం చేయడంలో మన శాస్త్రవేత్తల అంకితభావానికి ఇది నిదర్శనం." ఆదిత్య యల్1 వ్యోమనౌక విజయవంతంగా నిర్దేశిత లగ్రాంజ్ పాయింట్ (యల్ 1) కి శనివారం సాయంత్రం నాలుగు గంటలకు చేరిన తరువాత మన దేశ ప్రధాన మంత్రి ( నరేంద్ర మోడీ చేసిన ట్వీట్ ఇది. ఈ రోజు కోసం ఆయన ఎంతలా ఎదురు చూసారో ఈ ట్వీట్ నుండి మనం తెలుసుకోవచ్చు. సోలార్ అబ్జర్వేటరీ స్పేస్‌క్రాఫ్ట్, ఆదిత్య-యల్ 1 యొక్క హాలో-ఆర్బిట్ ఇన్సర్షన్ జనవరి 6, 2024 న సాయంత్రం నాలుగు గంటలకు పూర్తి చేయబడింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆదిత్య-ఎల్1 వ్యోమనౌకను విజయవంతంగా గమ్యస్థాన కక్ష్యలోకి చేర్చింది. భారతదేశపు తొలి సోలార్ మిషన్ ఆదిత్య యల్ 1 సెప్టెంబరు 2, 2023న ప్రయోగించబడిన 127 రోజుల తర్వాత జనవరి 6న యల్ 1 పాయింట్‌కి చేరుకుంది. ఆదిత్య యల్ 1 అంతరిక్ష నౌక యొక్క కక్ష్య అనేది ఆవర్తన హాలో కక్ష్య. ఇది భూమి నుండి సుమారు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో నిరంతరంగా కదులుతున్న సూర్య-భూమి రేఖపై సుమారు 177.86 భూ రోజుల కక్ష్య వ్యవధిలో ఉంది. ఈ హాలో కక్ష్య అనేది సూర్యుడు, భూమి మరియు అంతరిక్ష నౌకను కలిగి ఉన్న యల్ 1 వద్ద ఆవర్తన, త్రిమితీయ కక్ష్య. ఈ నిర్దిష్ట హాలో కక్ష్య 5 సంవత్సరాల మిషన్ జీవితకాలాన్ని నిర్ధారించడానికి ఎంపిక చేయబడింది. ఆదిత్య యల్ 1 మిషన్ అనేది సూర్యుని యొక్క క్రోమోస్ఫిరిక్ మరియు కరోనల్ డైనమిక్స్‌ను

## లక్ష్యాన్ని చేరుకున్న ఆదిత్య యల్ 1

పరిశీలించడం మరియు అర్థం చేసుకోవడం కోసం లాగ్రాంజియన్ పాయింట్ యల్1 వద్ద ఒక భారతీయ సౌర పరిశీలనా కేంద్రం. అంతరిక్ష సంస్థ చీఫ్ ఎస్ సోమనాథ్ ఈ రోజు ఈ ప్రయోగం సుదీర్ఘ ప్రయాణాన్ని ముగింపు అని పేర్కొన్నారు. వివరి స్థానానికి చేరుకోవడం ఎల్లప్పుడూ ఆత్రుతతో కూడిన క్షణం. ఊహించినట్లుగానే జరిగింది. చాలా సంతోషంగా ఉన్నాం అని అన్నారు. ఈ మిషన్ సంక్లిష్టమైనది అని తాము సంక్లిష్టతను ఖచ్చితంగా అధిగమించామని ఇస్రో చీఫ్ చెప్పారు. పేలోడ్‌లు బాగా పని చేస్తున్నాయి. కానీ ఇప్పుడు డేటా నమ్మదగినది మరియు ఉపయోగించదగినది అని నిర్ధారించుకోవడానికి పేలోడ్‌లపై ఇంకా చాలా పనులు చేయవలసి వుందని మరియు ఇది ఇప్పటి నుండే ప్రారంభమవుతుందని ఆనందంతో సోమనాథ్ గారు చెప్పారు. ఈ ప్రయోగ పూర్వాపరాలు ఒకసారి చూస్తే... చంద్రయాన్ 3 మిషన్ విజయవంతం అయిన తరువాత మన శాస్త్రేత్తల దృష్టి అంతా సూర్యుని మీద పడింది. సెప్టెంబరు 2 వ తేదీన శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి ఆదిత్య ఎల్ 1 అనే నౌకను పి ఎస్ ఎల్ వి సి 57 వాహక నౌక ద్వారా అంతరిక్షంలోకి ప్రయోగించారు. దీని జీవితకాలం ఐదు సంవత్సరాలు. ప్రస్తుత పరిస్థితులలో సూర్యుని దగ్గరకు అంతరిక్ష వాహనాన్ని పంపించలేము. ఎందుకంటే సూర్యుడు ఒక నక్షత్రము. ఈ విశ్వంలో కోట్లాను కోట్ల నక్షత్రాలు ఉన్నాయి. మనకు దగ్గరలో ఉన్న నక్షత్రము సూర్యుడు మాత్రమే. అందుకే సూర్యుని పరిస్థితిని అధ్యయనం చేస్తే ఇతర నక్షత్రాల గుట్టు కూడా తెలుసుకోవచ్చు. 1868లో ఆగస్టు 18న సూర్యగ్రహణం సందర్భంగా జూల్స్ జాన్సన్ అనే ఫ్రెంచ్ శాస్త్రవేత్త సూర్యుడిలో హీలియం అనే మూలకము ఉందని కనుగొన్నాడు. సూర్యుడు తన లోపలి భాగంలో అణు కలయిక ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తాడు మరియు దాని బయటి పొరను నుండి విడుదల చేస్తాడు. ఫోటోస్పియర్ పరారుణ కాంతిని విడుదల చేస్తుంది. పైన క్రోమోస్పియర్ ఉంది. ఇంకా ఎక్కువ మిలియన్ డిగ్రీల సెల్సియస్ హాట్ కరోనా ఉంది. ఇందులోని ప్రక్రియలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. అంతేకాకుండా ఇది అతినీలలోహిత మరియు ఎక్స్-రే రేడియేషన్‌ను కూడా విడుదల చేస్తుంది. సూర్యుడు నుండి విద్యుత్ చార్జ్ చేయబడిన కణాలను కూడా నిరంతరం ప్రవహిస్తాయి. దీనిని సౌర గాలి అని పిలుస్తారు. సౌర వాయు ఆవర్తనాన్ని సుదూరం నుండి పరిశీలించడం , సూర్యుని వెలుపల ఉన్న పొరలు, సౌర శక్తి కణాలు, వేరు వేరు తరంగ పొడ పున్యాల వద్ద ఫోటోస్పియర్ (కాంతి మండలం), క్రోమోస్పియర్ (వర్ణ మండలం), కరోనా వలయంలో పెరుగుతున్న వేడి వంటి వాటిపై అధ్యయనం చేసేందుకు గ్రహణాలు వంటివి పరిశోధనలకు అడ్డంకిగా మారకుండా భూమికి సుమారుగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లెగ్రాంగ్రియన్ పాయింట్ 1 చుట్టూ ఉన్న కక్ష్యలోకి నౌక విజయంగా చేరుకుంది. లెగ్రాంజ్ పాయింట్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే అక్కడ చిన్న వస్తువు కూడా స్థిరంగా ఉండగలుగుతుంది. ఇక్కడ భూమి సూర్యుడు యొక్క గురుత్వాకర్షణ బలాలు సమానంగా ఉంటాయి. సూర్యునికి భూమికి మధ్యలో ఐదుపాయింట్లు ఐదు ఉంటాయి. యల్ 1 అనేది మొదటి లాగ్రాంజియన్ పాయింట్‌ని సూచిస్తుంది. అటువంటివి ఐదు పాయింట్లు ఉంటాయి. ఈ అంశాలను 19వ శతాబ్దంలో స్విస్ గణిత శాస్త్రజ్ఞుడు లియోన్‌హార్డ్ ఆయిలర్ మరియు ఇటాలియన్-ఫ్రెంచ్ గణిత శాస్త్రజ్ఞుడు జోసెఫ్-లూయిస్ లాగ్రాంజ్ సిద్ధాంతపరంగా కనుగొన్నారు. అందులో ఎల్ 1 అనే పాయింట్ వద్దకు ఇప్పుడు మనము ప్రయోగించిన వ్యోమనౌక చేరుకుంది. ఈ పాయింట్ నుండి పరిశోధనా సమయంలో గ్రహణాలు వంటి ఇతర అడ్డంకులు ఏమీ లేకుండా నిరంతరం సూర్యుణ్ణి పరిశీలించే సౌలభ్యం ఉంది. ఆదిత్య యల్ 1 లో ఏడు పేలోడ్లు ఉన్నాయి.

1475 కిలోల బరువున్న ఈ నౌకలో పేలోడ్ల బరువు కేవలం 244 కిలోలు మాత్రమే. ఈ పేలోడ్లలో మొదటిదైన విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనాగ్రాఫ్ సూర్యుని నుండి ప్రసరించే కాంతి ప్రభావ అధ్యయనాన్ని, రెండవదైన సౌర అతినీలలోహిత ఇమేజింగ్ టెలిస్కోప్ 200-400 నానో మీటర్ల తరంగదైర్ఘ్యం పరిధి మధ్య సూర్యుడిని మరియు 11 ఫిల్టర్లను ఉపయోగించడం ద్వారా సౌర వాతావరణంలోని వివిధ పొరల పూర్తి డిస్క్ చిత్రాలను అందించడం, మూడవది ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్ సౌర గాలి యొక్క వైవిధ్యం మరియు లక్షణాలను అలాగే దాని పంపిణీ మరియు వర్ణపట లక్షణాలను అధ్యయనం చేయడం, నాల్గవదైన ఆదిత్య ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజీ సౌర గాలి మరియు దాని శక్తి పంపిణీ యొక్క కూర్పును అర్థం చేసుకోవడానికి, ఐదవదైన సోలార్ లోఎనర్జీ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ సోలార్ కరోనా యొక్క సమస్యాత్మకమైన కరోనల్ హీటింగ్ మెకానిజం అధ్యయనం కోసం, ఆరవదైన హై ఎనర్జీ యల్ 1 ఆర్బిటింగ్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ సౌర కరోనాలో డైనమిక్ ఈవెంట్‌లను గమనించడానికి మరియు విస్ఫోటనం సంఘటనల సమయంలో సౌర శక్తి కణాలను వేగవంతం చేయడానికి ఉపయోగించే శక్తిని అంచనా వేయడానికి , ఏడవదైన మాగ్నెటోమీటర్ అంతర్ గ్రహ అయస్కాంత క్షేత్రం యొక్క పరిమాణం మరియు స్వభావాన్ని కొలవడానికి ఉపయోగపడతాయి. వ్యోమనౌక మొదటి లాగ్రాంజ్ పాయింట్‌లో ఉండటంతో, ఈ పేలోడ్ సూర్యుడిని అంతరాయం లేకుండా నిరంతరం గమనిస్తూ ఉంటుంది. ఇలాంటి విజయవంత ప్రయోగాలు మరెన్నో చేసి మనదేశ గౌరవాన్ని విను వీధుల్లో మన శాస్త్రవేత్తలు ఎగురవేస్తారని కోరుకుందాం.

జై భారత్....జైజై భారత్...భారత్ మాతాకీ జై....

# ఎన్‌డిఏ కూటమిలో తేలని సీట్ల పంపకాల పంచాయితీ

బి.వి. రమణ
94407 40015

■ కాంగ్రెస్ ముందు ఇది అతి పెద్ద టాస్క్ ■ మిగతా పార్టీలకు రాని క్లారిటీ - ఎక్కువ సీట్లు కావాలంటూ పట్టు ■ ఇప్పటికే పశ్చిమ బెంగాల్‌లో దీదీతో కాంగ్రెస్ విభేదాలు ■ పలు రాష్ట్రాలలో పంపకం సమస్యలు షురూ ■ 500 పార్లమెంట్ సీట్లలో కాంగ్రెస్ ప్రత్యేక సర్వే ■ సర్వే ప్రకారమే మిత్ర పక్షాలకు సీట్లు- ఇది ఖర్గే స్ట్రాటెజీ

"ఛాయ్ తాగడం. సమోసాలు తినడం తప్ప ఆ కూటమి నేతలు చేసేదేమీ లేదు" అని ఆ మధ్య ఓ కీలక నేత ఇండియా కూటమిపై ఇలా సెటైర్లు వేశారు. పొలిటికల్ కామెంట్స్ ఇలానే ఉంటాయని అనుకున్నా...నిజంగా జరుగుతోంది అదే కావచ్చు అనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు మరెన్నో నెలల సమయం లేదు. ఇప్పటి నుంచే యాక్టివ్ అయితే తప్ప మోదీ సర్కార్‌ని ఢీకొట్టడం సాధ్యం కాదు. అసలు ఈ పాటికే గ్రౌండ్ అంతా ప్రిపేర్ చేసుకోవాలి. కానీ...ప్రతిపక్షా లు మాత్రం ఇంకా "ఏం చేద్దాం" అనే దగ్గరే ఆగిపోయినట్టు కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా తమ ప్రభావం చూపించాలను కుంటున్న పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చాయి సరే... మరి తరవాతి సంగతేంటి..? ఇప్పటికి నాలుగైదు సార్లు సమావేశమయ్యారు. కానీ ఇప్పటి వరకూ కూటమి నుంచి అధికారికంగా "ఇదీ మా ప్రణాళిక" అన్న ప్రకటన రాలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తప్ప మిగతా ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించినట్టే కనిపించడం లేదు. కూటమిలో అంతా బాగానే ఉండుంటే ఈ పాటికి సీట్‌ల షేరింగ్ విషయంలో ఓ స్పష్టత వచ్చుండేది. ఇక్కడే పార్టీల మధ్య విభేదాలు మొదలయ్యాయి.

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని కూల్చడమే లక్ష్యంగా విపక్ష పార్టీలు ఏర్పాటు చేసిన 'ఇండియా' కూటమిలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. సీట్ల పంపిణీ విషయంలో అంతర్గత విభేదాలు బయటపడుతున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ మధ్య ఏర్పడిన అనిశ్చితి ఓ కొలిక్కి రాకముందే.. ఇదే తరహా సమస్య పశ్చిమ్‌బెంగాల్‌లోనూ కనిపిస్తోంది. తృణమూల్‌తో పొత్తు అవసరం లేదని, సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగే సత్తా కాంగ్రెస్‌కు ఉందంటూ ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది. సైద్ధాంతిక విభేదాలున్న తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు కలవడం అంటే అదో వింతే. అప్పట్లో బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు ఈ రెండు పార్టీల మధ్య ఎన్ని విభేదాలు తలెత్తాయో తెలియంది కాదు. కానీ కూటమి ఈ రెండు పార్టీలనూ ఒక్క చోటకు చేర్చింది. అది ఆ దశకే పరిమితమైంది. సీట్‌ల పంపకాల విషయంలో చిక్కులు వీడడం లేదు. కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి బెంగాల్ ముఖ్యమంత్రి మమ తా బెనర్జీపై కాస్త గట్టిగానే విమర్శలు చేశారు. "ఆమె మోదీకి సేవలు చేయడంలోనే సరిపోతున్నట్టుంది" అంటూ మండి పడ్డారు. అసలే ఉప్పు నిప్పు లాంటి పార్టీలు చివరకి వరకూ ఎలాకలిసి ఉంటాయన్న అనుమానాలకు ఈ విభేదాలు మరింత బలం చేకూర్చుతున్నాయి. అంటే...బెంగాల్‌లో సీట్‌ల పంపకాల్లో తేడాలు వస్తున్నట్టేగా. ఇక్కడొక్కచోటే కాదు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లోనూ సీట్‌ల పంపకాల సమస్యని తేల్చడం అంత



సులభమేమీ కాదు. మహారాష్ట్ర, బిహార్, యూపీ, వెస్ట్ బెంగాల్, పంజాబ్‌లో సీట్ షేరింగ్ విషయంలో చాలా ఆచితూచి వ్యవహరించాలని చూస్తోంది కాంగ్రెస్. అదే సమయంలో స్థానిక పార్టీలకు ఎక్కువ సీట్‌లు ఇచ్చేందుకు మాత్రం ఆసక్తి చూపించడం లేదు. ఈ డబుల్ గేమ్ వల్లే ఈ సమస్య కొలిక్కి రావడం లేదు. యూపీలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. అందులో కనీస 15-20 సీట్లలో పోటీ చేయాలని చూస్తోంది కాంగ్రెస్. మహారాష్ట్రలో 48 ఉండగా అందులో 16-20 స్థానాల్లో, పశ్చిమ బెంగాల్‌లో 6-10 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తోంది. ఇది విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మాత్రమే. ఈ లెక్క పెరగొచ్చు కూడా. కానీ...తగ్గే అవకాశాలైతే కనిపించడం లేదు. ఆ మాత్రం స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టకపోతే అసలు తాము పోటీ చేసి ఏం లాభం అనే వైఖరితో ఉంది కాంగ్రెస్.వీటిపై కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఎలాంటి స్పందన లేదు. మరోవైపు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి తృణమూల్ పూర్తి మద్దతు ప్రకటిస్తోంది. ఇండియా కూటమి కన్వీనర్‌గా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకే ఓటు వేసింది. ఆ కూటమిలో మరో కీలక నేత, జేడీయూ అధినేత నితీశ్ కుమార్‌పై పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేనప్పటికీ, కన్వీనర్‌గా ఖర్గేనే మెరుగైన ప్రభావం చూపుతారని ఆ పార్టీ భావిస్తోంది.

కానీ 2019 నాటి ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పార్టీలు కాంగ్రెస్‌కి అన్ని సీట్లు ఇచ్చేందుకు ముందుకు వస్తాయా లేదా అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. యూపీలో మాత్రం సమాజ్‌వాదీ పార్టీతో పెద్దగా విభేదాలైతే లేవు. ఒకవేళ అఖిలేష్ యాదవ్ ఒప్పుకుంటే యూపీలో కాంగ్రెస్‌కి పెద్దగా సవాళ్లు ఏమీ ఎదురుకాకపోవచ్చు. సీట్‌ల పంపకాలూ తొందరగానే పూర్తవుతాయి.

కాంగ్రెస్‌కి ఉన్న సమస్యల్లా బిహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లోనే. బిహార్‌లో ఆర్‌జెడి, జెడియు లాంటి స్థానిక పార్టీలదే హవా. తమకు బలం ఉన్న నియోజకవర్గాలను వదులుకుని కాంగ్రెస్‌కి ఛాన్స్ ఇస్తాయా అన్నది అంతు తేలని ప్రశ్న. అయినా కాంగ్రెస్ కోసం మేమెందుకు త్యాగం చేయాలన్న ఆలోచన వాళ్లలో వచ్చిందంటే హస్తం పార్టీకి చివరకు నాలుగైదు సీట్ల కన్నా ఎక్కువగా మిగలవు. అక్కడే పోటీ చేయాల్సి ఉంటుంది. ఇందుకు కాంగ్రెస్ ఒప్పుకోకపోవచ్చు. అటు మహారాష్ట్రలోనూ ఉద్ధవ్ థాక్రే శివసేన పార్టీకి, కాంగ్రెస్‌కి అసలు పొసగడం లేదు. కచ్చితంగా 20 సీట్లలో అయినా పోటీ చేస్తామని శివసేన మొండి పట్టుపడుతోంది. కాంగ్రెస్ కూడా దాదాపుగా అదే కోరుకుంటోంది. కానీ ఎవరి లెక్కలు వాళ్లకుంటాయిగా. పైగా అన్ని స్థానిక పార్టీలూ ఈ లోక్‌సభ ఎన్నికలని చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. తనకు మాలిన ధర్మం ఎందుకన్న ధోరణిలోనే ఆలోచిస్తున్నాయి. పైగా కాంగ్రెస్‌కి సీట్‌లు ఇవ్వాలంటే గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఎంత ఉందో అన్న లెక్కలు తీస్తున్నాయి. ఈలెక్కల ఆధారంగా చూస్తే కాంగ్రెస్‌కి తక్కువ సీట్‌లే కేటాయించే అవకాశాలున్నాయి. ఖర్గే ఒక్కరే కాస్త ముందు పడి ఈ సీట్‌ల లెక్కల్ని తేల్చేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు కానీ...కాంగ్రెస్‌లో మిగతా నేతలెవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు.

అటు ఆమ్ ఆద్మీ పార్టీతోనూ విభేదాలు పక్కన పెట్టి కలిసి నడవడం అంత సులువేమీ కాదు.పంజాబ్‌లో ప్రస్తుతం ఆప్ ప్రభుత్వమే ఉంది. ఇక్కడ కాంగ్రెస్‌కి మంచి క్యాడర్ ఉంది. అందుకే ఇక్కడ ఎక్కువ సీట్‌లలో పోటీ చేయాలని ఆశ పడుతోంది. కానీ...ఇప్పటికే అధికారంలో ఉన్న ఆప్ ఆ అవకాశం ఇస్తుందా అన్నది స్పష్టత లేదు. 2024 లోక్సభ ఎన్నికల్లో సీట్ల పంపకంపై మిత్రపక్షాలతో చర్చించే ముందు దేశవ్యాప్తంగా 500 లోక్సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సర్వే చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం పరిశీలకులను కూడా నియమిస్తున్నట్లు సమాచారం. ఎన్నికలకు సన్నద్ధం కావడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మరో 15-20 రోజుల్లో అంతా సెటిల్ చేసేస్తాం అని ఖర్గే చాలా ధీమాగా చెబుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ఇన్ని సమస్యలు ఎదురవుతుంటే ఖర్గే ఏ కాన్ఫిడెన్స్‌తో అలా చెబుతున్నారన్నది ఆసక్తికర విషయం. అలా అని ఆయనను తక్కువ అంచనా వేయడానికీ వీల్లేదు. కొన్ని చోట్ల తగ్గినా సరే..కూటమిగా నిలబడడం మంచిదనే ఆలోచనలో ఉన్నారేమో. ఎందుకంటే... కూటమిలో లుకలుకలు మొదలైతే ముందుగా ఆ అపవాదు మూటగట్టుకోవాల్సింది కాంగ్రెస్ పార్టీయే.

# పార్లమెంట్ ఎన్నికల్లో 'ప్రయారిటీస్' వేరువేరు


- ఫిరోజ్ ఖాన్,
9640466464

■ కాంగ్రెస్ కు 'ఖట్టా - మీఠా' సిచ్యుయేషన్ ■ గత ఎన్నికలలో కమలానికి తెలంగాణలో రెండో స్థానం ■ హస్తం పార్టీలో టిక్కెట్ల కోసం పలువురి యత్నాలు ■ మరో మారు విజయకేతనం ఎగరేసేందుకు ప్రణాళికలు ■ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు వేరువేరుగా స్పందనలు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పై భరోసా ఉంచారు. 64 స్థానాల్లో విజయతీరాలకు చేర్చారు. ఇదే జోష్ లో కాంగ్రెస్ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నది. 17 లోక్ సభ స్థానాల్లో నుంచి 10-15 చోట్ల విజయకేతనం ఎగరేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నది. దీంతో ఆ పార్టీ టికెట్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. కాంగ్రెస్ నుంచి బరిలో ఉంటే విజయం వరించినట్టేననే భావన చాలా మంది లీడర్లలో ఏర్పడింది. మరోవైపు ఆ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలోనూ ఇదే పరిస్థితి ఉన్నది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 'ప్రయారిటీస్' వేరువేరుగా ఉంటాయని 'చరిత్ర' చెబుతున్నది. 'అధికార' భావనలో లోక్ సభ ఎన్నికలను లైట్ తీసుకుంటే మొదటికే మోసం జరిగే ప్రమాదమున్నది.

తెలంగాణలో 2018లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా, ఆరు నెలల గ్యాప్ తర్వాత 2019 లో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 స్థానాలు దక్కించుకొని అధికారాన్ని చేజిక్కించుకుంది. సీట్ల పరంగా కాంగ్రెస్ రెండు, ఎంఐఎం మూడో స్థానంలో నిలవగా, కేవలం ఒక్క స్థానంతో బీజేపీ నాలుగో స్థానానికి పరిమితమైంది. అయితే ఆరు నెలల తర్వాత 2019 మే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 సీట్లలో టీఆర్ఎస్ 9 స్థానాలను మాత్రమే సాధించగలిగింది. బీజేపీ 4, కాంగ్రెస్ 3, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందాయి. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అసలు బీజేపీ ఉందా లేదా అన్న తీరున ఉన్న పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల సమయానికి వచ్చే సరికి రెండో స్థానంలో నిలిచింది.

2018లో తెలంగాణతోపాటు మరో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ఏడాది, అంతకంటే తక్కువ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. 2018లో మధ్యప్రదేశ్ లో 114 సీట్లు గెలిచి కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా నిలిచింది. అధికారాన్ని చేజిక్కించుకున్నా.. అంతర్గత




కలహాలతో ఆ తర్వాత అధికారాన్ని రెండో స్థానంలో నిలిచిన బీజేపీకి అప్పగించాల్సి వచ్చింది. అయితే ఏడాది తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 29 స్థానాల్లో 28 స్థానాలను బీజేపీ చేజిక్కించుకుంది. రాజస్థాన్ లో 199 స్థానాలు ఉండగా, 99 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. బీజేపీ ఇక్కడ కూడా రెండో స్థానంతో సరిపెట్టుకుంది. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 25కి 25 పార్లమెంట్ స్థానాలు గెలిచి బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. ఛత్తీస్ గఢ్ లో 90 స్థానాలు ఉండగా, కాంగ్రెస్ 68 స్థానాలు గెలిచి అధికారంలోకి వచ్చింది. బీజేపీ 15 సీట్లతో సరిపెట్టుకుంది. అయితే ఏడాది తర్వాత మొత్తం 11 పార్లమెంట్ స్థానాల్లో 9ని చేజిక్కించుకుని బీజేపీ సత్తా చాటింది.

భారత ప్రజాస్వామ్యంలో సమాఖ్య స్ఫూర్తి ఎక్కువగా ఉంటుంది. కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేస్తున్నా.. వారు పని చేసే విధానం వేరువేరుగా ఉంటుంది.

అందుకే ప్రజలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు వేరువేరుగా స్పందిస్తారు. ఇది గణాంకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో ఏడింటికి ఏడు స్థానాల్లో విజయాన్ని సాధించి బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. అయితే ఏడాది తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాల్లో నుంచి 62 స్థానాలను ఆమ్ ఆద్మీ పార్టీ గెలిచి ప్రభంజనాన్ని సృష్టించింది. పార్లమెంట్ కు ఎవరిని ఎన్నుకోవాలి, అసెంబ్లీకి ఎవరిని పంపించాలనే దానిపై ఢిల్లీ ఓటరు పూర్తి స్పష్టతతో వ్యవహరించాడు. 2019లో ఒరిస్సా లో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు ఒకే సారి జరిగాయి. అయితే పార్లమెంట్ కోసం బీజేపీని, అసెంబ్లీ కోసం బీజేడీని ప్రజలు ఎన్నుకున్నారు. ఈ గణాంకాలు చూస్తే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల సమయంలో ఓటర్ల వ్యవహార శైలి, స్పందించే తీరు వేరువేరుగా ఉంటుందని అర్థమవుతోంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaedítpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హిందుస్థాన్‌ను ఏకం చేస్తున్న హిందీ భాష

జాతి ప్రజలను ఏకం చేసే దివ్య సాధనం భాష. భాష లేనిదే మానవ ఉనికి లేదు. దేశ ప్రగతి రథానికి కందెన భాష మాత్రమే. అమ్మ పలుకుల పలుకుబడి మాతృభాష. ప్రతి భాషకు తియ్యదనం, ప్రత్యేకత, లిపి ఉన్నాయి. భావవ్యక్తీకరణకు యానకం భాష. భాషయే జాతి గుండె సడి. నాగరికత వర్థిల్లడానికి భాషే ప్రధాన కారణం. దేశ భావవ్యక్తీకరణకు భాషే ఉపకరణం. భాష లేని సమాజం మూగబోతుంది. భారతీయ సంస్కృతికి ఆత్మలాంటిది మన జాతీయ హిందీ భాష. భారతదేశంలో అత్యధికులు మాట్లాడే ఇండో-యూరోపియన్ భాషగా హిందీకి, దేవనగరి లిపికి జాతీయ భాషగా గుర్తింపు ఉంది. పార్సియన్ పదం 'ఇండస్' నుంచి హిందీ, హిందుస్థాన్ పదాలు ఉద్భవించాయి. భారతరాజ్యాంగం 22 భాషల్ని అధికార హోదా కలిగిన భాషలుగా గుర్తించింది. భిన్నత్వంలో ఏకత్వానికి నులువెత్తు సాక్షిగా పరిడవిల్లుతున్న సువిశాల భారతంలో దాదాపు 19,569 భాషలు, యాసలు ఉన్నాయని, అందులో 1,369 మాతృ భాషలకు బహుళ ప్రచారం ఉందని అంచన. 2001 గణాంకాల ప్రకారం ఒక మిలియన్ కన్న అధిక జనాభా మాట్లాడే భాషలు 30 ఉండగా, 10,000 కన్న అధిక జనాభా మాట్లాడే భాషలు 122 ఉన్నాయని గుర్తించారు. భారత దేశ జనాభాలో హిందీ భాష మాట్లాడే జనులు 57.09శాతం, ఆంగ్ల జనాభా 10.67శాతం, బెంగాలీ జనాభా 8.85 శాతం, మరాఠీ జనాభా 8.18 శాతం, తెలుగు జనాభా 7.77 శాతం ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 4వ అత్యధికులు మాట్లాడే భాషగా (చైనీస్, స్పానిష్, ఇంగ్లీష్ తరువాత) హిందీకి గుర్తింపు ఉంది. హిందీ భాషలోని కర్మ, లూట్, పైజామా, అవతార్, ఆలు లాంటి పలు పదాలు ఆంగ్ల డిక్షనరీలో కూడా చోటు దక్కించుకున్నాయి. భారత జాతీయ భాష హిందీ మాట్లాడే ప్రజలు పలు దేశాల్లో విస్తరించి ఉన్నారు. ఇండియాతో పాటు ట్రినిడాడ్-టొబాకో, నేపాల్, గుయానా, మారిషస్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, యూఏఈ, యూకె, యుయస్, జర్మనీ, న్యూజిలాండ్, ఉగాండా, దక్షిణాఫ్రికా లాంటి పలు దేశాల్లో హిందీ జనాభా మాట్లాడే జనం అధికంగా కనిపిస్తారు. ప్రపంచ హిందీ భాష మాట్లాడే మానవాళిని ఒకే వేదిక మీద చేర్చడానికి 2006 నుంచి ప్రతి ఏట 10 జనవరిన 'ప్రపంచ హిందీ దినోత్సవం (విశ్వహిందీ దివస్)' పాటిస్తున్నారు. 10 జనవరి 1975న నాగపూర్ లో నిర్వహించిన తొలి ప్రపంచ హిందీ మహాసభలకు గుర్తుగా 10 జనవరిని నిర్ణయిం చడం జరిగింది. హిందీ భాష సౌందర్యాన్ని, సొగ సులు, తీయ్యదనా న్ని, మాధుర్యాన్ని ఆస్వాదించడానికి వేదికగా ప్రపంచ హిందీ దినం పాటిస్తారు. హిందీని జాతీయ భాషగా గుర్తించిన 14 సెప్టెంబర్‌న 'జాతీయ హిందీ దినం' కూడా నిర్వహి స్తున్నామని మరువరాదు.ఉత్తర భారతంలోని 9 రాష్ట్రాలు, 03 కేంద్రపాలిత ప్రాంతాల ప్రజలు అధికంగా మాట్లాడే హిందీ భాషను 03 రాష్ట్రాలు అధికార భాషగా గుర్తించాయి. జాతిని ఏకం చేయగల సామర్థ్యం కలిగిన హిందీ భాషను నేర్చుకోవలసిన కనీస బాధ్యత ప్రతి భారతీయుడికి ఉన్నది. మాతృభాషను కాపాడుకుంటూ, జాతీయ భాషకు పట్టం కడుతూ, అంతర్జాతీయ ఆంగ్లాన్ని ఆదరిస్తూన్న యువతకే బంగారు భవిష్యత్తు ఉంటుంది. ప్రాంతీయ మాతృభాష పట్ల ప్రేమ ఉండాలే కాని దురభిమానం వద్దు. జాతీయ హిందీ భాష పట్ల ద్వేషం నేర సమానం. హిందీని ద్వేషిస్తూ మన కళ్లను మన చేతులతోనే పొడుచు కోవద్దు. భారతంలో గంగా నది ప్రవహించినంత కాలం, హిందీ భాష మన పెదాల వెంట ప్రవహించాల్సిందే. తెలుగు భాషను చిన్న చూపు చూసే ప్రబుద్ధులు ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు పరాయి ఆంగ్ల భాష వ్యామోహులు అవుతున్నారు. తెలుగు భాషతో పాటు హిందీ, ఆంగ్ల భాషలను తప్పక మాట్లడగలిగే స్థాయిలో పౌరులు, ముఖ్యంగా యువత ఉండాలి. హిందుస్థాన్ అంటే హిందీ అని, హిందీ అంటే జాతి గుండె అని నమ్ముదాం, హిందీ భాషను భారత నలుదిశల ఊరేగిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

## ఆదిత్య ఎల్ 1పై ఛాయాదేవితో చర్చ

సూర్య దేవుడి పత్ని ఛాయాదేవి భర్త మొహం చూసి ఆశ్చర్యపోయింది.ఇరవై నాలుగు గంటలూ మధ్యాహ్న మార్తాండునిలా వెలిగే ఫేస్ అస్తమిస్తున్నప్పటి లా ముడుచుకుందేమని.

అదే విషయం అడిగింది.

' ఏం లేదు. ఛాయా! భారతీయులకు నా పట్ల బొత్తిగా గౌరవం లేకుండా పోయింది '

"అదేమిటి అలా అంటారు.ప్రపంచమంతటికీ మీ సూర్య నమస్కారాల్ని పరిచయం చేస్తుంటేనూ "

" లేదు లేదు..ఈ మధ్య నా పైన నిఘా పెట్టారు.తెలుసా."

పక్కనే ఉన్న రథ సారథి అనూరుడు ఆశ్చర్య పోయి అందుకున్నాడు..' ఏమిటి స్వామీ.మీరే కర్మ సాక్షి.లోకంలోని పనులన్నీ గమనిస్తుంటారు.మీ మీదనే నిఘా నా?'

" అదే కదా బాధ.నేనైతే పగలే చూస్తాను.వారైతే నా పైన ఇరవై నాలుగు గంటలూ,365 రోజులూ కన్నెయ్యడమే."

" అంటే పెగాసస్ అని ఈ మధ్య విన్నాను.అన్ని ఫోన్ లలో తెలియకుండా జొప్పించి అన్నీ చాటుగా వింటారట. అలాగనా? "

"అలా కాదు. పబ్లిక్ గానే.నా కదలికల్ని గమనించడానికి భూమికి పదిన్నర లక్షల కిలోమీటర్లు దూరంలో ఉపగ్రహాన్ని పెట్టారు.ఇంకా చాటుమాటు ఏం ఉండదు.అంతా పబ్లిక్కే "

" అయినా ఊరుకోండి స్వామీ.మీరు చాటుగా చేసేవి ఏం ఉంటాయి? మీ శక్తి సామర్థ్యాలు గమనిస్తే వాటి ద్వారా కొన్ని లోక కల్యాణం కార్యక్రమాలు చేయొచ్చని వారి ఆశ." ఊరడించింది ఛాయా దేవి.

అనూరుడు ' వీళ్ళు గుడులు కట్టించరు గానీ గూఢచర్యం మాత్రం చేస్తారు అని గొణుక్కుంటూ ఏడు గుర్రాల రథాన్ని ముందుకు ఉరికించాడు. సంభాషణ అంతా విన్న ఏడు గుర్రాలూ ఇప్పుడు తమని అంతా గమనిస్తున్నారన్న స్పృహతో కాస్త వయ్యారంగా కదిలాయి.

( భారత్ ప్రయోగించిన ఆదిత్య ఎల్ 1 ఉపగ్రహం పదిన్నర లక్షల కిలోమీటర్లు ప్రయాణించి సురక్షితంగా లంగ్రేజ్ 1 కక్ష్య లోకి చేరింది. ఇది భారత్ అంతరిక్ష పరిశోధన లో మరో మైలు రాయి.

- డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ,
విజయనగరం,9440836931

# బేర్‌మన్న స్టాక్ మార్కెట్..

- సెన్సెక్స్ 670 పాయింట్లు పతనం
- నిఫ్టీ 197 పాయింట్లు కోల్పోయింది



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలకు తోడు ఈ వారంలో వెలువడబోయే టెక్ కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 670 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ 197 పాయింట్లు కోల్పోయింది. ఈ ఉదయం 72,113 వద్ద స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీ కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 71,301 వద్ద కనిష్ఠ స్థాయిని పడిపోయింది. చివరకు 670.93 పాయింట్లు పతనమై 71,355.22 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 21,492-21,763 పాయింట్ల మధ్య కదలాడి.. చివరకు 197.80 పాయింట్ల నష్టంతో 21,513 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.14గా స్థిరపడింది. అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఓఎన్‌జీసీ, హీరో మోటార్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడగా.. యూపీఎల్ లిమిటెడ్, ఎస్బీఐ, ఎస్బీఐ లైఫ్ ఇన్స్యూరెన్స్, దివిస్ ల్యాబ్స్, బ్రిటానియా షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.

### ఆరోగ్య సంరక్షణ రంగానికి మాక్స్ హెల్త్ కేర్

## ప్రత్యేక కార్యక్రమాలు అవసరం



న్యూఢిల్లీ : భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగం గణనీయమైన వృద్ధిని కనబరిచింది. ప్రపంచ వేదికపై మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది. అయితే, ఈ రంగం ప్రపంచ స్థాయి సేవలను అందించగలదని నిర్ధారించడానికి, కార్యకలాపాలను నిర్వహించడానికి అగ్రశ్రేణి నిపుణుల స్థిరమైన ప్రవాహం అవసరం. ఆసుపత్రుల్లో నైపుణ్యం కలిగిన ఆపరేషన్స్ మేనేజర్ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చాల్సిన అవసరాన్ని గ్రహించి, మాక్స్ హెల్త్‌కేర్, ఐఐఎం కాశీపూర్ సంయుక్తంగా అందించే హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ సమర్థులైన, నిబద్ధత కలిగిన నిపుణులతో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది.

మాక్స్ హెల్త్‌కేర్ లిమిటెడ్‌లో సీనియర్ డైరెక్టర్–హెచ్ఆర్, చీఫ్ పీపుల్ ఆఫీసర్ ఉమేష్ గుప్తా ఇలా అన్నారు: హెల్త్‌కేర్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, నైపుణ్యం కలిగిన నాయకులను అభివృద్ధి చేయడం, పెంపొందించడం,త సాధికారత కల్పించడంలో మా నిబద్ధత ఎన్నడూ అంత కీలకమైనది కాదు. హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేయడానికి కాశీపూర్‌తో కలిసి తీసుకున్న చొరవ, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ యొక్క డైనమిక్ రంగంలో రాణించడానికి అవసరమైన ప్రత్యేక పరిజ్ఞానంతో ఔత్సాహిక నిపుణులను సన్నద్ధం చేయడంలో మా అంకితభావానికి నిదర్శనం అని అన్నారు.

## మెట్రో క్యాష్ క్యారీ మెట్రో కిరాణా ఉత్సవ్




భారతదేశంలోని ప్రముఖ హోల్సేలర్ అయిన మెట్రో క్యాష్ అండ్ క్యారీ భారతదేశంలోని తన మెట్రో హోల్సేల్ స్టోర్లలో వ్యాపారులు మరియు కిరణాల కోసం మెట్రో కిరాణా ఉత్సవ్‌ని ప్రారంభించింది. జనవరి 4 నుండి జనవరి 10 వరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రాంతాలలో వారవు ప్రచారం అధికారికంగా ప్రారంభమైంది.'మహా మునాఫే కే సాత్ దిన్' అనే ట్యాగ్లైన్తో జరిగే ఈ కిరాణా ఉత్సవ్ ప్రచారాన్ని వ్యాపారులు, చిన్న చిల్లర వ్యాపారులు మరియు కిరానా కస్టమర్లు అన్ని వర్గాలకు చెందిన ప్రముఖ ఎఫ్ఎంసిజి బ్రాండ్ల నుండి ఆకర్షణీయమైన పథకాలు మరియు ఆఫర్లను పొందేందుకు వీలుగా, సరసమైన ధరలలో హోల్సేల్లో ఒకే చోట పొందేలా రూపొందించబడింది. కిరాణాలు, చిన్న చిల్లర వ్యాపారులు మరియు వర్తకులు అమ్మకాలను ప్రభావితం చేయడంలో సహాయపడటం మరియు వారి స్థానిక క్యాచ్మెంట్లలో వారి కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు మరియు ప్రయోజనాలను అందించడంలో సహాయపడటం ఈ కార్యక్రమ లక్ష్యం. కమోడిటీస్, వింటర్ స్కిన్కేర్, హాట్ అండ్ కోల్డ్ బెవరేజస్ , బేబీ డైపర్లు, టాయిలెట్లు, మిఠాయి వస్తువులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, పెంపుడు జంతువుల ఆహారం, క్లీనింగ్ లాండ్రీ వస్తువులు, బ్యాటరీలు, స్టేషనరీ మరియు ఇతర విభాగాలలో మెట్రో ఇండియా ప్రత్యేక ఆఫర్లను అందిస్తోంది. వారం రోజుల వ్యవధిలో, అనేక రకాల వస్తువులు మరియు ఉత్పత్తులపై ప్రత్యేక తగ్గింపులు మరియు క్యూరేటెడ్ ఆఫర్లు అందుబాటులోకి వస్తాయి.

## జీతో సోనీ ఒప్పందం రద్దు?

ప్రముఖ మీడియా దిగ్గజం సోనీ గ్రూప్ సంచలన నిర్ణయం తీసుకోనుంది. భారత్కు చెందిన జీ ఎంటర్టైన్మెంట్ ఎంటర్ప్రైజెస్ (జీల్)తో కుదుర్చుకున్న విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. 2021లో జరిగిన ఈ ఒప్పందం ప్రకారం విలీనం తర్వాత ఏర్పడే కంపెనీకి సీఈవో, ఎండీగా జీ ఫౌండర్ పునీత్ గోయెంకా బాధ్యతలు చేపట్టాలి. కానీ నిధులు మళ్లించారంటూ జీ యాజమాన్యంపై సెబీ చర్యలకు ఉపక్రమించడంతో ఆ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకునే యోచనలో సోనీ యాజమాన్యం ఉందని సమాచారం అందుతోంది. నిధులు మళ్లించారంటూ ఆరోపణలు రావడంతో సెబీ జీ సంస్థ యాజమాన్యంపై కీలక చర్యలు తీసుకుంది. జీ సంస్థ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన తనయుడు పునీత్ గోయెంకా ఏ నమోదిత సంస్థలోనూ డైరెక్టర్ లేదా ఇతర ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. దీంతో సుభాష్, గోయెంకా సెబీ ఆదేశాలపై స్టే ఇవ్వాలని కోరుతూ సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎస్ఏటీ)ని ఆశ్రయించారు. అక్కడ వారికి చుక్కెదురైంది. దీంతో జీ, సోనీ విలీనం అంశంపై సందిగ్ధం నెలకొంది. సెబీ ఉత్వర్వులతో జీ–సోనీ కంపెనీ సీఈవోగా గోయెంకా ఉండేందుకు సోనీ అంగీకరించడం లేదని తెలుస్తోంది. విలీనానికి అవసరమైన కొన్ని షరతులు నెరవేరలేదని పేర్కొంటూ, ఒప్పందాన్ని ముగించడానికి జనవరి 20 పొడిగించిన గడువులోపు రద్దు నోటీసును దాఖలు చేయాలని సోనీ యోచిస్తోంది. ఇరుపక్షాల మధ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. గడువులోగా మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## టాటా గ్రూప్ నుంచి ఐపీఓకి రానున్న మరో సంస్థ

పెట్టుబడి దారులకు శుభవార్త. ప్రముఖ దేశీయ డైవర్సిఫైడ్ దిగ్గజం టాటా గ్రూప్ నుంచి మరో సంస్థ ఐపీఓకి రానుంది. ఇటీవల టాటాగ్రూప్ 20 ఏళ్ల తర్వాత టాటా టెక్నాలజీస్ ఐపీఓకి వచ్చింది. దాదావు 2 దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి ఐపీఓ రావడంపై మదుపర్లు ఆసక్తి చూపించారు. ఇప్పుడు వారి ఆసక్తిని మరింత రెట్టింపు చేసేలా టాటా గ్రూప్లో భాగమైన టాటా ఆటోక్యాప్ సిస్టమ్ (టీఏసీఓ) ఐపీఓకి తెచ్చేలా టాటా గ్రూప్ ఆ సంస్థతో సంప్రదింపులు జరువుతున్నట్లు తెలుస్తోంది. టాటా ఆటోక్యాప్ సిస్టమ్ సంస్థ వాహనాల తయారీకి కావాల్సిన విడి భాగాల్ని తయారు చేస్తుంది. ఈ సంస్థను ఐపీఓ తెచ్చే యోచనలో ట్రాప్ గ్రూప్ ఉంది. ప్రస్తుతం అవి ప్రారంభ దశలో ఉన్నాయి. 1995లో టీఏసీఓని టాటా గ్రూప్ నిర్మించింది. ఇందులో టాటా సన్స్ 21 శాతం వాటా ఉండగా.. మిగిలిన మొత్తం టాటా ఇండస్ట్రీస్కి ఉంది.

## అత్యధిక విక్రయాలలో మెర్సిడెస్- బెంజ్ ఇండియా



న్యూ ఢిల్లీ : భారతదేశం యొక్క అత్యంత కావాల్సిన లగ్జరీ కార్ల తయారీదారు, ప్రపంచంలోని అత్యంత విలువైన లగ్జరీ ఆటోమొబైల్ బ్రాండ్ మెర్సిడెస్–బెంజ్ ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక విక్రయాలను నమోదు చేసినందువల్ వరుసగా తొమ్మిదవ సంవత్సరం భారతీయ లగ్జరీ కార్ మార్కెట్‌లో తన ఆధిక్యాన్ని కొనసాగించింది. ఎంట్రీ, కోర్, టాప్-ఎండ్ అంతటా స్థిరమైన డిమాండ్‌తో మెర్సిడెస్–బెంజ్ ఇండియా తన బలమైన అమ్మకాల జోరును కొనసాగిస్తూ, జనవరి–డిసెంబర్ 2023 కాలంలో 17,408 కొత్త కార్లను డెలివరీ చేసింది, 10% సంవత్సరం నుంచి సంవత్సరం అమ్మకాల వృద్ధిని నమోదు చేసింది. ఈ విక్రయాల మైలురాయి సి వై 2023ని భారతదేశంలో మెర్సిడెస్–బెంజ్కి ఎప్పటికీ అత్యుత్తమ సంవత్సరంగా చేసింది. ( 2022: 15,822 యూనిట్లు). ఈ అమ్మకాల పనితీరుతో, మెర్సిడెస్- బెంజ్ ఇండియా లో తన అత్యుత్తమ హెచ్ 2, అత్యుత్తమ క్యూ4 విక్రయాలను కూడా నమోదు చేసింది. ఈ అమ్మకాల మైలురాయి మెర్సిడెస్- బెంజ్ కి ఈ అమ్మకాలు సి వై 2023 ని ఎన్నడూ చూడని మంచి సంవత్సరంగా మార్చాయి (సి వై 2022: 15,822 యూనిట్స్). ఈ అమ్మకాల పనితీరుతో మెర్సిడెస్ బెంజ్ ఇండియా కూడా ఎన్నడూ చూడని హెచ్ 2 గా, ఎన్నడూ చూడని మంచి క్యూ 4 గానమోదు చేసుకుంది. సరఫరా గొలుసు పరిమితులు ఉన్నప్పటికీ, మెర్సిడెస్–బెంజ్ వినియోగదారుల ఆసక్తిని, వృద్ధి వేగాన్ని నిలుపుకోగలిగింది, భారతదేశంలో బ్రాండ్ యొక్క బలమైన కోరిక, నిరంతర కస్టమర్ విధేయతను నొక్కి చెబుతుంది.వియవంతమైన వస్తు పరిచయం తో ఫ్లాగ్‌షిప్ నేమ్ ప్లేట్ల స్థానిక అసెంబ్లీ, 'రిటైల్ ఆఫ్ ది ఫ్యూచర్' వ్యాపార నమూనాతో ఇబ్బంది లేని వినియోగదారుని అనుభవం; మెర్సిడెస్–బెంజ్ తన అమ్మకాల పనితీరును ఏడాది పొడవునా కొనసాగించింది. మెర్సిడెస్–బెంజ్ తన అమ్మకాల పనితీరును ఏడాది పొడవునా కొనసాగించింది. మెర్సిడెస్- బెంజ్ బి ఈ వి పోర్ట్‌ఫోలియో కోసం పెరుగుతున్న కస్టమర్ ప్రాధాన్యతలో బి ఈ వి సెగ్మెంట్‌పై పెరిగిన దృష్టి ప్రతిబింబిస్తుంది, ఇది సి వై 2023 అమ్మకాలలో 3 సహకారంతో అత్యుత్తమ 4% ద్వారా పెరిగింది. బీ ఈ వి శాఖలలో ఈ క్యూ బి ఎస్ యు వి, ఈ క్యూ ఈ ఎస్ యు వి, ఈ క్యూ ఎస్ సెడాన్ ఉంటాయి. మెర్సిడెస్–బెంజ్ ఇండియా కూడా కొత్త జి ఎల్ ఎస్ ని ప్రారంభించడం ద్వారా దాని ఉత్పత్తి అభ్యంతరాన్ని ప్రారంభించింది. కొత్త మెర్సిడెస్–బెంజ్ జి ఎల్ ఎస్ 4మ్యాటిక్, జి–వ్యాగన్–ప్రేరేపిత ఫ్రంట్ గ్రిల్, మెర్సిడెస్–మైబచ్–ప్రేరేపిత లగ్జరీ అపాయింట్‌మెంట్లు, బృందాలు, ఇతర లోపల అంశాలతో డిజైన్ ద్వారా దాని ఆధిపత్యాన్ని నొక్కి చెబుతుంది. జి ఎల్ ఎస్ భారతీయ రహదారులపై 12,000+ కంటే ఎక్కువ యూనిట్లతో మెర్సిడెస్–బెంజ్ యొక్క అత్యధికంగా అమ్ముడవుతున్న లార్జ్ సైజ్ లగ్జరీ ఎస్ యు వి. కొత్త జి ఎల్ ఎస్ మెర్సిడెస్–బెంజ్ యొక్క ఎస్ యు వి పోర్ట్‌ఫోలియోను జి ఎల్ ఏ నుండి ఇండోమిటబుల్ జి 400 డి వరకు మరింత పటిష్ఠం చేస్తుంది.

## గ్రీన్ మొబిలిటీ పరిష్కారాల ఎక్స్‌కాన్ 2023




భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, దక్షిణాసియా లోని ప్రధాన నిర్మాణ పరికరాల ప్రదర్శన అయిన ఎక్స్‌కాన్ 2023లో తన వినూత్న, అధునాతన శ్రేణి ఫ్యూచర్ రెడీ మొబిలిటీ సొల్యూషన్లను నేడు ఆవిష్కరించింది. మూవింగ్ ఇండియా ఫార్వర్డ్ అనే ఇతివృత్తాన్ని ప్రధానంగా చేసుకుంటూ, దేశానికి గర్వ కారణంగా సేవలందిస్తూ, ఆవిష్కరణ, సుస్థిరత్వం, శ్రేష్ఠత పట్ల తన నిబద్ధతను కంపెనీ బలోపేతం చేసింది. లిక్విడ్ నేచురల్ గ్యాస్ బ్యాటరీ ఎలక్ట్రిక్‌తో సహా గ్రీన్ ఇంధనాలతో నడిచే వాహనాలతో పాటు నిర్మాణం, మౌలిక సదుపాయాల రంగాలకు సరిగ్గా సరిపోయేలా రూపొందించిన ట్రక్కులు, టిప్పర్లను టాటా మోటార్స్ ప్రదర్శించింది. పారిశ్రామిక పరికరాల కోసం రూపొందించిన ఇంజిన్లు, యాక్సిల్స్, జెన్‌సెట్ల సహా దాని విస్తృత శ్రేణి అగ్రిగేట్స్‌ను కూడా ఆవిష్కరించింది. టాటా మోటార్స్ ఎక్స్ కాన్ 2023 పెవిలియన్ను ఆవిష్కరించిన టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ మాట్లాడుతూ ఎక్స్ కాన్ 2023 మా అత్యున్నత సాంకేతికతను, నిర్మాణ పరిశ్రమకు మించిన పరిష్కారాలను అందించడంలో అచంచలమైన అంకితభావాన్ని ప్రదర్శించడానికి ఒక మాన్యుమెంటల్ వేదికగా పనిచేస్తుంది. శ్రేష్ఠత, ఎల్ఎన్‌జి–ఆధారిత శ్రేణి ట్రక్కులు, టిప్పర్ల ఆవిష్కరణ సుస్థిరమైన ప్రయాణాన్ని ప్రారంభించ డానికి సిద్ధంగా ఉన్న ఫ్లీట్ యజమానుల అభివృద్ధి చెందు తున్న అవసరాలకు అనుగుణంగా, ఆవిష్కరణలో ముందుండాలనే మా సంకల్పాన్ని ప్రతిధ్వనిస్తుంది. ఫ్లీట్ యజమానులు సుదూర రవాణా, నిర్మాణం, మైనింగ్ వంటి మౌలిక సదుపాయాల రంగాలలో ఎక్కువ విలువను కోరు తున్నారనే విషయాన్ని కస్టమర్ కేంద్రిత కంపెనీగా మేం అర్థం చేసుకున్నాం. మేం మా ఎలక్ట్రిక్ టిప్పర్ కాన్సెప్ట్ అయిన ప్రై మా .28ని కూడా ప్రదర్శించాం. ఎలక్ట్రిక్ టిప్పర్‌ను పరిచయం చేయ దంతో పాటు, నిర్మాణ విభాగంలో ఎలక్ట్రిక్ మొబి లిటీకి తోడ్పడా నికి సమగ్ర పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేస్తాం. మా పెవిలియన్‌లో ప్రదర్శిం చబడిన ప్రైమా,సిగ్నా కొత్త వేరియంట్లు, భద్రత, ఉత్పాదకత, డ్రైవర్ సౌకర్యం కోసం పరిశ్రమలో కొత్త నమూనాలను సెట్ చేశాయి అని అన్నారు.

### మానవత్వం కోసం పురోగతి తమిళనాడులో

## హ్యుందాయ్ మోటార్ ఇండియా దీర్ఘకాలిక పెట్టుబడి




గైడెన్స్ తమిళనాడు మరియు హ్యుందాయ్ మోటార్ ఇండియా మధ్య తమిళనాడు గౌరవనీయులైన ముఖ్యమంత్రి తిరు ఎమ్ కె స్టాలిన్, గౌరవనీయులైన కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ మంత్రి తిరు పీయూష్ గోయల్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ, మరియు జౌళి, రాజా, పరిశ్రమలు, పెట్టుబడి ప్రమోషన్ వాణిజ్యం కొరకు గౌరవనీయ మంత్రి హైడ్రోజన్ వ్యాలీ ఇన్నోవేషన్ హబ్, ఏర్పాటు చేసేందుకు ఐఐటీ–మద్రాస్తో హెచ్ఎంఐఎల్ మరో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, ఎండీ సీఈఓ, శ్రీ ఉన్సూ కిమ్ మరియు తమిళనాడు ప్రభుత్వ పరిశ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ వి అరుణ్ రాయ్, ఐఎఎస్. మధ్య తిరు ఎమ్ కె స్టాలిన్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ,

గౌరవనీయులైన తమిళనాడు ముఖ్యమంత్రి తిరు పీయూష్ గోయల్, కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ, మరియు జౌళి శాఖ మంత్రి, ఇఆర్బి రాజా, పరిశ్రమలు, పెట్టుబడి ప్రమోషన్ గౌరవనీయ మంత్రి తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ 2024 ప్రారంభ వేడుకలో వాణిజ్యం, తిరు శివ దాస్ మీనా,ఐఏఎస్ ., తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర సీనియర్ అధికారులు.పాల్గొన్నారు.

## 10 నుండి డిస్నీ+ హాట్‌స్టార్‌లో మార్వెల్ స్టూడియోస్ ఎకో



డిస్నీ+ హాట్స్టార్ మార్వెల్ స్టూడియో సమర్పిస్తున్న, ఉత్కంఠ రేకెత్తించే ఒరిజినల్ లైవ్–యాక్షన్ సిరీస్ ఎకో వీక్షించేందుకు ఉండండి. మార్వెల్ స్టూడియో 2021 హిట్, హాక్ఐలో ఆమె నాటకీయ పరిచయం అనంతరం ఓక్లహోమాలోని చోక్టావ్ నేషన్లోని తన మూలస్థానానికి మాయా లోపెజ్ తప్పించుకున్నట్లు ఈ సిరీస్లో తెలుస్తుంది. ఇది ఆమె కుటుంబం, వారసత్వాన్ని కూడా అన్వేషిస్తుంది. విల్సన్ ఫిస్క్ నేర సామ్రాజ్యంలో ప్రమాదకరమైన ప్రపంచాన్ని ఎదుర్కొన్నప్పుడు ఆమె శక్తి మరియు ప్రతీకారానికి సంబంధించిన కఠినమైన, స్వీయ–నియంత్రణ కథను సృఎష్టిస్తుంది. సిడ్నీ ఫ్రీలాండ్, కాత్రియోనా మెకెంజీ దర్శకత్వం వహించిన ఈ సిరిస్లో అలక్వా కాక్స్, విన్సెంట్ డిఒనోఫ్రియో వరుసగా మాయా లోపెజ్ మరియు కింగ్పిన్గా వారి పాత్రలను తిరిగి పోషిస్తున్నారు. మొట్టమొదటిసారిగా, మార్వెల్ స్టూడియోస్ ఎకో అన్ని ఎపిసోడ్లు జనవరి 10న హిందీ, ఇంగ్లీష్, తమిళం మరియు తెలుగులో డిస్నీ+ హాట్స్టార్లో ప్రసారం అవుతాయి.

హాక్ఐ నుంచి ఎకో వరకు తన నటిగా తన ప్రయాణం గురించి అలక్వా కాక్స్ మాట్లాడుతూ, నేను మార్వెల్ ప్రపంచంలోకి ప్రవేశించినప్పుడు, అది నాకు పెద్ద మార్పును, అవకాశాన్ని, ప్రయాణానికి నేను చాలా రుణ పడి ఉన్నాను అని పేర్కొన్నారు.

### బంధన్ ఆరంభించిన

## మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్, ఇండియన్ ఈక్విటీలు, ఇంటర్నేషనల్ ఈక్విటీలు, ఆర్బిట్రేజ్, ఫిక్స్డ ఇన్కమ్, గోల్డ్ మరియు సిల్వర్తో సహా విభిన్న అసెట్ క్లాస్లలో పెట్టుబడిని అనుమతించే ఓపెన్–ఎండ్ స్కీమ్ అయిన బంధన్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. సెక్యూరిటీ ఎంపిక లేదా మార్కెట్ టైమింగ్ కంటే ఆస్తి కేటాయింపు అనేది రిటర్న్ వేరియబిలిటీని ప్రభావితం చేసే ప్రధాన అంశం అని అధ్యయనాలు నిర్ధారించాయి. ఈ కొత్త ఫండ్ వివిధ ఆస్తి తరగతుల్లో పెట్టుబడులను వైవిధ్యపరచడం ద్వారా రివార్డ్ మరియు రిస్క్ని ఆప్టిమైజ్ చేయడానికి బహుళ–ఆస్తి కేటాయింపు వ్యూహాన్ని అనుసరిస్తుంది, ప్రతి ఒక్కటి వృఎద్ధి, స్థిరత్వం మరియు ద్రవ్యోల్బణ రక్షణ పరంగా ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తాయి. కొత్త ఫండ్ ఆఫర్ బుధవారం, 10 జనవరి 2024న తెరవబడుతుంది మరియు 24 జనవరి 2024 బుధవారం ముగుస్తుంది. బంధన్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్లో పెట్టుబడులు లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులు, పెట్టుబడి సలహాదారులు, ఆన్లైన్ ప్లాట్ఫారమ్ల ద్వారా చేయవచ్చు ,

బంధన్ ఎఎంసి సిఈఓ విశాల్ కపూర్ మాట్లాడుతూ బహుళ–ఆస్తి కేటాయింపు విధానం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, ప్రత్యేకించి ఈక్విటీ మార్కెట్లలో ఎంపిక చేసిన విభాగాలు చాలా బలమైన గత రాబడులను అందించిన తరుణంలో కొంతమంది పెట్టుబడిదారులకు ఏకాగ్రత ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. మార్కెట్ టైమింగ్ మరియు పెర్ఫార్మెన్స్ ఛేజింగ్ వంటి ప్రవర్తనాపరమైన ఆపదలను నివారించడంలో పెట్టుబడిదారులకు ఆస్తి కేటాయింపు సహాయపడుతుంది, దీని ఫలితంగా తక్కువ హోల్డింగ్ పీరియడ్లు, పోర్ట్ఫోలియో అసమతుల్యత మరియు చివరికి ఉప–ఆప్టిమల్ రాబడులు ఉంటాయి. అనుభవజ్ఞులైన పెట్టుబడిదారులు ఏ ఒక్క ఆస్తి తరగతి కూడా వరుస కాలాల్లో విజేతగా ఉండలేదని గుర్తిస్తారు, అందువల్ల, అసెట్ క్లాస్లలో వైవిధ్యభరితంగా ఉండటం వలన రాబడికి ఎక్కువ స్థిరత్వం మరియు స్థిరత్వం లభిస్తాయి. బంధన్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ అనేది పెట్టుబడిదారులకు 5 ప్రధాన అసెట్ క్లాస్లలో మరియు 13 సబ్–అసెట్ క్లాస్లలో పెట్టుబడి పెట్టి బాగా వైవిధ్యభరితమైన పోర్ట్ఫోలియోను సాధించడానికి అధునాతనమైన, పారదర్శకమైన మరియు సమర్థవంతమైన మార్గాన్ని అందించడానికి రూపొందించబడింది. ప్రధాన అసెట్ క్లాస్లను ఒకే బాగా–క్యూరేటెడ్ ఫండ్లో నైపుణ్యంగా ఏకీకృఎతం చేయడం ద్వారా, ఫండ్ సాపేక్షంగా తక్కువ అస్థిరతతో సంభావ్య దీర్ఘకాలిక వృఎద్ధిని లక్ష్యంగా చేసుకుంటుంది. సాపేక్షంగా స్థిరమైన రాబడుల కోసం దీర్ఘ–కాలిక మంచి–రౌండ్ పోర్ట్ఫోలియోను కోరుకునే పెట్టుబడిదారులు ఇది చాలా ఆకర్షణీయంగా ఉండవచ్చు. అని వివరించారు.

### కళ్యాణ్ జ్యువెలర్స్‌కు

## హాల్ ఆఫ్ ఫేమ్ - జెమ్స్ ఆఫ్ ప్రెస్టీజ్ అవార్డు



ముంబై : ఈడి - కళ్యాణ్ జ్యువెలర్స్యొసహకారాన్ని గుర్తించి, ప్రతిష్టాత్మకమైన 'హాల్ ఆఫ్ ఫేమ్ - జెమ్స్ ఆఫ్ ప్రెస్టీజ్ అవార్డు'తో,ఐయుఎస్ సిగ్నేచర్ 16వ ఎడిషన్లో, ఐఐజేఎస్ సిగ్నేచర్ రాజేష్ కళ్యాణరామన్,కు అందజేసింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ జ్యువెలర్స్ ఇడి రాజేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, ఇటువంటి గౌరవప్రదమైన ఫోరమ్లో ఈ గుర్తింపు పొందడం నిజంగా గౌరవంగా మరియు వినయంగా భావిస్తున్నాను. ఇది వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు, సామూహిక అంకితభావానికి మరియు విధ్వంసక మనస్తత్వానికి నిదర్శనం. మొత్తం కళ్యాణ్ జ్యువెలర్స్ టీమ్కి చెందినది. ఆభరణాల పరిశ్రమలో మా ప్రయాణం అభిరుచి మరియు నిబద్ధతతో కూడుకున్నది మరియు ఈ ప్రతిష్టాత్మక అంగీకారానికి నిర్వాహకులకు నా హృఎదయపూర్వక కృఎతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది హస్తకళ మరియు సేవలో శ్రేష్ఠత యొక్క సరిహద్దులను కొనసాగించడానికి మాకు స్ఫూర్తినిస్తుంది. కళ్యాణ్ జ్యువెలర్స్ విలువలతో ప్రతిధ్వనించే వారసత్వాన్ని రూపొందించడం. జరిగిందన్నారు.

## కొత్త హ్యుందాయ్ క్రియేటా గ్రాండ్ లాంచ్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నెస్యువి - కొత్త హ్యుందాయ్ క్రియేటా డిజైన్ను వెల్లడించింది. దాని విజయవంతమైన ప్రవేశాన్ని సూచిస్తూ, హ్యుందాయ్ రాబోయే అద్భుతం ఎస్యువి అడ్వెంచర్ యొక్క సారాంశాన్ని పునర్నిర్వచిస్తుంది, ఆధునిక ల ప్రపంచంలోకి తాజా మరియు ఆకర్షణీయమైన స్ఫూర్తిని నింపింది. మునుపెన్నడూ లేని విధంగా ప్రీమియం డ్రైవింగ్ అనుభవం కోసం మిమ్మల్ని మీరు బ్రేస్ చేసుకోండి; కొత్త హ్యుందాయ్ క్రియేటా త్వరలో గ్రాండ్ ప్రవేశం చేయడానికి సిద్ధమవుతోంది.హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిసిఓ. తరుణ్ గార్గ్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, రాబోయే కొత్త హ్యుందాయ్యొ క్రియేటా అవాంట్–గార్డ్ డిజైన్ రెండర్లు మరియు ఉత్తేజకరమైన దిశను అందించడంలో మేము చాలా సంతోషిస్తున్నాము. హ్యుందాయ్ యొక్క సిగ్నేచర్ డిజైన్ లాంగ్వేజ్ 'సెన్సుయస్ స్పోర్టినెస్'ని అత్యాధునిక సాంకేతికతలతో సజావుగా మిళితం చేయడం ద్వారా, కొత్త హ్యుందాయ్ క్రియేటా సాహసోపేతమైన ఎస్యువి ని కోరుకునే వారి కలలను నెరవేరుస్తుందని వాగ్దానం చేస్తుంది, అన్నారు.

## గ్రిసెల్లి సిండ్రోమ్‌తో బాధపడుతున్న 14-నెలల చిన్నారిని రక్షించిన ఏఓఐ



హైదరాబాద్, : గ్రిసెల్లి సిండ్రోమ్ ()తో బాధపడుతున్న 14 నెలల చిన్నారికి బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ విజయవంతంగా నిర్వహించటం ద్వారా హైదరాబాద్లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద నున్న అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ ) ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. కన్సల్టెంట్ పీడియాట్రిక్ హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ సి.ఎస్. రంజిత్ కుమార్ నేతృఎత్వంలో సాధించిన ఈ విజయం , సంక్లిష్టమైన పీడియాట్రిక్ కేసులకు చికిత్సనందించటంలో అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ పి మాట్లాడుతూ, భారత్లో బిఎంటి ని కోరుకునే రోగుల సంఖ్య గత ఐదేళ్లలో పెరిగింది. పీడియాట్రిక్ బిఎంటి ఫలితాలు కూడా మెరుగుపడుతున్నాయి. విజయవంతమైన ఫలితాలను సాధించడానికి అత్యంత అనుభవజ్ఞుడైన పీడియాట్రిక్ హెమాటో ఆంకాలజిస్ట్ అవసరం. విస్తృఎతమైన శిక్షణ, అనుభవం మరియు అత్యాధునిక సాంకేతికత మద్దతు కలిగిన అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ సంక్లిష్టమైన పీడియాట్రిక్ బిఎంటి కేసులకు మెరుగైన చికిత్స అందించటానికి అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణుల తో కూడిన అద్భుతమైన బృఎందాన్ని కలిగి ఉంది. అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ దక్షిణాసియాలోని మా రోగులకు అత్యుత్తమ క్లినికల్ నైపుణ్యం, మెరుగైన సాంకేతిక మరియు సేవా శ్రేష్ఠతను అందించడానికి కట్టుబడి ఉంది. అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ అన్ని వయసుల వారికి సంబంధించిన అన్ని రకాల క్యాన్సర్లకు ఖచ్చితమైన క్యాన్సర్ కేర్ను అందించే చికిత్సా నైపుణ్యం తో ముందంజలో ఉంది... అని అన్నారు. రోగి యొక్క తీవ్రమైన పరిస్థితిని డాక్టర్ సిఎస్ . రంజిత్ కుమార్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ హెమాటో ఆంకాలజిస్ట్, అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ వివరిస్తూ బిఎమ్టి చికిత్సకు వెళ్లే ప్రాథమిక రోగనిరోధక లోపం ఉన్న పిల్లలలో మార్పిడికి సంబంధించిన మరణాలు ప్రధాన సవాలుగా నిలుస్తున్నాయి . విజయవంతమైన ఫలితాల కోసం చికిత్స చేసే శిశువైద్యుడు ఈ లక్షణాలను ముందుగానే గుర్తించాలి. పిఐడికోసం బిఎంటిలో భారతదేశం వేగంగా అడుగులు వేస్తోంది మరియు భవిష్యత్తులో మనం ముందుగానే రోగనిర్ధారణ చేసి మార్పిడి చేయగలగడం ద్వారా మెరుగైన జీవన నాణ్యతతో ఎక్కువ మంది జీవితాలను రక్షించగలము అని అన్నారు

## భారీగా తగ్గిన చికెన్, గుడ్ల ధరలు



ప్రతిఏటా కార్తీక మాసంలో నాన్ వెజ్ కు గిరాకీ తగ్గడం మామూలే. నాన్ వెజ్ కొనుగోళ్లు తగ్గడం వల్ల.. ధరలు కూడా తగ్గుతాయి. గతేడాది కార్తీకమాసం పూర్తయిన కొద్దిరోజులకు చికెన్, ఫిష్, కోడిగుడ్ల ధరలు పెరిగాయి. వీకెండ్ లో మధ్యతరగతి కుటుంబమంతా కలిసి.. తినగలిగేది చికెన్. అలాంటి చికెన్ ధరలు కూడా పెరగడంతో.. నాన్ వెజ్ ప్రియులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. చికెన్ తో పాటు గుడ్ల ధరలు కూడా పెరిగాయి. ఈ ఏడాది జనవరిలో చికెన్ ధరలు కాస్త తగ్గాయి. జనవరి 2న కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.221 విత్ స్కిన్ రూ.194గా విక్రయించాయి. ప్రస్తుతం కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.152 ఉండగా.. విత్ స్కిన్ రూ.133గా ఉంది. అయితే ముందు సంక్రాంతి పండుగ ఉండటంతో ధరలు మళ్లీ పెరుగుతాయని అంటున్నారు విక్రయదారులు. ఇక గతవారం డజను గుడ్ల ధర రూ.84కు పెరగ్గా.. తాజాగా కోడిగుడ్ల ధరలు సైతం తగ్గాయి. డజన్ కోడిగుడ్ల ధర రూ. 69.84గా ఉంది. ఒక్కగుడ్డును హోల్ సేల్ సెంటర్లో రూ.5.82కు విక్రయిస్తున్నారు. ఈ ధరలు సంక్రాంతి వరకూ ఇలాగే ఉండాలని కొనుగోలుదారులు ఆశిస్తున్నారు.



● మరో రెండు వారాల్లో అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం ● యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం ● యూపీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జైవీర్ సింగ్ వెల్లడి

# త్వరలో అయోధ్యకు హెలికాప్టర్ సేవలు షురూ..!

లక్నో: మరో రెండు వారాల్లో అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామాలయంలో జనవరి 22న రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరగనుండటంతో ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో సందర్శకులు రానుండటంతో త్వరలో హెలికాప్టర్ సేవలను ప్రారంభిస్తామని యూపీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జైవీర్ సింగ్ వెల్లడించారు. జనవరి 22లోగా హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. తమ శాఖ తరవున హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభిస్తామని, అయోధ్యలో ఎయిర్పోర్ట్ సేవలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. రామాలయ ప్రారంభ వేడుకకు అయోధ్యకు తరలివచ్చే భక్తులందరికీ సకల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అయోధ్యకు వచ్చే సందర్శకుల సంఖ్య పెరగనుండటంతో రైల్వేల సామర్థ్యం కూడా పెంచుతామని మంత్రి వెల్లడించారు. జనవరి 22న జరిగే రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

# కార్గిల్ సరిహద్దుపై ఫోకస్ పెంచిన భారత్

## ప్రమాదకర బోర్డర్‌లో ఎయిర్‌స్ట్రిప్ రెడీ!

కార్గిల్.. ఇక్కడే ఇండియన్ ఆర్మీ ఎందుకు ఫోకస్ చేస్తుంది? అత్యంత ప్రమాదకరమని తెలిసినా ఇంతటీ డేరింగ్ మిషన్ను కార్గిల్లో ఎందుకు చేపట్టింది ఆర్మీ? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే కార్గిల్ గురించి మనం మరోసారి గుర్తు చేసుకోవాలి? చరిత్రలోకి వెళ్లాలి.. కార్గిల్.. 1999లో ఇక్కడ జరిగిన యుద్ధం భారత దేశ చరిత్ర ఉన్నంత వరకు గుర్తుండిపోయే ఘటన. 1999 జూలై 26న పాకిస్తాన్ మూకలను తరిమికొట్టి విజయం సాధించి సగర్వంగా త్రివర్ణ పతకాన్ని ఎగుర వేసింది ఇండియన్ ఆర్మీ. అసలు కార్గిల్ యుద్ధం ఎలా ప్రారంభమైందనేది ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాం. ముందుగా పాకిస్తాన్ సైన్యం భారత భూభాగంలోకి చొరబడే యత్నం చేసింది. లైన్ ఆఫ్ కంట్రోల్ దగ్గర ఉన్న పర్వత ప్రాంతాలను క్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నించింది. అయితే 1999 మేలోనే ఈ చర్యకు పాల్పడినట్లు భారత ఆర్మీ గుర్తించింది. అయితే వారు మిలిటెంట్లో లేదా ఉగ్రవాదులో అయి ఉంటారని భావించింది. పాక్ సైన్యం అని ఊహించలేదు. ఇక ఆ తర్వాత కొన్ని వారాలకు పర్వతప్రాంతాన్ని ఆక్రమించింది పాక్ సైన్యమే అని తెలుసుకున్న భారత ఆర్మీ. వెంటనే వారిని తరిమికొట్టే ప్రయత్నం చేసింది. పాకిస్తాన్ సైన్యంను తిరిగి పంపేందుకు ఓ వైవు మిలటరీ చర్యలు మరోవైవు దౌత్యపరమైన చర్యలు ప్రారంభించింది భారత్. పాక్ పాల్పడుతున్న చొరబాటును ప్రపంచ దేశాల దృష్టికి భారత్ తీసుకెళ్లింది. పాకిస్తాన్ను ఒంటరిని చేసి విజయం సాధించింది. జూలై 26,1999లో పాక్ ఆక్రమించిన భారత భూభాగం అంతటిని మన సైన్యం తిరిగి పొందింది.ఇందుకోసం కొన్ని రోజుల పాటు యుద్ధం చేసింది. ఈ యుద్ధంలో దాదావు 500 మంది భారత జవాన్లు అమరులయ్యారు. కానీ కాలం మారింది. ఇప్పుడు కేవలం ఒక్క పాకిస్థాన్ మాత్రమే కాదు.. మనకు పక్కలో బల్లెంలా మారింది చైనా. భారత్తో కయ్యానికి కాలు దువ్వుతోంది. 2017లో సిక్కింలోని డొక్లాం వద్ద మొదట కిరికిరి పెట్టింది. ఆ తర్వాత 2020లో గల్వాన్లో మరో అడుగు ముందుకేసి భారత భూభాగంలోకి చొచ్చుకొచ్చింది.

లడఖ్ లోని గల్వాన్ లోయలో రెండు దేశాల మధ్య జరిగిన ఘర్షణల్లో భారత సైనికులు కూడా అమరులయ్యారు. ముఖ్యంగా జిన్పింగ్ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్తో ఘర్షణలు, అలజడులు పెరిగాయి. భారతదేశానికి ఎప్పుడూ పక్కలో బల్లెం లాగా ఉండే చైనా మరింత దూకుడు పెంచింది. గల్వాన్ ఉదంతం తర్వాత కూడా రెండు, మూడు సార్లు సరిహద్దు ప్రాంతంలో చైనా సైనికుల అలజడి కనిపించింది. లడక్, అరుణాచల్ప్రదేశ్ సరిహద్దులో చైనా మిలిటరీ కొన్ని పర్మినెంట్ నిర్మాణాలు చేపట్టింది. కొన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసుకుంది. అంతేకాదు వీలైనప్పుడల్లా చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఓ వైవు చర్చల పేరుతో కాలయాపన చేస్తూనే చేయాల్సిందంతా చేసేస్తోంది చైనా. తవాంగ్ ఘర్షణ కంటే ముందు గల్వాన్ దాడుల తర్వాత కమాండర్ స్థాయిలో 16 సార్లు చర్చలు జరిగాయి. కానీ ఈ చర్చల వల్ల తాత్కాలికంగా సమస్య పరిష్కారమైనా.. శాశ్వత ఉపశమనం మాత్రం దక్కలేదు. అందుకే భారత్ అలర్టైంది. మన దేశం కూడా చైనా సరిహద్దుల్లోమౌలిక సదుపాయాలు పెంచడంతోపాటు సైనికులు సులభంగా చేరేలా రహదారులు, టన్నెల్స్ నిర్మిస్తున్నది. వ్యూహాత్మక ప్రాంతాల్లో ఆర్మీ సదుపాయాలను పెంచుతూ వస్తోంది ఇండియన్ ఆర్మీ. ఇప్పటికే లద్దాఖ్లోని ఎయిర్స్ట్రిప్ను ఎయిర్బేస్గా అప్గ్రేడ్ చేసింది. భూమికి 13వేల అడుగుల ఎత్తులో ఉన్న ఈ ఎయిర్బేస్




ప్రపంచంలోని అత్యంత ఎత్తన ఎయిర్బేస్. దానికి కాస్త తక్కువ ఎత్తులో ఉన్న కార్గిల్ ఎయిర్స్ట్రిప్ను కూడా ఇప్పటికే వ్యూహాత్మకంగా అభివృద్ధి చేసింది. భారత్, చైనాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత మధ్య సరిహద్దు రేఖ వద్ద భారత నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే రక్షణశాఖ టార్గెట్గా కనిపిస్తోంది. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే.. వెంటనే సైన్యాన్ని వ్యూహాత్మక ప్రాంతాల్లోకి చేర్చేందుకు అనేక ప్రణాళికలు రచించింది. కార్గిల్ ఎయిర్స్ట్రిప్ వ్యూహాత్మక అవసరాల కోసం వాడనుందని డిఫెన్స్ ఎక్స్పర్ట్స్ చెబుతున్నారు. అత్యాధునిక రాడార్స్, సర్వేలైన్స్ డ్రోన్లు, యుద్ధ విమానాలు ఇప్పటికే కార్గిల్లో ఏర్పాటయ్యాయి. పగటి వేళల్లో సీ-130జే లాంటి భారీ విమానాలు కూడా ఇప్పటికే తమ ట్రైనింగ్ సెషన్ను ముగించాయి. కానీ నైట్ ల్యాండింగ్ను చేయడం మాత్రం ఇదే మొదటిసారి. దీనివల్ల రాత్రి సమయాల్లోనూ భారీగా మిలటరీ ఎక్విప్మెంట్ను కార్గిల్కు తరలించే అవకాశం భారత వాయుసేనకు దక్కినట్లయ్యింది.



# తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి

● పారిశ్రామిక విస్తరణకు సిద్ధం ● హెచ్‌సీసీబీతో చర్చలు మంచి పరిణామం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు హిందుస్థాన్ కోకో కోలా బెవరేజస్ కంపెనీ ముందుకు రావడం మంచి పరిణామమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కంపెనీ ప్రతినిధి బృందం సోమవారం సెక్రెటేరియట్లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్రెడ్డిని కలిసి సంప్రదింపులు జరిపింది. రాష్ట్రంలో ఇప్పటివరకు ఈ కంపెనీ దాదావు రూ. 3 వేల కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. సిద్ధిపేట జిల్లాలోని బండ తిమ్మాపూర్లో ఈ కంపెనీ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. తెలంగాణ ప్రాంతంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని కంపెనీ ప్రతినిధి బృందం సీఎంతో చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. కంపెనీ మరింత వురోగతి సాధించడంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పాజిటివ్ గా పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు అనేక దిగ్గజ సంస్థలు ఉత్సాహం చూవుతున్నాయని కూడా చెప్పారు. హిందుస్థాన్ కోకో కోలా బెవరేజస్ (హెచ్సీసీబీ) పబ్లిక్ అఫైర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శని, కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# బిల్ట్ మిల్లులో పురోగతి



● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ ● పునరుద్ధరించడానికి ఫిన్ క్వెస్ట్ రెడీ ● ఐటీసీ ప్రతినిధులతో ససీఎం సమీక్ష ● మిల్లును తెరిపించేందుకు సాధ్యాసాధ్యాలపై ఆరా ● పాల్గొన్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి, సీఎంఓ అధికారులు, ములుగు కలెక్టర్ తదితరులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ములుగు జిల్లా కమలావురంలో బల్లావూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ వునరుద్ధరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతడ్డి సోమవారం రాష్ట్ర సచివాలయంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మిల్లులో వస్త్రాల తయారీకి ఉపయోగించే కలప గుజ్జు తయారీ చేస్తారు. 2014లోనే ఈ మిల్లు మూతపడింది. దీంతో దాదావు 750 కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయాయి. వీరందరికీ ఉపాధి కల్పించటంతో పాటు స్థానికంగా ఉద్యోగ కల్పనకు వీలుగా ఈ మిల్లును తిరిగి తెరిపించేందుకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్రెడ్డి చొరవ చూపారు. నేషనల్ కంపెనీ లా ట్రిబున్యల్ తీర్పు ప్రకారం ప్రస్తుతం బిల్ట్ కంపెనీ ఆస్తులు ఫిన్క్వెస్ట్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీనంలో ఉన్నాయి.

ఆ కంపెనీ ఎండీ హార్దిక్ పటేల్, ఐటీసీ పేపర్ బోర్డ్స్ డివిజన్ సీఈవో వాదిరాజ్ కులకర్ణితో పాటు సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి సెక్రెటేరియట్లో సోమవారం సమావేశమయ్యారు. ఫ్యాక్టరీని వునరుద్ధరించాలనే ఆలోచనను వారితో పంచుకున్నారు. ప్రభుత్వం తరవున తీసుకోవాల్సిన చర్యలు, సాధ్యాసాధ్యాలను చర్చించారు. మిల్లును తెరిపించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఫిన్క్వెస్ట్ బృందాన్ని కోరారు. బిల్ట్ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఐటీసీ కంపెనీ ఆసక్తి చూవుతోంది. ఫిన్ క్వెస్ట్ కంపెనీ ఐటీసీ తో చర్చల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం కోరారు. బిల్ట్ మిల్లును వునరుద్ధరించే ప్రక్రియలో ఐటీసీకి అన్ని విధాలా ప్రభుత్వ సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఐటీసీ చేపట్టిన ప్రాజెక్టులు, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపైనా ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. సీఎంతో పాటు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి, సీఎంఓ అధికారులు, ములుగు కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వం 2015, 2018లో ప్రోత్సాహకాలను పొడిగించి, మూతపడ్డ ఈ యూనిట్ను వునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

# పుణె ఉప ఎన్నికపై సుప్రీం స్టే

● వృథా ప్రయాసే అవుతుందని వెల్లడి ● బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సరికాదు ● ఈ ఏడాది జూన్ 16తో ముగియనున్న లోక్‌సభ పదవీకాలం



డిల్లీ: మహారాష్ట్రలోని వుణె లోక్సభ కు ప్రాతినిధ్యం వహించిన ఎంపీ గిరీశ్ బాపత్ గతేడాది మార్చిలో మరణించారు. నాటి నుంచి ఖాళీగా ఉన్న ఆ స్థానానికి తక్షణమే ఉప ఎన్నిక నిర్వహించాలని గత డిసెంబరులో బాంబే హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపై ఈసీ.. సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. ఈ పిటిషన్పై తాజాగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఈసీ తన వాదనను వినిపించింది. ప్రస్తుత లోక్సభ పదవీకాలం ఈ ఏడాది జూన్ 16తో ముగియనుందని, ఈ సమయంలో ఉప ఎన్నిక నిర్వహించడం వృథా ప్రయాసే అవుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈసీ వాదనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వుణె లోక్సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించాలంటూ బాంబే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. అదే సమయంలో, ఖాళీ అయిన వుణె స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించడం ఎందుకు ఆలస్యమైందని ఈసీని ప్రశ్నించింది. దీనిపై తదుపరి విచారణను మార్చి లేదా ఏప్రిల్లో చేపడుతామని వెల్లడించింది. ఈ విషయంపై గతంలో బాంబే హైకోర్టు విచారణ జరిపింది. ప్రజాస్వామ్య పాలనలో నిర్ణీత కాలానికి మించి నియోజకవర్గాలు.. ఎవరి ప్రాతినిధ్యం లేకుండా ఖాళీగా ఉండటం తగదని అభిప్రాయపడింది. వుణె స్థానం ఖాళీ అయిన నాటి నుంచి పలు అసెంబ్లీ, లోక్సభ స్థానాలకు ఈసీ ఉప ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేసింది. వుణె విషయంలో ఈసీ చెప్పిన వివరణ అస్థిరంగా ఉందని తప్పుబట్టింది. ఆ స్థానంలో తక్షణమే ఉప ఎన్నిక నిర్వహించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపైనే తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది.


## జాబిల్లిపైకి అమెరికా ల్యాండర్..

# దాదాపు 50 ఏళ్ల తర్వాత అగ్రరాజ్యం అడుగులు

**వచ్చే నెలాఖర్లో ఇది చంద్రుడిపై అడుగు పెట్టనున్నట్టు సమాచారం**

వాషింగ్టన్: చందమామపైకి మరోసారి మానవయాత్ర చేపట్టేందుకు అమెరికా సన్నద్ధమవుతోంది. ఈ ఏడాది చివర్లో నాసా.. ఆర్టెమిస్-2 ప్రయోగం చేపట్టనుంది. సన్నాహాల్లో భాగంగా మరో కీలక మిషన్ను నిర్వహించింది. సోమవారం తెల్లవారుజామున లూనార్ ల్యాండర్ను ప్రయోగించింది. జాబిల్లిపైకి అగ్రరాజ్యం ల్యాండర్ను పంపించడం దాదావు 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. ఈ ల్యాండర్ను ఓ ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేయడం విశేషం. ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ రూపొందించిన పెరిగ్రీన్ ల్యాండర్ను నేడు విజయవంతంగా ప్రయోగించారు. ఫ్లోరిడాలోని ప్రయోగ కేంద్రం నుంచి యునైటెడ్ లాంచ్ అలయన్స్కు చెందిన వల్కన్ రాకెట్ ఈ ల్యాండర్ను తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. అన్ని సజావుగా జరిగితే.. ఫిబ్రవరి 23న ఇది జాబిల్లి ఉపరితలంపై దిగనుంది. అంతరిక్ష రేసులో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసే దిశగా నాసా కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే సొంతంగా లూనార్ ల్యాండర్ను అభివృద్ధి చేసేందుకు ఇటీవల రెండు కంపెనీలకు కాంట్రాక్టులిచ్చింది. పెరిగ్రీన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది. 1969లో అపోలో 11 రాకెట్లో వెళ్లిన నీల్ ఆర్మ్స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్ జాబిల్లికిపై అడుగుపెట్టారు. ఆ తర్వాత 1972 వరకు ఆరుసార్లు మానవసహిత జాబిల్లి యాత్రలు, పలు సార్లు మెషిన్ ల్యాండర్లను నాసా పంపించింది. ఈ ఏడాది చివర్లో ఆర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించేందుకు సన్నాహాలు చేస్తోంది.

తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ పలు సైంటిఫిక్ పరికరాలను మోసుకెళ్లింది. జాబిల్లి ఉపరితలంపై ఇవి అధ్యయనం చేసి ఆ సమాచారాన్ని నాసాకు పంపించనున్నాయి. ఆర్టెమిస్-2 మిషన్కు ఇది కీలకం కానుంది. చంద్రుడిపై అడుగుపెట్టే తొలి ప్రైవేటు కంపెనీగా అవతరించాలని ఆస్ట్రోబోటిక్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, అంతకంటే ముందుగానే మరో కంపెనీ ఈ ఘనత సాధించే అవకాశాలు కన్పిస్తున్నాయి. హ్యూస్టన్కు చెందిన ఇంట్యూటివ్ మెషిన్స్ కంపెనీ త్వరలోనే ల్యాండర్ ప్రయోగాన్ని చేపట్టనుంది. దీన్ని చంద్రుడిపైకి



నేరుగా వెళ్లే మార్గంలో పంపించనున్నారు. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ మాత్రం కక్ష్యలన్నీ తిరుగుతూ జాబిల్లిని చేరనుంది. ఇంట్యూటివ్ మెషిన్స్ తయారు చేసిన నోవా-సి ల్యాండర్ను వచ్చే నెల ఆరంభంలో స్పేస్ఎక్స్ రాకెట్ తీసుకెళ్లనుంది. వారం రోజుల్లోనే చంద్రుడిపైకి అడుగుపెట్టేలా దీన్ని ప్రయోగించనున్నారు. చంద్రయాన్-3 ప్రయోగంతో జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ అవతరించిన విషయం తెలిసిందే. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగానూ నిలిచింది. అంతకుముందు అమెరికా, రష్యా, చైనా ఈ ఘనత సాధించాయి.

# భూకబ్జాదారులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

● భూఅక్రమదారుల పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు ● శంషాబాద్ భూములపై హైకోర్టు తీర్పును సమర్ధించిన సుప్రీంకోర్టు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శంషాబాద్ భూకబ్జాదారులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు అయ్యింది. శంషాబాద్ లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ) భూములను కబ్జా చేసి ఆక్రమనిర్మాణాలు జరిపి తప్పుడుపత్రాలతో తెలంగాణ హైకోర్టులో భంగపడిన పిటిషనర్ కు సోమవారం(8వ తేదీ) సుప్రీంకోర్టులోను చుక్కెదురు అయ్యింది. భూఅక్రమదారులు దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. హెచ్ఎండిఏకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ను సుప్రీంకోర్టు సమర్థించింది. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిపాలన పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎం.దాన కిషోర్ పర్యవేక్షణలో హెచ్ఎండిఏ ఉన్నతాధికారులు సోమవారం సుప్రీంకోర్టుకు హాజరై శంషాబాద్ భూముల వివరాలను అత్యున్నత న్యాయస్థానానికి అందజేశారు. పిటిషనర్ తరవున అడ్వకేట్ ముకుల్ రోహిత్ వాదించగా, హెచ్ఎండిఏ తరవున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్ర, సుప్రీంకోర్టు అడ్వకేట్ అన్ రికార్డ్ దేవీన సక్సేనా తమ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సతీష్ చంద్ర లతో కూడిన డివిజనల్ బెంచ్ పిటిషనర్ ఎస్ఎల్పీ పిటిషన్ ను డిస్మిస్ చేశారు.



# గ్యారెంటీలకు రంగం సిద్ధం

● మరో రెండు పథకాలపై కసరత్తు పూర్తి ● ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి దిశా నిర్దేశం ● కొత్త రేషన్ కార్డులపై కూడా త్వరలో కార్యాచరణ ● పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన నెల రోజుల లోపే పాలనా రంగంలో రేవంత్ రెడ్డి అప్రతిహతంగా దూసుకుపోతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం గ్యారంటీల అమలుపై వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మరో రెండు పథకాల అమలుకు ముహూర్తం నిర్ణయించింది. ప్రమాణస్వీకారం చేసిన అనంతరం రెండు పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం,తాజాగా రెండు పథకాలను కూడా ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది . పలు కీలకమైన అంశాలపై లోతుగా చర్చించారు.కొత్త రేషన్ కార్డులు, రూ 500కే వంట గ్యాస్ అమలు పై కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

హామీల అమలు కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు ముఖ్యమంత్రి సమాయత్తం అవుతున్నారు.తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్న క్రమంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. సోనియా గాంధీ జన్మదినం నాడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు అమల్లోకి తీసుకొచ్చారు. మిగిలిన పథకాల అమలు దిశగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ప్రజాపాలన పేరుతో డిసెంబర్ 28వ తేదీ నుంచి ఈ నెల 6వ తేదీ వరకు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.పది రోజుల్లో మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో అయిదు హామీలకు సంబంధించి 1,05,91,636 అర్జీలు రాగా,ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 వచ్చాయి. వీటిలో అధికంగా నెలకు రూ. 2500 ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం అత్యధిక దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఈ దరఖాస్తులు, తదుపరి అడుగుల పైన మంత్రులు,ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. దాదావు 19 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసారు. డూప్లికేట్ కార్డులను తొలిగించి అర్హత ఉన్నవారికి కొత్త కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం ప్రతీ ఇంటికి ప్రభుత్వ సిబ్బంది వెళ్లి..క్షేత్ర స్థాయి పరిశీలన తరువాత ఇందిరమ్మ కమిటీలతో కలిసి రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమం ప్రారంభించాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. గ్యారంటీల అమలుకు రేషన్ కార్డు కీలకం కావటంతో ఈ కార్డుల మంజూరులోనూ ఎక్కడా లోపాలు లేకుండా కొత్తవి మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచనగా తెలుస్తోంది.దీనికి సంబంధించి కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ గ్యాస్ సిలిండర్ను రూ. 500కే ఇస్తామని ఆరు హామీల్లో పేర్కొంది. సిలిండర్ ధర రూ.955 ఉండగా, ప్రభుత్వం రూ.455 సబ్సిడీ భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1.20 కోట్ల వంట గ్యాస్ కనెక్షన్లున్నాయి. ఇందులో దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) 89.99 లక్షల మంది ఉన్నారు. వీరికి ఏడాదికి 6 సిలిండర్లకు రాయితీ ఇస్తే ప్రభుత్వంపై రూ.2,225 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. 12 సిలిండర్లు ఇస్తే అది రూ. 4,450 కోట్లవుతుంది. కాగా, కేంద్ర ప్రభుత్వం ఒక్కో సిలిండర్పై రూ.40 సబ్సిడీ ఇస్తోంది. మొత్తం డబ్బు చెల్లించి తీసుకున్న తర్వాత ఆ రాయితీని బ్యాంకు ఖాతాలో జమ చేస్తోంది. ఈ రెండు పథకాల అమలు పైన ప్రభుత్వం అధికారికంగా విధి విధానాల పై ప్రకటన చేయనుంది. తెలంగాణలో వివిధ పథకాల కోసం ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది అనే అభిప్రాయం ముఖ్యమంత్రి లో ఉంది.

డిసెంబర్ 27న ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి 6 వరకు విజయవంతంగా సాగిన నేపథ్యంలో అనంతర పర్యవసానలను ప్రభుత్వం మదింవు చేస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రజాపాలనలో అందిన దరఖాస్తుల పరిశీలన, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సోమవారం నాడు డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించినప్పటికీ, మరొకసారి సమావేశం కావాలని నిర్ణయించారు.ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి లతో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేకంగా నియమించిన నోడల్ అధికారులు, సి.జి.జి డైరెక్టర్ జనరల్, జీహెచ్ఎంసీ కమిషనర్ తదితర ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రజాపాలనపై ప్రత్యేకంగా రూపొందించిన వెబ్-సైట్ ://.../ ను ముఖ్యమంత్రి దిశా నిర్దేశం నేపథ్యంలో రూపొందించడం జరిగింది.

# ఎంపీ ఎన్నికలపై ముఖ్యమంత్రి నజర్

● ఐదు జిల్లాల ఇన్చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం ● ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, హైదరాబాద్ నేతలతో సమీక్ష ● 12కు తగ్గకుండా ఎంపీ స్థానాలు గెలవాలని సూచన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఐదు జిల్లాల ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, హైదరాబాద్ నేతలతో సమావేశం జరిపి వివిధ అంశాలపై చర్చించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలువుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ నెల 26 తరువాత జిల్లాల పర్యటనకు వెళ్తున్నట్టు ముఖ్యమంత్రి వివరించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో తొలి సభ ఉంటుందని అన్నారు.గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించిన రేవంత్ రెడ్డి, ఆ దిశగానే మళ్లీ పర్యటనకు కసరత్తు చేస్తున్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలి సభ ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న రేవంత్ రెడ్డి, ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతి వనం కోసం శంఖుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు ప్రత్యేకంగా సూచించడం జరిగింది. ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటామన్న సీఎం, ఆ దిశగా కూడా దృష్టి సారించారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యతలు ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంత్రులకు అప్పగించడం జరిగింది. సంక్షేమం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములేనని భరోసా ఇచ్చిన సీఎం.,తాను గత సీఎంలా కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. జనవరి 26 తరువాత ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.వారానికి మూడు రోజులు సాయంత్రం 4 నుంచి 6 వరకు సచివాలయంలో ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటానన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రెట్టింవు ఉత్సాహంతో పని చేయాలని నేతలకు సీఎం సూచించారు.అసెంబ్లీ ఎన్నికల్లో కంటే ఎక్కువ ఓట్లు సాధించేలా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశ చేశారు. మొత్తం ఎంపీ స్థానాలైన 17 లో 12కు తగ్గకుండా ఎంపీ స్థానాలు గెలిపించుకోవాలన్న సీఎం, ఆ దిశగా అందరూ కష్టపడాలని పిలువునిచ్చారు.



# శ్రీకాకుళం ఎంపీ టికెట్ కళింగ సామాజిక వర్గానికి కేటాయించాలి

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీకాకుళం ఎంపీ టికెట్ కళింగ సామాజిక వర్గానికి కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కోరారు. ఈ మేరకు ఉత్తరాంధ్ర వైసీపీ కన్వీనర్ వై వి సుబ్బారెడ్డిని కలిసి ఒక వినతి పత్రాన్ని అందించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా సోమవారం పలు బీసీ సంఘాలు కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించారు. వైయస్ జగన్ గెలుపుతోనే బీసీల గెలుపు ముడిపడి ఉందని తెలిపారు. నవరత్నాల పథకాలు ద్వారా రెండు లక్షల కోట్లు పైగా సంక్షేమ పథకాల రూపంలో ఎటువంటి అవినీతి లేకుండా నేరుగా అర్హులైన పేద ప్రజలకు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.

ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాకుళం ఎంపీ టికెట్ కళింగ సామాజిక వర్గానికి చెందిన కేటాయించాలని కోరారు.

దుంపల వెంకట రవి కిరణ్ అభ్యర్థిత్వానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు మద్దతు పలుకు తున్నాయని, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఉన్న యువత పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారన్నారు. శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ప్రజల జీవన స్థితిగతులు క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి దుంపల వెంకట రవి కిరణ్ అని తెలిపారు. ఉన్నత విద్యావంతుడు, సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి డాక్టరు వృత్తిలో తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొని ముఖ్యంగా ఉద్దానం సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించడంలో కీలక భూమి పోషించిన వ్యక్తి కాబట్టి శ్రీకాకుళం ఎంపీ టికెట్ అభ్యర్థి వారికి దుంపల వెంకట రవి కిరణ్ పరిశీలించాలని కోరారు.

# జగనన్న మళ్లీ వస్తేనే సంక్షేమ ఫలాలు

- వైఎస్ఆర్సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- మహనీయుల బాటలో నడుస్తున్న జగనన్న : ఎమ్మెల్యే డాక్టర్ సుధ
- పేదింటి ఆడపడుచులకు దేవుడిచ్చిన అన్నయ్య సీఎం జగన్ : మాజీ ఎంపీ బుట్టా రేణుక



బద్వేల్ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : బద్వేల్ నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికారయాత్రను విశేషంగా హాజరయిన జనం విజయవంతం చేశారు. బహిరంగ సభ కూడా బాగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డా.సుధ అధ్యక్షత వహించిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ ఎంపీ బుట్టారేణుక మాట్లాడారు.

**ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం పనిచేసేది సీఎం జగన్ ఒక్కడే** : ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, బీసీల కోసం పని చేసే ముఖ్యమంత్రి దేశంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి ఒక్కడేనని ఏపీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేల్లో సోమవారం జరిగిన వైఎస్ఆర్సీపీ సామాజిక సాధికర బస్సుయాత్రలో నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సీఎం జగన్ కోసం పనిచేసే కూలీ అని అన్నారు. టీడీపీ పెట్టినవుడు ఎన్టీఆర్కు చంద్రబాబు వ్యతిరేకంగా పోటీ చేశారు. ఓడిపోవడంతో లక్ష్మీ పార్వతి కాళ్ళు పట్టుకొని టీడీపీలో చేరారు. దేశంలో ఎంఎల్ఏలను కొనే సంప్రదాయానికి తెరలేపిందే చంద్రబాబే. ఎన్టీఆర్ను సీఎం సీట్లో నుంచి దించి ఆయన మరణానికి బాబు కారణం అయ్యాడు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రక్తం టీడీపీ రక్తమే. రేవంతడ్డి ఏ పార్టీలో ఉన్నా చంద్రబాబు కోసం ఆలోచిస్తాడు. బాబు తన కోవర్టులు సీఎం రమేష్ను బీజేపీకి, రేవంతడ్డిని కాంగ్రెస్ పంపాడు. పవన్ కళ్యాణ్ ప్యాకేజి కోసం పార్టీ పెట్టాడు. ఆయన కేవలం జగన్పై విమర్శల కోసమే పని చేస్తాడని నారాయణస్వామి విమర్శించారు.

**గతంలో ఎన్నడూ లేని రీతిలో పరిపాలన** : మాజీ ఎంపీ బుట్టారేణుక ప్రతి ఒక్క సామాజికవర్గంలోని ఒక్కరిలో ఆత్మవిశ్వాసం నింపి వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అధికార పదవులు ఇచ్చారని మాజీ ఎంపీ బుట్టారేణుక అన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో పరిపాలన అందిస్తున్నారని, వలంటీర్ల ద్వారా సంక్షేమపథకాలు ఇంటి దగ్గరే అందేలా చేశారన్నారు. ఆరోగ్యశ్రీని ఎంతో బలోపేతం చేసిపేదల పాలిట దేవుడే అయ్యారని, మహిళల గురించి ప్రత్యేకంగా ఆలోచించే జగనన్న వారి కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చారని చెప్పారు. ఇళ్లపట్టాలు మహిళల పేరునే ఇస్తున్నారని, కరోనాలాంటి కష్టకాలంలో పాలించిన తీరు దేశంలో ఏ రాష్ట్రంలోనూ మనం చూడలేదని, ధైర్యాన్ని నూరిపోయడమే కాకుండా ఆర్థిక సాయం కూడా అందించి కరోనా కాలంలో దేవుడే అయ్యారన్నారు. చంద్రబాబును నమ్మితే మనం కష్టాలు పడాల్సిందేనని, సంక్షేమపథకాలు అమలు కావాలన్నా,పేదల జీవితాలు బాగుపడాలన్నా జగనన్నే మళ్లీ రావాలన్నారు.

**సామాజిక సాధికారత అవసరాన్ని గుర్తించారు** : ఎమ్మెల్యే డాక్టర్ సుధ అణగారిన వర్గాలను పైకి తీసుకురావాలని, గతంలో మహనీయులెందరో కలలు కన్నారు. ఆ దిశలో ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. జగనన్న వారి కలలను అర్థం చేసుకున్నారని, సామాజిక సాధికారత అవసరాన్ని గుర్తించారు. అంబేద్కర్, పూలేల ఆశయాల బాటలో నడిచి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల నాయకులను అధికారపదవుల్లో కూర్చోబెట్టి వారి రాజకీయ,సామాజిక,ఆర్థిక స్థాయిని పెంచారన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాలకు చెందిన నలుగురిని డిప్యూటీ సీఎంలుగా చేసి తన పక్కన కూర్చోబెట్టుకున్నారని, అలాగే మంత్రివర్గంలో ఉన్న 25మందిలో 17మంది ఆయావర్గాల వారికే కేటాయించారన్నారు. వైద్యరంగంలో జగనన్న అద్భుతాలు చేశారు. ఏ పేదవాడికైనా జబ్బు చేస్తే భయపడాల్సిన అవసరం లేకుండా చేశారన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్‌ను మళ్లీ గెలిపించండి

పెన్షన్ 3000 పెంపు ఉత్సవ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : అవ్వ తాతలకు ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మనసున్న ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించాలని మాజీ డిప్యూటీ సీఎం నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. సోమవారం నరసన్నపేట మండలం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో వైయస్సార్ పెన్షన్ కానుక , ఇకపై నుండి రూ. 3000 వేల రూపాయలకి పెంపు ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆదరించాలని, మళ్లీ గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 99% నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు పెంచిన 3000 రూపాయలు పెన్షన్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని, వారి కల్లబొల్లి మాటలు ప్రజలెవరు నమ్మవద్దని హితువు పలికారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయాన్న ఎవరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, చింతల వెంకటరమణ, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, కార్పొరేషన్ చైర్మన్ పంగ బావాజీ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు లుకలావు రవి, మహిళా అధ్యక్షురాలు వుట్టా ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షులు పాగోటి గోవిందరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్, యువజన అధ్యక్షులు దండి జయప్రకాష్, రైతు విభాగం అధ్యక్షులు పతీవాడ గిరీశ్వరరావు, రమణ సాహు, షేక్ బాబ్జీ, మహిళా అధ్యక్షురాలు సవర శైలజ, నాయకులు వాన గోవిందరావు , బార్ల వేణుగోపాల్, వైశ్యరాజు కేశవరాజు, జెసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, పోలాకి నర్సింహామూర్తి, సాంబమూర్తి, పంగ శ్రీరాములు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నల్గొండలో నెగ్గిన అవిశ్వాసం.. చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నల్గొండ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. 48 మంది కౌన్సిలర్లలో 41మంది కాంగ్రెస్ కు అనుకూలంగా ఓటు వేశారు. బీఆర్ఎస్కు అనుకూలంగా ఐదుగురు నిలబడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ వేటుకు గురైన 8వ వార్డు కౌన్సిలర్ న్యూట్రల్గా ఉన్నారు. ఓటింగ్కు ఒక సభ్యుడు గైర్హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీకి ఇది ఎదురుదెబ్బే అని చెప్పవచ్చు. 2020లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి సరైన మెజారిటీ రాకపోవడంతో.. ఎక్స్ ఆఫీషియో ఓట్లతో మందడి సైదిరెడ్డి చైర్మన్గా ఎన్నికయ్యారు. తాజాగా అవిశ్వాసం నెగ్గటంతో 33వ వార్డు బుర్రి శ్రీనివాస్ రెడ్డి చైర్మన్గా ఎన్నికయ్యే అవకాశం ఉందని సమాచారం. తాత్కాలిక చైర్మన్గా ప్రస్తుత వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్ కొనసాగనున్నారు. ఇక గులాబీ గెలిచిన పలుచోట్ల మున్సిపల్ చైర్మన్లపై అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. కారు పార్టీ తిరుగుబాటు కౌన్సిలర్లు సహా కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ నేతలు సైతం చైర్మన్లను గద్దె దింపేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో చైర్మన్లకు పదవీగండం తప్పేలా లేదు. ఉమ్మడి పాలమూరు జిల్లా మున్సిపాలిటీలో అవిశ్వాస సెగలు రాజుకున్నాయి. మహబుబ్ నగర్, జడ్చర్ల, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, మున్సిపల్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అందుకోసం ఆ పార్టీ నేతలు సైతం రహస్య మంతనాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్లోకి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. 49 మంది కౌన్సిలర్లతో మహబూబ్నగర్ మున్సిపల్ పాలక వర్గం కొలువు దీరింది. బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ నర్సింహ్ములుపై సొంత పార్టీ కౌన్సిలర్లే అవిశ్వాస తీర్మానానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీతో పాటు మొత్తం 32మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్కు తీర్మానాన్ని అందజేశారు. జడ్చర్లలో అవిశ్వాస తీర్మానాన్ని తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ నేతలు వ్యూహాలు వేస్తున్నారు. అవిశ్వాసం కాకుండా రాజీనామా చేయించి కొత్తవారిని ఎన్నుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంట్లో బీఆర్ఎస్ నేతలు రహస్య మంతనాలు నిర్వహిస్తున్నారు. జడ్చర్ల మున్సిపల్ ఛైర్పర్సన్ భర్త దోరపల్లి రవీందర్పై కౌన్సలర్లు గుర్రుగా ఉన్నట్టు సమాచారం. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి గెలువు తర్వాత మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ కన్ను పడింది. కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యంను మార్చేందుకు కౌన్సిలర్లు సిద్ధమయ్యారు. మొత్తం 22 మంది కౌన్సిలర్లలో 6గురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ గూటికి చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. నాగర్ కర్నూల్లో మొత్తం 24మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 7గరు హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వైఎస్సార్సీపీ ఫిర్యాదు



అమరావతి: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వైఎస్సార్సీపీ అధిష్టానం సీరియస్ అయ్యింది. పార్టీ ఫిరాయించిన నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలను అనర్హులుగా చేయాలని అసెంబ్లీ స్పీకర్కు, మండలి చైర్మన్కు ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, ఆనం రాంనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్రెడ్డి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, సీ రామచంద్రయ్యపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు చేసింది. పార్టీ తరవున మండలి కార్యదర్శికి ఎమ్మెల్సీలు మేరుగు మురళి, లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు.

## లోక్ సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు

- నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంపై బీఆర్ఎస్ సన్నాహక సమావేశం
- గట్టిగా పోరాడితేనే విజయం సాధించగలమన్న కేటీఆర్
- ఎన్నికల్లో గెలవడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చిందని మండిపాటు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో త్రిముఖ పోరు ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గట్టిగా పోరాడితేనే విజయం సాధించగలమని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదని... 420 హామీలని ఎద్దేవా చేశారు. హామీలను నెరవేర్చలేక... అప్పులు, శ్వేతపత్రాలు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేసిందని చెప్పారు. ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డగోలు హామీలు ఇచ్చారని దుయ్యబట్టారు. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంపై ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

# నెలాఖరుకు... రేషన్ కార్డుల అర్హుల జాబితా

శివరాత్రి నుంచి కొత్త రేషన్ కార్డుదారులకు రేషన్ పంపిణీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో దాదావు 20 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. వీటన్నింటిపై ఎంక్వైరీ పూర్తి చేసి.. రేషన్ కార్డుల అర్హుల జాబితాను ఈ నెలాఖరుకల్లా విడుదల చేసే ఛాన్స్ ఉంది. శివరాత్రి (మార్చి 8) నాటికి కొత్త రేషన్ కార్డు దారులకు రేషన్ను పంపిణీ చేసే యోచనలో రాష్ట్ర సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక దరఖాస్తులు సమర్పించలేని వాళ్లు.. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శికి లేదా మండల పరిషత్ కార్యాలయంలో అప్లికేషన్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు అంటూ ఏదీ లేదని.. ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన వెల్లడించడం గమనార్హం. తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించింది. ఎన్నికల వేళ ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 5 గ్యారెంటీలకు దరఖాస్తులను తీసుకున్నారు. దీనిలో యువ వికాసం గ్యారంటీకి మాత్రం అప్లికేషన్లను తీసుకోలేదు. మొత్తం 5 గ్యారంటీలకు దాదావు 1.25 కోట్ల మంది అప్లై చేశారు. వీటితో పాటు చాలామంది రేషన్ కార్డులు లేని వాళ్లు కొత్త రేషన్ కార్డుల కోసం అప్లికేషన్లను సమర్పించారు. మొత్తం 1.25 కోట్ల ప్రజాపాలన అప్లికేషన్లలో అభయ హస్తం ఐదు గ్యారంటీల అప్లికేషన్లు 1.05 కోట్లు ఉన్నాయి. రేషను కార్డు, ధరణి తదిత రాల కోసం మరో 19.92 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ప్రజాపాలన దరఖాస్తుల లాస్ట్ డేట్ అయిన జనవరి 6న మొత్తం 16.90 లక్షల దరఖాస్తులు రాగా, వాటిలో ఐదు గ్యారంటీల అప్లికేషన్లు 12.53 లక్షలు ఉన్నాయి. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. తెలంగాణలో రేషన్ కార్డులు మంజూరు చేసి చాలా ఏళ్లు కావస్తుండటంతో పెళ్లిళ్లు చేసుకొని కుటుంబాలుగా ఏర్పడిన వారు రేషన్ కార్డుల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డ్ ఎంత ఉపయోగకరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే కచ్చితంగా రేషన్ కార్డ్ ఉండాల్సిందే. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డ్ ఉన్న వారికే సంక్షేమ పథకాలు అందుతాయంటూ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అందుకే పేద ప్రజలు ప్రతీ ఒక్కరూ కచ్చితంగా రేషన్ కార్డ్ ఉండాలని కోరుకుంటారు. అందుకోసం అందరూ దరఖాస్తు చేసుకుంటారు. ఆరోగ్య శ్రీ వంటి పథకాలకు కూడా రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటున్నారు.



## హరీష్‌రావు, కేటీఆర్‌కు ఈర్ష్య పీక్ స్టేజ్

సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేష్ ఘాటు సెటైర్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేష్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 రోజుల పూర్తన నేపథ్యంలో పాలనపై తన అభిప్రాయాలను వెల్లడించారు. అన్ని రాష్ట్రాలు మెచ్చుకునే విధంగా పాలన జరుగుతోందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు ప్రజాపథం వైపునకు దూసుకుపోతున్నారని కితాబిచ్చారు. బీఆర్ఎస్ నేతలపై బండ్ల గణేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీమంత్రులు హరీష్ రావు, కేటీఆర్ కు ఈర్ష్య పీక్ స్టేజ్ కు చేరుకుందని విమర్శించారు. 100 రోజుల తర్వాత పప్పులు ఉడకడం కాదు బిర్యానీ కూడా ఉడుకుతుందని.. హరీష్ రావు అంటూ సెటైర్ వేశారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం చేశారని అంటూ నిలదీశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలపై కేంద్రంతో కొట్లాడారా? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాటం చేస్తున్నారని బండ్ల గణేష్ అన్నారు. పాలనలో పారదర్శకత కోసం అవినీతి అధికారులను పక్కకు తప్పిస్తున్నారని తెలిపారు. నిజాయితీ అధికారులకు కీలక బాధ్యతలను అప్పగించి పరిపాలన చేస్తున్నారంటూ సీఎం రేవంత్ను ప్రశంసించారు. పార్లమెంటు ఎన్నికలపై బండ్ల గణేష్ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవదని స్పష్టం చేశారు. గతంలో రాష్ట్రపతి వస్తే స్వాగతం పలకడానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వెళ్లలేదని బండ్ల గణేష్ గుర్తు చేశారు.



## ఆర్టీసి ఉద్యోగులకు నైట్ హాల్టు అలవెన్స్‌లు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆర్టీసి ఉద్యోగులకు నైట్ హాల్టు అలవెన్సులు జీతముతో పాటు కలిపి చెల్లించేందుకు ప్రభుత్వం నుంచి అంగీకారం కుదిరినట్టు ..ఆర్టీసి ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి.భానుమూర్తి సంయుక్త ప్రకటనలో తెలిపారు. పిటిడి(ఆర్టీసి)ఉద్యోగులకు ప్రధానంగా నైట్ హాల్టు అలవెన్సులు 2022 సెప్టెంబర్ నుండి కలవని విషయంపై చర్చించగా ఈ నెలలో సాఫ్ట్ వేర్ డెవలప్ చేసి ఫిబ్రవరి 1 వ తేది జీతములో నైట్-ఔట్ అలవెన్సులు చెల్లించాలని జిఓ నెంః 114 లో ట్రావిలింగు అలవెన్సులో ఉన్న ప్రకారం ప్రతి నైట్ ఔట్ డ్యూటీచేసే ఉద్యోగికి కలిసేలా చూడాలని ఇ.యు రాష్ట్రకమిటి తరువున విజ్ఞప్తి చేయగా తప్పకుండా కలిసే విదంగా కృషి చేస్తామని ఇడి(ఏ) కె.బ్రహ్మానందరెడ్డి గారు హామి ఇచ్చారని ఇ.యు రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్రప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఇ.యు రాష్ట్రకమిటి తరువున హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మిగిలిన అలవెన్సు లన్ని అరియర్సుపాటు ఉద్యోగులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా అన్ని అల్లావెన్సెస్ ను యిప్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

- రెండు, మూడు రోజుల్లో బడ్జెట్ విడుదలకు చర్యలు
- ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ
- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణకు అవసరమైన బడ్జెట్ రెండు, మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని సూచించినట్లు వివరించారు.

జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్, 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535 జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో గడువు తేదీ 6 జనవరి, 2024 నాటికి జర్నలిస్టుల నుండి 10,017 దరఖాస్తులు అందాయని తెలిపారు. జీవోలోని నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి 7,651 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా ఉన్న 766 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు వారికి మరో అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందని వెల్లడించారు.

వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు.

గడువు తేదీ ముగుస్తున్న నేపథ్యంలో జనవరి 5 ,6 తేదీల్లోనే దాదావు 1,626 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోగా, 1600 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ప్రాథమిక ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఇట్లనే ఉంటది

- ఇంకా మొద్దు నిద్ర వదలని వైద్య ఆరోగ్యశాఖ
- డెలివరీ అయిన పేషెంట్‌ను గంటల తరబడి నిలబెట్టి ఇబ్బంది పెట్టిన సంగారెడ్డి వైద్యులు
- పట్టించుకోని సంగారెడ్డి సూపరింటెండెంట్
- నాలుగు వాహనాలు ఉన్నా కదలని వన్ 102 సిబ్బంది
- వాహనాన్ని రమ్మంటే కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేసావని ప్రశ్నించిన అంబులెన్స్ డ్రైవర్
- మాజీ మంత్రి హరీష్ రావు కింద పనిచేస్తున్నట్లు ఫీలవుతున్నారు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలోనే ఘటన దురదృష్టకరం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు మొత్తం నిద్ర వదలలేదు. గత ప్రభుత్వంలోనే ఉన్నట్లు భ్రమలు పడుతూ ఆసుపత్రికి వచ్చిన వారి పేషెంట్ కుటుంబ సభ్యులను మానసికంగా హింసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి పరిపాలన వ్యవస్థలో మార్పులతో దూసుకెళ్తున్న తరుణంలో సంగారెడ్డి లో మాత్రం ఇంకా కేసీఆర్ ప్రభుత్వమే ఉన్నట్లు ఫీలవుతున్నారు. సంగారెడ్డి జిల్లా ఆస్పత్రిలో మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం రామోజీ పల్లి గ్రామానికి చెందిన విద్య రాకేష్ భార్య శృతిలయ మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో డెలివరీ కోసం జాయిన్ అయింది. ఏడో తేదీ తెల్లవారుజామున పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే శృతిలయ ను డిశ్చార్జ్ చేయడానికి సోమవారం టైం ఇచ్చిన అధికారులు మధ్యాహ్నం 3 గంటలకు డిశ్చార్జ్ చేశారు. అయితే సాధారణంగా డెలివరీ అయినా తర్వాత తల్లి బిడ్డలను వారి స్వగ్రామం ఇంటి వద్ద వదిలి పెట్టాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ ది. మూడు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అంబులెన్స్ లు అందుబాటులో ఉండి డ్రైవర్లు రాకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కొందరు పేషెంట్లు ఆటోలు బస్సుల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పేషెంట్లను వదిలిపెట్టే వాహనాలు జిల్లా ఆసుపత్రిలో ఉంచుతారు. అయితే జిల్లా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల 102 సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పైగా 102 అంబులెన్స్ డ్రైవర్ డెలివరీ అయిన కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌కి ఎందుకు ఓటు వేశారు ఇలానే ఉంటుందని ప్రశ్నించడం వారి అహంకారానికి నిదర్శనంగా నిలిచింది. సంగారెడ్డి జిల్లా వైద్యశాఖ అధికారులు తాము ఇంకా మాజీ మంత్రి హరీష్ రావు కింద పనిచేస్తున్న మన ఫీలింగ్ లో ఉన్నట్లు ఫీలవుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలోని ఈ విధంగా పేషెంట్లకు అవమానం దురదృష్టకరం. పరిపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పరుగులు పెడుతుంటే డెలివరీ అయిన పేషంట్లను కించపరుస్తూ వ్యవహరించడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాక తప్పదు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా కొనసాగుతున్న సేవలను విషయంలో బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
మంగళవారం
9 జనవరి 2024




## నౌకల హైజాకింగ్‌ను అడ్డుకునేలా

# భారత్ ఆపరేషన్

## నిమిషానికి 100 రౌండ్ల మందుగుండు పేల్చగల సామర్థ్యం

**అరేబియా సముద్రంలో లైబీరియన్ వాణిజ్యనౌక హైజాక్ అయిన ఘటనలో భారత నౌకాదళ కమాండర్లు చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది.అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న లైబీరియా దేశపు నౌకను శుక్రవారం కొందరు కిడ్నాపర్లు హైజాక్ చేయగా, భారత నౌకాదళం ఒక ఆపరేషన్‌ను చేపట్టి దాన్ని విడిపించింది.హైజాక్ సమయంలో ఎంవీ లీలా నార్‌ఫోక్ అనే ఈ నౌకలో 21 మంది సిబ్బంది ఉండగా వారిలో 15 మంది భారతీయులు.ఆ ఆపరేషన్‌లో కిడ్నాపర్లు తప్పించుకున్నప్పటికీ, వారి కోసం అన్వేషిస్తున్నారు. అయితే, భారత నౌకదళం చేపట్టిన ఆపరేషన్ గురించి చర్చ మాత్రం పెద్ద ఎత్తున జరుగుతోంది.భారత నౌకాదళం చేపట్టిన ఆపరేషన్‌తో అరేబియా సముద్ర మార్గంలో భారత్ ఎంతటి వ్యూహాత్మక పాత్ర వహిస్తుందో తొలిసారిగా ప్రపంచానికి అర్థమైంది. అంతేకాకుండా, భారత్ తన సామర్థ్యాన్ని స్వయంగా నిరూపించుకున్నట్లయింది.అరేబియా సముద్రంలో ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా సరే, ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సన్నద్ధంగా ఉందన్నది స్పష్టమైంది. ఎదుర్కోవడంలో అమెరికా పూర్తిగా నిమగ్నమై ఉంది. అదే సమయాన అరేబియా సముద్రంలో భారత నౌకాదళ వ్యూహాత్మక పాత్ర అంతకంతకూ పెరుగుతోంది.**

**దేశ రక్షణ వ్యవస్థపై కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మన దేశం వైపు కన్నెత్తి చూసే ప్రత్యర్థులకు సవాల్ విసిరేలా.. ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించేలా.. త్రివిధ దళాలను ఎప్పుడూ లేనంతగా బలోపేతం చేస్తోంది. భారీగా నిధులను కేటాయిస్తూ అత్యాధునిక శక్తివంతమైన అస్త్రాలను సమకూర్చుతోంది. ఈ క్రమంలోనే ఇండియన్ నేవీ కి మరో పవర్ ఫుల్ వెపన్ అందజేసింది. సముద్ర దొంగల ఆట కట్టించేందుకు.. ఉగ్రవాదుల అంతు చూసేందుకు.. ఇజ్రాయెల్ తరహాలో కొత్త రకం గన్‌లను అప్పగించింది. అవే.. స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్..! సింపుల్‌గా SRGC అని పిలుస్తారు.**

INS విశాఖపట్నం యుద్ధనౌకకు ఇప్పుడు స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్(SRCG)లను అమర్చారు. ఈ SRCG మెరుగైన కచ్చితత్వంతో చిన్న లక్ష్యాలను సైతం గుర్తించగలదు. ఈ నవంబరులో భారత నౌకా దళం INS విశాఖపట్నం యుద్ధనౌకను ప్రారంభించింది. ఇది భారత నౌకాదళానికి ప్రపంచ స్థాయి రక్షణ సామర్థ్యాలను అందజేసింది. అంత శక్తివంతంగా దీనిని రూపొందించారు. బిల్ట్ ఇన్ స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్ (SRCG)తో వచ్చిన మొదటి తరం వార్ షిప్‌లలో INS విశాఖపట్నం ఒకటి. సముద్రపు దొంగలు, ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకోవడానికి SRCG సిస్టమ్‌ను ఇండియన్ నేవీ అభివృద్ధి చేసింది. ఎల్బిట్ అనే ఇజ్రాయెల్ కంపెనీతో ట్రాన్స్‌ఫర్-ఆఫ్-టెక్నాలజీ ఒప్పందం ప్రకారం ఈ అత్యాధునిక గన్‌లను రూపొందించారు. ఈ జూన్‌లో తిరుచిరాపల్లి లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ.. ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్స్‌కు SRCG సిస్టమ్స్‌ను అప్పగించింది. మొదటి బ్యాచ్‌లో మొత్తం 25 సిస్టమ్స్‌ను అందజేసింది.

సముద్ర జలాల్లో సముద్ర దొంగలతో పాటు ఉగ్రవాద గ్రూపుల నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో భాత నౌకాదళం కూడా ఆందోళన చెందుతోంది. ఈ క్రమంలోనే అత్యాధునిక ఆయుధాలను వినియోగిస్తోంది.

గత రెండు దశాబ్దాలలో, దాదాపు అన్ని ప్రధాన దేశాల నావికా దళాలు పెద్ద సంఖ్యలో రిమోట్ వెపన్ సిస్టమ్స్‌ను ప్రవేశపెడుతున్నాయి. 2003లో %ఖూ% నేవీ 'టైఫూన్' RWS వేరియంట్‌ను ఏర్పాటు చేసింది. యుద్ధనౌకలపై మోహరించేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన రాఫెల్ సంస్థ దీన్ని రూపొందించింది. టైఫూన్ సిస్టమ్.. 7.62 mm నుంచి 12.7 mm 20 mm 25 mm 30 mmవంటి క్యాలిబర్స్ రేంజ్ కలిగిన వివిధ గన్స్‌ను ఉపయోగించగలదు.

2000లో అల్-ఖైదా USS కోల్ యుద్ధ నౌకపై ఆత్మాహుతి దాడి చేయడంతో, అమెరికా నేవీ సరికొత్త వెపన్స్ వాడకంపై నిర్ణయం తీసుకుంది. 2000 అక్టోబర్‌లో, %ఖూా% కోల్ అనే అధునాతన మిసైల్ డిస్ట్రాయర్ ఇంధనం నింపుకోవడానికి యెమెన్‌లోని అడెన్ తీరానికి వెళ్లింది. దీంట్లో ఇంధనం నింపుతున్న సమయంలో ఉగ్రవాదులు %ఖూా% కోల్‌తో పాటు ఒక చిన్న పడవను పేల్చారు. ఈ పేలుడు కారణంగా కోల్ నౌకలోని వాటర్‌లైన్ సమీపంలో 40 అడుగుల వెడల్పుతో రంధ్రం ఏర్పడి 17 మంది అమెరికన్ నావికులు చనిపోయారు. ధ్వంసమైన యుద్ధనౌకలో టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులు ఉన్నప్పటికీ, పేలుడు పదార్థాలతో నిండిన పడవపై దాడి చేసే సామర్థ్యం దానికి లేదు. పెద్ద యుద్ధనౌకలకు చిన్న పడవలతో ఎదురయ్యే ముప్పును కూడా ఈ సంఘటన హైలైట్ చేసింది. అందుకే అలాంటి ముప్పు రాకుండ.. మన నౌకా దళంలో శక్తివంతమైన ఆయుధాలను వాడుతోంది.

### అరేబియా సముద్రం ఎందుకంత కీలకం?

అరేబియా సముద్రం హిందూ మహాసముద్రానికి వాయువ్య భాగాన ఉంది. ఎర్రసముద్రాన్ని కలుపుతూ గల్ఫ్ ఆఫ్ ఒమన్ చేరుకునేందుకు ఇది మార్గం. పశ్చిమాన అరేబియన్ ద్వీపకల్పం, తూర్పున భారత ఉపఖండం సరిహద్దులుగా ఉన్న అరేబియా సముద్ర తీరాన, యెమెన్, ఒమన్, పాకిస్తాన్, ఇరాన్, భారత్, మాల్దీవులు ఉన్నాయి.

ఎక్కువ సంఖ్యలో నౌకాశ్రయాలు, పోర్టులను కలుపుతూ విస్తరించిన ఉన్న అరేబియా సముద్రం వాణిజ్యపరంగా కీలకమైన సముద్రమార్గం. అంతర్జాతీయ వ్యాపారాలకు ముఖ్యమైన రవాణామార్గంగా మారింది. కేవలం రవాణా మార్గమే కాక, సహజ చమురు, వాయు నిక్షేపాలు కూడా విస్తారంగా ఉన్నాయి.ఇరాన్, ఇండియా, అమెరికా దేశాలకు చెందిన నౌకాదళాలకు ఈ మార్గాన ఎక్కువ సంఖ్యలో బేస్‌లు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తుంటాయి.దేశ భద్రత, స్థిరత్వం, వాణిజ్య కార్యకాపాల దృష్ట్యా భారత్‌కు అరేబియా సముద్ర ప్రాంతం ఎంతో ముఖ్యమైనది.అరేబియా సముద్రంలో ఎలాంటి ఉద్రిక్తతలు లేకపోతేనే ప్రపంచ దేశాలకు వాణిజ్య పరంగా ఇబ్బందులు ఎదురుకావు. అరేబియా సముద్రంలో స్థిరత్వం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది.

ఎందుకంటే, ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాల్లోని కార్మికరంగం, ఉత్పాదక పరిశ్రమలు, ఆసియా దేశాలు, సహజ వనరులు సమృద్ధిగా ఉన్న దేశాల వాణిజ్య కార్యకాలాపాలు నిరంతరాయంగా జరగాలంటే అరేబియా సముద్ర రవాణా మార్గంలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకూడదు.



### చైనా ఆధిపత్యం..

హిందూ మహాసముద్ర తీరాన ఉన్న దేశాలకు ఇటీవలి కాలంలో చైనా కీలక భాగస్వామిగా మారింది.చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్, ది మారిటైమ్ సిల్క్ రోడ్ ప్రాజెక్టులతో ఆయా దేశాల మధ్య ఆర్థిక, సైనిక అంశాల పరంగా పస్పర సహకారం అందించుకునేందుకు వేదికగా మారాయి.ఆ దేశాల్లో చైనాకు ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతున్న కారణంగా భారత్ మరింత దృష్టి సారించాల్సిన పరిస్థితి నెలకొంది.

2017లో జిబౌతిలో తొలి మిలటరీ బేస్‌ను ఏర్పాటుచేసింది చైనా. ఇప్పటికే అక్కడ ఫ్రాన్స్, జపాన్, అమెరికా దేశాలు మిలటరీ బేస్‌లు ఏర్పాటుచేసుకున్నాయి.జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ చైనీస్ స్టడీస్ విభగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అరవింద్ యెల్లేరి దీనిపై స్పందించారు.

"చాలాసార్లు చైనా వాణిజ్య నౌకలను దాడుల నుంచి భారత్ ంది. భారత నౌకదళానికి తమదైన సామర్థ్యం, నైపుణ్యాలు ఉన్నాయని ఒప్పుకుని తీరాలి. అంతేకాకుండా, అరేబియా సముద్రంలో భారత నౌకాదళాన్ని సవాల్ చేయడం అంత సులభం కాదు" అన్నారు.

### భారత్ ఎలాంటి సందేశమిచ్చింది?

అరవింద్ యెల్లేరి దీని గురించి మాట్లాడుతూ, "ఈ ఆపరేషన్ జ్యపరంగా భారత్‌కు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే, అరేబియా సముద్రం గుండా వాణిజ్య నౌకలు అటు మధ్యధరా సముద్రం వైపు, సూయజ్ కాలువవైపు ప్రయాణం చేస్తాయి. సూయజ్ కెనాల్ ప్రపంచ దేశాలకు ఎంతటి కీలకమైన మార్గమో ప్రత్యేకంగా చెప్పాల్సినపనిలేదు. ఈ మార్గం గుండా యూరోపియన్ దేశాలకు, అమెరికాకు వాణిజ్యపరమైన రవాణా జరుగుతుంది." అని వివరించారు.

ఈమధ్య కాలంలో హిందూ మహా సముద్రం, అరేబియా సముద్ర సరిహద్దున ఉన్న చిన్న చిన్న దేశాలన్ని చైనాకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ, అటువైపే మొగ్గుచూపుతున్నాయి.

భారత్ ఆ దేశాలకు స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు అయిందని విశ్లేషకులు అంటున్నారు."భారత్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని భావిస్తూ, చైనావైపు మొగ్గుచూపుతున్న దేశాలకు భారత్ సామర్థ్యం గురించి చెప్పకనే, ఓ సందేశాన్ని ఇచ్చినట్లే" అన్నారు అరవింద్ .

"భారత నౌకాదళ కమాండోలు చేపట్టిన ఈ ఆపరేషన్‌తో భారత్‌పై ఎవరేమనుకున్నా సరే, సముద్రమార్గాల నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థలను భారత్ ఎంత సమర్థవంతంగా నిర్వర్తిస్తుందో సందేశం ఇచ్చాం. సహాయం కోరినప్పుడు చైనా వెనక్కి తగ్గితే, భారత్ మాత్రం వెంటనే స్పందిస్తుంది అన్న సందేశం మరొక్కసారి ప్రపంచదేశాలకు ెలిసింది" అని అరవింద్ వెల్లడించారు.

### తిరుగులేని శక్తిగా భారత నౌకాదళం

గడిచిన పదేళ్లలో భారత నౌకాదళాన్ని బలోపేతం చేసే దిశగా కార్యాచరణ అమలుచేస్తూ వస్తున్నారు. ఆ ఫలితం ఇప్పుడు కనిపించందని విశ్లేషకులు అంటున్నారు.

"అరేబియా సముద్రంలోని సోమాలియా తీరంలో భారత నౌకాదళం చేపట్టిన ఆపరేషన్ భారత నౌకాదళ సమర్థతకు సాక్ష్యం" అన్నారు సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ డైరెక్టర్, ప్రముఖ స్ట్రాటజిక్ ఎక్స్‌పర్ట్ సి.ఉదయ్ భాస్కర్. "భారత నౌకా దళంపై భారీ పెట్టుబడులు పెట్టారు. ఇలాంటప్పుడు కాకపోతే, ఇంకెప్పుడు భారత నౌకాదళ సామర్థ్యాన్ని చూపే వీలు కలుగుతుంది?" అని ఉదయ్ భాస్కర్ వివరించారు.



### SRCG అంటే ఏంటి?



SRCG రిమోట్ వెపన్ సిస్టమ్ (RWS) కేటగిరీకి చెందిన వెపన్ అని నిపుణులు చెబుతున్నారు. సముద్ర భద్రత విషయంలో రిమోట్ వెపన్ సిస్టమ్ అనేది, రిమోట్ కంట్రోల్ ద్వారా కాల్చే తుపాకీ కంటే మెరుగైనది. శక్తివంతమైనది. SRCG కంప్యూటరైజ్డ్ టార్గెటింగ్ సిస్టమ్, ఓడ రోల్, పిచ్‌లను సమన్వయం చేసుకోగలదు. అంటే ఓడ కదలికలు గుర్తిస్తూ.. వేగాన్ని అంచనా వేయ గలదు. అంతేకాదు అత్యంత ఖచ్చితత్వంతో లోపాలను తగ్గించడానికి దాని ఎలివేషన్, ట్రావర్స్ సెట్టింగ్స్‌ను మార్చుకోగలదు. మాన్యువల్‌గా ఆపరేట్ చేసే ఆయుధాను.. కదిలే ఓడలో నిమిషాల వ్యవధిలో సర్దుబాటు చేసి వినియోగించడం కుదరదు. కానీ ఇది అలాకాదు. ఫుల్లీ ఆటోమేటెడ్ గన్..! ఏదైనా శత్రు నౌక కనిపిస్తే.. నిమిషాల్లోనే వాటిని టార్గెట్ చేసి ఫినిష్ చేయగలదు. ఈ రిమోట్ వెపన్ సిస్టమ్స్‌ను ఫాస్ట్ ఫైరింగ్ రేట్‌ల కోసం కాకుండా.. అధిక కచ్చితత్వాన్ని కలిగి ఉండేలా రూపొందించారు. అందువల్ల SRCG వంటి సిస్టమ్స్.. AK-630 గన్స్ మాదిరిగా కాకుండా ప్రతి నిమిషానికి కొన్ని వందల రౌండ్ల మందుగుండు సామగ్రిని పేల్చగలవు.

AK-630 అనేది ఒక పెద్ద తుపాకీ. ఇది నిమిషానికి 5,000 రౌండ్లు ఫైరింగ్ చేయగలదు. ఇది తన వైపు దూసుకువస్తున్న యాంటీ షిప్ మిసైల్స్‌ను సైతం షూట్ చేయగలదు. ఇది అంత పవర్ ఫుల్ అన్నమాట. SRCG సిస్టమ్‌లో 12.7 mm గన్, ఆప్టానిక్ కెమెరా, లేజర్ రేంజ్ ఫైండర్ ఉంటాయి. దీని సెన్సార్‌ల ద్వారా ఏదైనా వాతావరణంలో లేదా రాత్రి సమయంలో లక్ష్యాలను సులభంగా గుర్తించి, ట్రాక్ చేయవచ్చు. సముద్రపు దొంగలు, ఉగ్రవాదులు ఎక్కువగా ఉపయోగించే చిన్న, వేగంగా కదిలే పడవలపై కాల్పులు జరపడానికి %ా=జ+%లను రూపొందించినట్లు నిపుణులు చెబుతున్నారు.

సముద్రపు దొంగలు, ఉగ్రవాదులను ఎదుర్కోవడంలో SRCG సిస్టమ్ ప్రధాన పాత్ర పోషించిందని నివేదికలు చెబుతున్నాయి. పైరేట్స్ కూడా భారీ మెషిన్ గన్లు, రాకెట్-ప్రొపెల్డ్ గ్రెనేడ్లు వంటి ఆయుధాలు సంపాదించినట్లు చాలా సందర్భాల్లో తెలిసింది. అందువల్ల సముద్రపు దొంగలు లేదా స్మగ్లర్లను ఆపడానికి, వార్నింగ్ షాట్స్ కాల్చడానికి.. 76mmమెయిన్ గన్ లేదా ఫాస్ట్ ఫైరింగ్ AK-630 గన్స్ వంటి మాన్యువల్ మెషిన్ గన్స్ అన-ువైనవి కావు. కానీ కంప్యూటరైజ్డ్ టార్గెట్స్ ఉండే SRCGలు వార్నింగ్ షాట్స్ ఫైర్ చేయడానికి, హై వాల్యూ టార్గెట్స్‌ను ఛేధించడానికి అనుకూలమైని. SRCGలోని ఆప్టానిక్ సెన్సార్లు, అనేక కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న లక్ష్యాలను కూడా గుర్తించగలవు



### సముద్రపు దొంగల ముప్పు..

గత నెలలో అరేబియా సముద్రంలో సముద్రపు దొంగల దాడికి గురైన మాల్టా నౌకను భారత నౌకాదళం రక్షించింది.డిసెంబర్ 23వ తేదీన ఎంవీ కెమ్ ఫ్లుటో అనే పేరుగల లైబీరియా దేశానికి చెందిన వాణిజ్య నౌకపై డ్రోన్ దాడి జరిగింది. మంగుళూరుకు వస్తోన్న ఆ నౌకలో 22 మంది సిబ్బంది ఉండగా వారిలో 21 మంది భారతీయులు.ఈ దాడి తర్వాత ఎర్రసముద్రంలో గాబన్ దేశానికి చెందిన ఎంవీ సాయిబాబా ఆయిల్ ట్యాంకర్‌పై కూడా డ్రోన్ దాడి జరిగింది. ఆ సమయంలో అందులో 25 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు.ఈ ఘటనలన్ని ఇండియా ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని భారత నౌకాదళం కూడా వెల్లడించింది.ఈ కారణంగా దాడులను తిప్పికొట్టడం, దీటుగా దాడులకు సన్నద్ధం కావడం భారత్‌కు అనివార్యంగా మారింది. ఇప్పటికే ఐదు యుద్ధ నౌకలను అరేబియా సముద్రంలో మోహరించింది భారత్. అంతేకాక, సముద్ర మార్గంపై గస్తీ నిర్వహించేందుకు విమానాలు, డ్రోన్‌తో నిఘా పెంచింది.దాడులు చేస్తే, సహించే పరిస్థితుల్లో తాము లేమని భారత్ తన చర్యలతో చెప్పకనే చెప్పింది. శుక్రవారం భారత నేవీ కమాండోలు నిర్వహించిన దాడులు అందుకు నిదర్శనం.



## హార్దిక్ తిరిగొచ్చినా రోహిత్తే కెప్టెన్.. ఇదేం ముంబయి కాదు మార్చడానికి!

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తిరిగి టీ20 జట్టులోకి రావడాన్ని టీమిండియా మాజీ క్రికెటర్లు స్వాగతిస్తున్నారు. జూన్లో టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో ఈ స్టార్ ప్లేయర్లు పొట్టి ఫార్మాట్లో అందుబాటులో ఉండటం భారత్ను మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయపడుతున్నారు. జనవరి 11 నుంచి స్వదేశంలో భారత్ మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టును బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. దాదాపు 14 నెలల తర్వాత రోహిత్, కోహ్లి తిరిగి టీమిండియా టీ20 జట్టులో చేరారు.మాజీ క్రికెటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. "టీ20 ప్రపంచకప్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మనే అని సంకేతాలు వచ్చేశాయి. హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్, బుమ్రా లేకపోవడంతో రోహిత్కు కెప్టెన్సీ వచ్చిందని భావించొద్దు. సహజంగానే రోహిత్ కెప్టెన్గా ఉంటాడు. రోహిత్ను కాదని హార్దిక్ పాండ్యను కెప్టెన్ చేయడం ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ విషయం. కానీ టీ20 ప్రపంచకప్లో భారత్కు రోహిత్ శర్మనే కెప్టెన్గా ఉంటాడు. దానికి తగ్గట్టుగానే అడుగులు మొదలయ్యాయి""వచ్చే ఐపీఎల్ సీజన్లో రోహిత్ శర్మ స్వేచ్ఛగా ఆడతాడు. వన్డే ప్రపంచకప్లో ఆడినట్టుగానే ఎటాకింగ్ గేమ్ ఆడతాడు. అయితే ప్రపంచకప్ ఓటమి గాయం రోహిత్కు ఇంకా తగ్గలేదు. ఆస్ట్రేలియాపై ఫైనల్లో గెలిచి ఉంటే పరిస్థితులు భిన్నంగా ఉండేవి. కెప్టెన్గా ప్రపంచకప్ సాధించాలని కసిగా ఉన్నాడు. టీ20 కప్పు అందుకోవాలని భావిస్తున్నాడు" అని శ్రీకాంత్ అన్నాడు.టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. " టీమిండియా టీ20లకు రోహిత్ కెప్టెన్గా తిరిగొచ్చాడు.

అతడు టీ20 ప్రపంచకప్లో కూడా సారథిగా ఉంటాడని భావిస్తున్నా. హార్దిక్ పాండ్య తిరిగొస్తే అతడికి కెప్టెన్సీ బాధ్యతలు ఇస్తారని అనుకోకండి. ఇది రాసిపెట్టుకోండి. అయితే ఏ విషయం గురించి అయినా నేను పెద్దగా హామీలు ఇవ్వను. కానీ రోహిత్ కెప్టెన్సీ గురించి అయితే పక్కాగా చెప్పగలను" అని పేర్కొన్నాడు.

# రోహిత్, కోహ్లి ఇన్.. గిల్, తిలక్ ఔట్!



## అఫ్గాన్తో తొలి టీ20 ఆడే భారత తుది జట్టు ఇదే!

సౌతాఫ్రికా పర్యటనను దిగ్విజయంగా ముగించిన టీమిండియా.. సొంతగడ్డపై మరో సిరీస్కు సిద్ధమవుతోంది. జనవరి 11 నుంచి అఫ్గానిస్థాన్తో జరగనున్న మూడు టీ20ల సిరీస్లో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా తలపడనుంది. ఈ ఏడాది జూన్లో టీ20 ప్రపంచకప్ 2024 జరగనున్న నేపథ్యంలో ఈ మూడు టీ20ల సిరీస్కు ప్రాధాన్యత నెలకొంది.
మెగా టోర్నీకి ముందు టీమిండియా ఆడే ఏకైక టీ20 సిరీస్ ఇదే కావడంతో ప్రత్యర్థి అఫ్గానిస్థాన్ అయినా సీరియస్నెస్ నెలకొంది. ప్రపంచకప్ నేపథ్యంలోనే 14 నెలలుగా పొట్టి ఫార్మాట్కు దూరంగా ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఈ సిరీస్తో రీఎంట్రి ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.
ఈ సిరీస్ బరిలోకి దిగే భారత జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆదివారమే ప్రకటించింది. సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్లకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వగా.. గాయాల బారిన పడిన సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రుతురాజ్ గైక్వాడ్, మహమ్మద్ షమీలు ఈ సిరీస్కు కూడా దూరమయ్యారు.మానసిక సమస్యలతో సౌతాఫ్రికా పర్యటన నుంచి బ్రేక్ తీసుకున్న ఇషాన్ కిషన్ సైతం దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో వెటరన్ వికెట్ కీపర్ సంజూ శాంసన్ చోటు దక్కించుకున్నాడు. కోహ్లి, రోహిత్ శర్మ రీఎంట్రి నేపథ్యంలో తుది జట్టు అంచనా ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. జనవరి 11న మొహాలీ వేదికగా జరిగే తొలి టీ20లో ఓపెనర్లుగా రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్తో పాటు తొలి బంతి నుంచే హిట్టింగ్ చేయగల సామర్థ్యం యశస్వీకి ఉండటంతో శుభ్మన్ గిల్కు బదులు అతన్ని ఓపెనర్గా ఆడించే అవకాశం ఉంది. ఫస్ట్ డౌన్లో విరాట్ కోహ్లి ఆడనుండగా.. నాలుగో స్థానంలో శుభ్మన్ గిల్తో పాటు తిలక్ వర్మ, శివమ్ దూబేల్లో ఒకరు ఆడే ఛాన్స్ ఉంది. ఆల్రౌండర్కు ప్రాధాన్యత ఇస్తే శివమ్ దూబే జట్టులోకి వస్తాడు.
గత కొన్నాళ్లుగా టీ20 జట్టులో వరుసగా అవకాశాలు అందుకుంటున్న తిలక్ వర్మను ఆడించాలనుకుంటే మాత్రం అతనే బరిలోకి దిగుతాడు. ఐదో స్థానంలో రింకూ సింగ్ ఆడటం ఖాయం కాగా.. వికెట్ కీపర్గా జితేశ్ శర్మ బరిలోకి దిగనున్నాడు. సంజూ శాంసన్ కంటే అతనికే తొలి ప్రాధాన్యత దక్కనుంది. స్పిన్ ఆల్రౌండర్ అక్షర్ పటేల్.. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగనున్నాడు.సౌతాఫ్రికా పర్యటనలో అక్షర్ పటేల్ విఫలమైనా.. కుల్దీప్ యాదవ్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు. పేసర్లుగా అర్ష్దీప్ సింగ్, ఆవేశ్ ఖాన్, ముఖేశ్ కుమార్లు బరిలోకి దిగనున్నారు.

### టీ20 సిరీస్.. హాట్స్టార్లో రాదు! ఎలా చూడాలంటే?



సౌతాఫ్రికా పర్యటనను విజయంతో ముగించిన టీమిండియా.. సొంతగడ్డపై మరో సిరీస్కు సన్నద్ధమైంది. జనవరి 11 నుంచి అఫ్గానిస్థాన్తో జరగనున్న మూడు టీ20ల సిరీస్లో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ ఏడాది జూన్లో అగ్రరాజ్యం అమెరికా వేదికగా ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీకి ముందు టీమిండియా ఆడనున్న ఏకైక పొట్టి సిరీస్ ఇదే కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.
ఈ సిరీస్ బరిలోకి దిగే భారత జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆదివారమే ప్రకటించింది. 16 మంది సభ్యులతో కూడిన వివరాలను వెల్లడించింది. ఊహించనట్లుగానే గత 14 నెలలుగా పొట్టి ఫార్మాట్కు దూరంగా ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లిలు ఈ సిరీస్తో రీఎంట్రి ఇవ్వనున్నారు. టీ20 ప్రపంచకప్ 2024 ప్రణాళికల్లో ఈ ఇద్దరూ ఆటగాళ్లు ఉన్నారని బీసీసీఐ ఈ ఎంపిక ద్వారా స్పష్టం చేసింది.కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్లకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వగా.. గాయాల బారిన పడిన సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రుతురాజ్ గైక్వాడ్, మహమ్మద్ షమీలు ఈ సిరీస్కు కూడా దూరమయ్యారు. మానసిక సమస్యలతో సౌతాఫ్రికా పర్యటన నుంచి బ్రేక్ తీసుకున్న ఇషాన్ కిషన్ ఈ సిరీస్కూ దూరంగా ఉన్నాడు.ఇక ఇండియా వర్సెస్ అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్లోని మూడు మ్యాచ్లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకే ప్రారంభం కానున్నాయి. జనవరి 11 మొహాలి వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుండగా.. జనవరి 14న ఇండోర్లో రెండో టీ20, జనవరి 17న బెంగళూరు వేదికగా మూడో టీ20 జరగనుంది.
ఈ సిరీస్ బ్రాడ్కాస్టింగ్ రైట్స్ వయోకామ్ సంస్థకు చెందిన స్పోర్ట్స్ 18 ఛానెల్కు ఉన్నాయి. స్పోర్ట్స్ 18 ఛానెల్లో ఈ మ్యాచ్లు జరగనుండగా.. జియో సినిమా ఓటీటీ ప్లాట్ఫామ్ వేదికగా ఫ్రీగా మ్యాచ్లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.

**భారత తుది జట్టు(అంచనా):**
రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్/ శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లి, శివమ్ దూబే/తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్ష్దీప్ సింగ్, ఆవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్.

**భారత జట్టు:** రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్.

**అఫ్గానిస్థాన్ జట్టు:** ఇబ్రహీమ్ జద్రాన్(కెప్టెన్), రషీద్ ఖాన్, గుర్బాజ్, హజాయ్, అలిఖిల్, రెహ్మత్ షా, మహమ్మద్ నబీ, జద్రాన్, జనత్, ఓమార్జాయ్, అష్రఫ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజలక్ ఫరూఖీ, మాలిక్, నవీన్ ఉల్ హక్, అహ్మద్, సలీమ్, అహ్మద్,నైబ్, రషీద్ ఖాన్

## కొత్త జంటకు షాకిచ్చిన ధోనీ.. కామెడీ టైమింగ్ సూపర్



టీమిండియా మాజీ కెప్టెన్, ప్రపంచకప్ విజేత మహేంద్ర సింగ్ ధోనీ బయట కార్యక్రమాల్లో చాలా తక్కువగా మాట్లాడుతుంటాడు. అయితే మాట్లాడిన కొన్ని సందర్భాల్లోనూ వాటి భావాలు లోతుగా ఉంటాయి. ఒత్తిడిని ఎదుర్కోవడానికి, ప్రతికూల పరిస్థితుల్లో సత్తాచాటడానికి ధోనీ చెప్పిన మాటలు ఎంతో మందికి ప్రేరణగా నిలిచాయి.అయితే స్ఫూర్తిని ఇచ్చే మాటలే కాకుండా కామెడీ టైమింగ్లోనూ ధోనీ ప్రత్యేకంగా నిలుస్తాడు. ముఖ్యంగా పెళ్లి విషయాల్లో ధోనీ చాలా సరదాగా మాట్లాడుతుంటాడు. భార్య స్థానాన్ని కొనియాడుతూనే వ్యంగ్యంగా పంచ్లు విసురుతుంటాడు. 'మన (భర్త) ప్రకారమే అన్నీ చేస్తున్నామనకుంటాం. కానీ, చేయించేది మాత్రం భార్యలే, కంట్రోల్ చేసేది వారే' అని గతంలో ధోనీ చెప్పిన మాటలు నెట్టింట్లో చక్కర్లు కొట్టాయి.
అయితే తాజాగా పెళ్లి గురించి ధోనీ మరోసారి సరదాగా మాట్లాడాడు. రిషభ్ పంత్ సోదరి సాక్షి పంత్ నిశ్చితార్థం వేడుకకు వెళ్లిన ధోనీ స్టేజ్పై మాట్లాడాడు. "వారిద్దరు చాలా సంతోషంగా ఉన్నారు. చాలా ఉత్సాహంగా ఉన్నారు. చాలా బాగా డ్యాన్స్ కూడా వేశారు. వారు చాలా బాగా కలిసిపోతారు. అయితే రాబోయే సవాలు సమయాల్లో వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. సవాలు అంటే కెరీర్ గురించి" అని ధోనీ చమత్కరించాడు. ధోనీ చెప్పిన మాటలతో అక్కడ ఉన్న అందరూ నవ్వేశారు.
కాగా, టీమిండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ సోదరి సాక్షి నిశ్చితార్థం శుక్రవారం ఘనంగా జరిగింది. గత తొమ్మిదేళ్లుగా ప్రేమలో ఉన్నఅంకిత్ చౌదరీతో సాక్షి పెళ్లి పీటలక్కెనుంది. తమ లవ్ స్టోరీలో మరో కొత్త ఛాప్టర్ మొదలైందని సాక్షి తన ఇన్స్టాగ్రామ్లో రాసుకొచ్చింది. సాక్షి, అంకిత్ లండన్లో నివసిస్తున్నారు. అమిటీ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసిన అంకిత్ లండన్కి వెళ్లి స్థిరపడ్డాడు. మరోవైపు పంత్ కూడా ఎంగేజ్మెంట్ ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నాడు. సోదరికి శుభాకాంక్షలు తెలిపాడు.
కాగా, హుక్కాను పీలుస్తూ ధోనీ ఇటీవల వార్తలకెక్కిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా క్రమశిక్షణతో హుందాగా ఉండే ధోనీ స్మోకింగ్ చేసే వీడియో బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే అది యాడ్ షూటింగ్లో భాగంగా ధోనీ చేశాడని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు అది ప్రైవేట్ పార్టీ వీడియో అంటున్నారు. 42 ఏళ్ల ధోనీ గతేడాది మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. వచ్చే ఐపీఎల్ సీజన్ కోసం మరో కొన్ని రోజుల్లో ధోనీ నెట్స్లో సాధన మొదలుపెట్టనున్నాడు.

## రియాన్ పరాగ్ విధ్వంసం.. 56 బంతుల్లో మెరుపు సెంచరీ



రాజస్థాన్ రాయల్స్ కీలక ప్లేయర్ రియాన్ పరాగ్ రంజీట్రోఫీలో అదరగొడుతున్నాడు. అస్సాం జట్టులో ఆడుతున్న 22 ఏళ్ల పరాగ్ ఛత్తీస్గఢ్పై 56 బంతుల్లోనే మెరుపు శతకం సాధించాడు. సెకండ్ ఇన్నింగ్స్లో కష్టాల్లో ఉన్న జట్టును ఒంటిచేత్తో ఆదుకున్నాడు. 87 బంతుల్లో 155 పరుగులు చేసి వెనుదిరిగాడు. 11 ఫోర్లు, 12 సిక్సర్లతో చెలరేగాడు.
ఎలైట్ గ్రూప్-బిలో భాగంగా అస్సాంతో జరుగుతున్న మ్యాచ్లో ఛత్తీస్గఢ్ విజయం దిశగా దూసుకెళ్లోంది. తొలి ఇన్నింగ్స్లో ఛత్తీస్గఢ్ 327 పరుగుల భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ అమన్దీప్ (116) శతకంతో కదం తొక్కాడు. శశాంక్ సింగ్ (82), అషుతోష్ సింగ్ (58) రాణించారు. అస్సాం బౌలర్లలో ముక్తర్, దత్తా, ఆకాశ్, రాహుల్ సింగ్, కునాల్ తలో రెండు వికెట్లు తీశారు.
అనంతరం తొలి ఇన్నింగ్స్లో అస్సాం 159 పరుగులకే ఆలౌటైంది. దెనిష్ దాస్ (52) టాప్ స్కోరర్గా నిలిచాడు. ఛత్తీస్గఢ్ బౌలర్లలో సౌరభ్ ఆరు వికెట్లతో సత్తాచాటాడు. అయితే 168 పరుగుల వెనుకంజలో ఉన్న అస్సాం ఫాలోయింగ్ ఆన్తో రెండో ఇన్నింగ్స్ ఆరంభించింది.రెండో ఇన్నింగ్స్లోనూ అస్సాం బ్యాటర్లు తడబడ్డారు. కానీ రియాన్ పరాగ్ అద్భుతంగా పోరాడాడు. ఆది నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థిపై పైచేయి సాధించాడు. రెండో ఇన్నింగ్స్లో అస్సాం 254 పరుగులు చేసిందంటే రియాన్ చలవే. రియాన్ స్కోరు 155 కాగా, అస్సాం జట్టులో రెండో అత్యధిక స్కోరు 39 మాత్రమే.అయితే తొలి ఇన్నింగ్స్ లోటుతో 87 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఛత్తీస్గఢ్ ముందు ఉంచింది. కాగా, లంచ్ విరామానికి ఛత్తీస్గఢ్ వికెట్ కోల్పోకుండా 52 పరుగులు చేసింది. విజయానికి మరో 35 పరుగుల దూరంలో ఉంది.


## టీమిండియాకు బిగ్ షాక్.. ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్కు ఆ స్టార్ పేసర్ దూరం!



సొంతగడ్డపై ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ పేసర్ మహమ్మద్ షమీ ఈ సిరీస్కు కూడా దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చీలమండ గాయంతో వన్డే ప్రపంచకప్ తర్వాత జట్టుకు దూరంగా ఉన్న షమీ.. సౌతాఫ్రికా పర్యటనకు కూడా వెళ్లలేదు.
ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్కైనా అతను అందుబాటులోకి వస్తాడని భావించిన ఫ్యాన్స్కు నిరాశే ఎదురైంది. చీలమండ గాయం నుంచి మహమ్మద్ షమీ పూర్తిగా కోలుకోలేదని తెలుస్తోంది. దాంతో ఇంగ్లండ్తో జరిగే తొలి రెండు టెస్టకు అతను దూరంగా ఉండనున్నాడని ఎన్సీఏ వర్గాలు పేర్కొన్నాయి.మహమ్మద్ షమీ ఇంకా బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించలేదని, అతను ఫిట్నెస్ టెస్ట్లో నెగ్గాల్సి ఉందని ఎన్సీఏ అధికారులు తెలిపారు.'మహమ్మద్ షమీ ఇంకా బౌలింగ్ చేయడం ప్రారంభించలేదు. ఎన్సీఏకు వెళ్లి ఫిట్నెస్ట్ టెస్ట్ క్లియర్ చేయాల్సి ఉంది. దాంతో అతను ఇంగ్లండ్తో తొలి టెస్టకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.'అని ఓ అధికారి అన్నాడు.గాయంతోనే వన్డే ప్రపంచకప్ బరిలోకి దిగిన షమీ.. ప్రతీ రోజూ పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్ సాయంతో మ్యాచ్ ఆడాడు. పంటి బిగువన నొప్పిని భరిస్తూనే అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. సౌతాఫ్రికా పర్యటనలో మహమ్మద్ షమీ లేకపోవడంతో టీమిండియా ఇబ్బంది పడింది. మూడో పేసర్గా ప్రసిధ్ కృష్ణ దారుణంగా విఫలమయ్యాడు.ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్ సొంతగడ్డపై జరగనున్న నేపథ్యంలో మహమ్మద్ షమీ విషయంలో బీసీసీఐ తొందరపడటం లేదు. మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా రూపంలో ఇద్దరు స్టార్ పేసర్లు ఉండటం.. టర్నింగ్ ట్రాక్పై ఆడే అవకాశం ఉండటంతో షమీ పూర్తిగా కోలుకునే వరకు సమయం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది.
ఇండియా వర్సెస్ ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట సిరీస్ జనవరి 25 నుంచి మార్చి 11 వరకు జరగనుంది.
ఇండియా వర్సెస్ ఇంగ్లండ్ ఐదు టెస్ట సిరీస్ షెడ్యూల్..
తొలి టెస్ట్: జనవరి 25-29, హైదరాబాద్
రెండో టెస్ట్: ఫిబ్రవరి 2-06, విశాఖపట్నం
మూడో టెస్ట్: ఫిబ్రవరి 15-19, రాజ్కోట్
నాలుగో టెస్ట్: ఫిబ్రవరి 23-27, రాంచీ
ఐదో టెస్ట్: మార్చి 07-11, ధర్మశాల

## సంచలన నిర్ణయం.. రిటైర్మెంట్ ప్రకటించిన సన్రైజర్స్ స్టార్ ప్లేయర్

దక్షిణాఫ్రికా వికెట్ కీపర్, విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అనూహ్యంగా టెస్టు ఫార్మాట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 32 ఏళ్ల క్లాసెన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్లో మెరుగైన రికార్డునే కలిగి ఉన్నాడు. 85 ఫస్ట్ క్లాస్ మ్యాచ్లో 46 సగటుతో పరుగులు చేశాడు. అయితే దక్షిణాఫ్రికా తరవున ఇప్పటివరకు కేవలం నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడు. 2019లో భారత్ పర్యటనలో క్లాసెన్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. రాంచీ వేదికగా జరిగిన ఆ టెస్టులో రెండు ఇన్నింగ్స్లో కలిపి కేవలం 11 పరుగులే చేశాడు. ఆ తర్వాత మరో టెస్టు ఆడటానికి నాలుగేళ్ల పాటు ఎదురుచూశాడు. 2023లో స్వదేశంలో జరిగిన ఆస్ట్రేలియా, వెస్టిండీస్తో టెస్టు సిరీస్కు ఎంపికయ్యాడు. అయితే క్లాసెన్ విఫలమయ్యాడు.
మొత్తంగా టెస్టుల్లో 105 పరుగులు మాత్రమే చేశాడు. అత్యుత్తమ స్కోరు 35 మాత్రమే. దీంతో వికెట్ కీపర్గా టెస్టు జట్టులో స్థానం కోల్పోయాడు. కైల్ వెర్రెయిన్ ఆ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు."రెడ్ బాల్ క్రికెట్కు గుడ్బై పలకాలని ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నా. ఇది చాలా కష్టమైన నిర్ణయం. క్రికెట్లో ఇదే నాకు ఇష్టమైన ఫార్మాట్. మైదానంలో లోపల, వెలుపల చేసిన పోరాటాలతో క్రికెటర్గా మారాను. ఇదో గొప్ప ప్రయాణం. నా దేశానికి ప్రాతినిథ్యం వహించినందుకు సంతోషంగా ఉంది. నా బ్యాగీ టెస్టు క్యాప్ నాకు అత్యంత విలువైనది. ఈ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతిఒక్కరి ధన్యవాదాలు. ప్రస్తుతానికి కొత్త సవాలు కోసం ఎదురుచూస్తున్నా" అని క్లాసెన్ అన్నాడు.
వైట్ బాల్ క్రికెట్లో హెన్రిచ్ క్లాసెన్ చాలా ప్రమాదకరమైన బ్యాటర్. 2023లో బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. టీ20ల్లో 172, వన్డేల్లో 140 స్ట్రైక్రేట్తో పరుగులు చేశాడు.
ఇటీవల జరిగిన వన్డే వరల్డ్ కప్లో క్లాసెన్ దక్షిణాఫ్రికా విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఐపీఎల్ 2023 సీజన్లోనూ సన్రైజర్స్ హైదరాబాద్ తరవున విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు.అయితే ఇటీవల న్యూజిలాండ్ పర్యటనకు దక్షిణాఫ్రికా ద్వితీయ శ్రేణి జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. సౌతాఫ్రికా టీ20 లీగ్ కోసం టెస్టు ఫార్మాట్ను విస్మరించిందని సౌతాఫ్రికా విమర్శలు ఎదుర్కొంది. ఈ నేపథ్యంలో క్లాసెన్ రెడ్ బాల్ క్రికెట్కు గుడ్బై చెప్పడం చర్చనీయాంశంగా మారింది. టెస్టులకు ఆదరణ తగ్గి వైట్ బాల్ క్రికెట్కు ప్రాధాన్యత పెరగడంతో క్లాసెన్ ఈ నిర్ణయం తీసుకున్నాడా అనే సందేహాలు వస్తున్నాయి.



## అభిమాని చెంప ఛెళ్లుమనిపించిన బంగ్లాదేశ్ క్రికెట్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్



తన అభిమాని చెంప ఛెళ్లుమనిపించిన బంగ్లాదేశ్ క్రికెట్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ దేశ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన షకీబ్ ఒకటిన్నర లక్షల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కాగా, ఎన్నికల ఫలితాలు వెలువడటానికి కొన్ని గంటల ముందు ఈ వీడియో వెలుగులోకి వచ్చింది. ఎన్నికల పోలింగ్ రోజున ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. పోలింగ్ బూత్ లో ఓటు వేసి వస్తున్న షకీబ్ ను అభిమానులు చుట్టుముట్టారు. ఓ అభిమాని ఆయనను వెనుక నుంచి పట్టుకునే ప్రయత్నం చేశాడు. దీంతో, సదరు అభిమాని చెంపను షకీబ్ ఛెళ్లుమనిపించాడు. ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అధికార అవామీ లీగ్ పార్టీ తరవున షకీబ్ పోటీ చేశారు.

# హను-మాన్ ఖచ్చితంగా సూపర్ డూపర్ హిట్ అవుతుంది



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జ కథానాయకుడిగా నటించిన ఈ మాగ్నమ్ ప్రైమ్షో ఎంటర్‌టైన్మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. హను-మాన్ సంక్రాంతి కానుకగా జనవరి 12 ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్‌గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో మెగా ప్రీ రిలీజ్ ఉత్సవ్‌ని నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. మెగా ప్రీ రిలీజ్ ఉత్సవ్ లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. చాలా ఉత్సాహంతో ఈ వేడుకకు విచ్చేసిన కళాభిమానులకు, మా అభిమానులకు, హనుమాన్ అభిమానులకు ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకు రావడానికి దోహద పడినవి నాలుగు కారణాలు. హనుమాన్ నా ఆరాధ్య దైవం, మా ఇలవేల్పు. ఆ స్వామి గురించి తెలిపే కథ ఈ హను మాన్. డైపర్లు వేసుకునే స్థాయి నుంచి డయాస్ లు ఎక్కే స్టేజ్ కి అంచలంచెలుగా ఎదుగుతున్న తేజ సజ్జ ఒక కారణం. ఈ చిత్రం ట్రైలర్ టీజర్ లో చాలా అద్భుతమైన ఫైన్నెస్ కనిపించింది. ఇవి చూసిన తర్వాత దర్శకుడు ప్రశాంత్ వర్మ గురించి అడిగి తెలుసుకున్నాను. ఖచ్చితంగా ఇది గొప్ప సినిమా అవుతుందని అనిపించింది. ఈ సినిమా వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని కోరినప్పుడు ఖచ్చితంగా వస్తాను, అన్ని రకాలుగా నా ప్రోత్సాహం ఉంటుదని చెప్పడం జరిగింది. నేను కొలిచే హనుమంతుడి గురించి బయట ఎక్కడా చెప్పుకోలేదు. ఆయనను పూజిస్తూ క్రమశిక్షణతో నిబద్ధతతో ఈస్థాయికి వచ్చాని భావిస్తాను. హను మాన్ టైటిల్ కూడా నా నుంచి వచ్చిందని చెప్పారు. వెంకటేష్, నాగార్జున, మహేష్ బాబు.. అన్నీ సినిమాలు ఆడాలి. వాటితో పాటు హను మాన్ చిత్రం ఆడాలి. పరిశ్రమ పచ్చగా వుండాలి. అమృత అయ్యర్ కథానాయకగా నటిచింది. తనకి మంచి భవిష్యత్ వుండాలని కోరుకుంటున్నాను. వరలక్ష్మి శరత్ కుమార్ చాలా పవర్ ఫుల్ పాత్రలతో అలరిస్తున్నారు. తనకి ఆల్ ది బెస్ట్. వినయ్ హాలీవుడ్ విలన్ లా కనిపిస్తున్నారు. నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా హృదయపూర్వక అభినందనలు. కెమరామెన్, సంగీత దర్శకులు, టీం అందరికీ అభినందనలు. ఖచ్చితంగా సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. ఒక మంచి ప్రకటన నేను చేస్తే బావుటుందని దర్శక నిర్మాతలు చెప్పారు. అయోధ్య రామమందిర నిర్మాణం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. ఈ సమయంలో ఈ చిత్రం రావడం ఒక శుభపరిణామం. హను మాన్ చిత్రం ఆడినన్ని రోజులు వచ్చే కలెక్షన్స్‌లో ప్రతి టికెట్ పై రూ.5 అయోధ్య రామమందిరానికి ఇవ్వాలని హనుమాన్ చిత్ర బృందం నిర్ణయం తీసుకుంది. ఇది చాలా గొప్ప నిర్ణయం అన్నారు.


# సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో సిద్దార్థ్ రాయ్

ప్రతిభ గల కళాకారులను, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించడంలో క్రియే టివ్ జీనియస్ దర్శకుడు సుకుమార్ ఎల్లప్పుడూ ముందు వరుసలో వుంటారు. ఆయన దగ్గర దర్శకత్వశాఖలో పనిచేసి తొలి చిత్రంతోనే బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్న దర్శకులు కొందరైతే, ఆయనను తమ గురువుగా భావించి ఏకలవ్య శిష్యులుగా మారిపోయి సినిమాలు తెరకెక్కించే దర్శకులు మరికొందరు వున్నారు. అలా ఏకలవ్య శిష్యుడి జాబితాలో వుంటారు దర్శకుడు యశస్వి వి



దీపక్ సరోజ్ హీరోగా యశస్వి సిద్ధార్థ్ రాయ్ పేరుతో ఓ వైవిధ్యమైన ప్రేమకథా చిత్రాన్ని రూపొందించాడు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా సిద్దార్థ్ రాయ్ చిత్రం విషయంలో యశ్వసి ప్రతిభను చూసి ఎంతో ఇంప్రెస్ అయ్యారు దర్శకుడు సుకుమార్. అందుకే సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ అయిన సుకుమార్ రైటింగ్స్ సంస్థలో యశస్వి తదుపరి చిత్రం చేసే అవకాశం ఇచ్చారు. ఇప్పటికే సుకుమార్ రైటిం గ్స్‌లో పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలు నిర్మించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ పలు అగ్ర నిర్మాణ సంస్థలతో కలిసి పాన్ ఇండియా చిత్రాలతో పాటు విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

# ఫైటర్ నుండి హీర్ ఆస్మాని సాంగ్



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఫైటర్. వార్, పఠాన్ సినిమాల ఫేమ్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా నుంచి 'హీర్ ఆస్మాని' సాంగ్ ను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సాంగ్‌లో హృతిక్ రోషన్, దీపికా పదుకొణె డాన్స్ మూమెంట్స్ కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఎయిర్ ఫోర్స్ పైలెట్ లుక్ లో హృతిక్ రోషన్ వావ్ అనిపించేలా ఉన్నారు అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ మూవీ లవర్స్ కామెంట్స్ పెడుతున్నారు. సాంగ్‌లో హృతిక్ రోషన్ డ్యాన్స్ స్టెప్పులు అదిరిపోయాయని నెటిజన్లు అంటు న్నారు. హృతిక్ ఫిజిక్కు ఫిదా అయ్యామని చెబుతున్నారు. ఈ సాంగ్ హృతిక్ పాటల్లో వన్ ది బెస్ట్ అవ్వనుందని అంటున్నారు.

# దేవర గ్లింప్స్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ లేటెస్ట్ భారీ చిత్రం దేవరతో మాస్ అవతార్‌లో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్‌అలీఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం దేవర పార్ట్ 1 ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 5న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ అవుతోంది. దేవర సినిమా కోసం తారక్ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాలు సైతం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఆ ఎక్స్‌పెక్టేషన్స్‌ని దృష్టిలో పెట్టుకుని ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కిస్తోంది చిత్ర బృాఎందం. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. పాన్ ఇండియా భారీ బడ్జెట్ మూవీ గ్లింప్స్‌ని సన్నివేశాలను చూస్తుంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోందని తెలుస్తోంది. వీడియో గ్లింప్స్‌ను గమనిస్తే అందులో సముద్రం, ఓడలతో పాటు రక్తంతో నిండిన ప్రపంచాన్ని పరిచయం చేశారు. ఇంతకు ముందెన్నడూ చూడని మాస్ అవతార్‌లో దేవరగా ఎన్టీఆర్ నటన, లుక్ చూస్తుంటే వులి గాండ్రిస్తున్నట్లే అనిపిస్తోంది. లుక్ ఎన్టీఆర్‌ను చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. గ్లింప్స్‌లోని ప్రతీ ఫ్రేమ్ చూస్తుంటే కొరటాల శివ రూపొందించిన సరికొత్త భారీ ప్రపంచం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గ్లింప్స్‌లో ఎంత భారీగా సినిమాను రూపొందిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది. ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న దేవర చిత్రంలో ఇంకా ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్ మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# ఉపేంద్ర యూఐదిమూవీ ఫస్ట్ లుక్ టీజర్

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న తన తాజా చిత్రం యూఐ ది మూవీ యూనిక్ టీజర్తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ చిత్రానికి లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ వీనస్ ఎంటర్టైనర్స్, కెపీ శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తన విలక్షణమైన స్టోరీ టెల్లింగ్ తో ప్రసిద్ధి చెందిన ఉపేంద్ర ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్తో ముందుకు వచ్చారు. బర్త్ డే గింప్స్ ద్వారా తన క్రియేటివ్ విజన్ ప్రదర్శించిన ఆయన వీక్షకులను ఫాంటసీ ప్రపంచలోకి తీసుకెళ్ళారు.



ఏస్ ప్రొడ్యూ సర్ అల్లు అరవింద్‌గారు ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరు అయ్యారు. ఎటు చూసిన చీకటి. దాన్నుంచి తప్పించుకోవడం ఎలా? అని ఉపేంద్ర వాయిస్తో టీజర్ ఓపెన్గా.. సినిమా కోసం నిర్మించిన వరల్డ్ అద్భుతంగా అనిపిస్తూ ఆసక్తిని పెంచింది. చివరగా, ఎద్దుపై హీరోయిక్ ఎంట్రీ ఇచ్చిన ఉపేంద్ర... ఇందులో ఎలాంటి వీరోచిత పాత్ర పోషిస్తు న్నారో తెలియజేస్తుంది. గ్రాండ్ విజువల్స్, ప్రపంచ స్థాయి, ఆకట్టు కునే సంగీతం సరికొత్త అనుభూతిని అందిస్తాయి. మేకర్స్ చెప్పిన ట్లుగా మొత్తం సీక్వెన్స్ వర్చువల్ రియాలిటీ పైప్లైన్లో చిత్రీకరిం చారు. ఇండస్ట్రియల్ లైట్ మ్యాజిక్ క్రియేషన్ టెక్నాలజీని కూడా ఉపయో గించారు మేకర్స్. దాదావు 90% చిత్రంలో ఉంటుంది, ఇది నాలుగు వేర్వేరు స్టూడియోలలో జరుగుతుంది.

# త్వరలో ఐ హేట్ యు



అథర్వ ఫేమ్ కార్తీక్ రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న చిత్రం ఐ హేట్ యు. బి.లోకనాథం సమర్పణలో శ్రీ గాయత్రి ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగరాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజి రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరువుకుంటోంది. ఈ సందర్భంగా.. చిత్ర నిర్మాత నాగరాజ్ మాట్లాడుతూ మా ఐ హేట్ యు చిత్రం లవ్ సైకలాజికల్ చిత్రంగా ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది. డిఫరెంట్ సబ్జెక్ట్‌తో డైరెక్టర్ అంజిరామాగారు సినిమాను చక్కగా తెరకెక్కించారు. కార్తీక్ రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ సహా అందరూ నటీనటుల, టెక్నీషియన్స్ చక్కటి సహకారాన్ని అందించటంతో అనుకున్న ప్లానింగ్ ప్రకారం మూవీని పూర్తి చేశాం. అందరికీ థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేమలో కొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం అన్నారు.




# ప్రతి ఒక్కరూ చూసేలా సైంధవ్ ని తీశాం

విక్టరీ వెంకటేష్ 75 మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ సైంధవ్. వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల వస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం జనవరి 13న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో వైజాగ్ లో నిర్వహించిన సైంధవ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. నా తొలి సినిమా నుంచీ వైజాగ్‌తో అనుబంధం ఉంది. కలియుగ పాండవులు, సుందరకాండ, మల్లీశ్వరి. సీతమ్మ వాకిట్లో, గోపాలగోపాల ఇలా చాలా చిత్రాలు ఇక్కడ చిత్రీకరణ జరువుకున్నాయి. 'సైంధవ్ చిత్రీకరణ కూడా చాలా రోజులు ఇక్కడే చేశాం. అభిమానులు, ప్రేక్షకులు నాపై చూపించిన ప్రేమకు ధన్యవాదాలు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ చూసేలా నా 75వ చిత్రంగా న్యూ ఏజ్ యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్ గా సైంధవ్‌ని తీశాం. దర్శకుడు శైలేష్ అద్భుతంగా ప్రజంట్ చేశారు. మీకు నచ్చే యాక్షన్ చాలా కొత్తగా చేశాను. మంచి సినిమా ఇవ్వాలని అందరం కష్టపడి పని చేశాం. ఇది పండగ రోజు వస్తుంది. పండగే పండగ అన్నట్టుగా ఉంటుంది. జనవరి 13న మీ ముందుకు వస్తోంది. బ్రహ్మాండంగా వుంటుంది. తప్పకుండా చూడండి. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా మనస్ఫూర్తిగా థాంక్స్. ఈ సినిమాకి హీరో సారా పాపే. చాలా అద్భుతంగా నటించింది. అందరికీ హ్యాపీ న్యూ ఇయర్, హ్యాపీ సంక్రాంతి. జనవరి 13. మీరంతా రావాలి. సినిమా చూడాలి' అని కోరారు.

# నా సామిరంగ.. ప్రెసిడెంటు గారి పెళ్ళాం అంతటి విజయం సాధిస్తుంది

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి స్వరపరిచిన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నా సామిరంగ సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. నేను మొదటి నుంచి సెలక్టివ్ గానే చేస్తున్నాను. దీనిని అందరూ అంగీకరిస్తారు. ఒక సినిమాకి హైప్ అనేది రిలీజ్ అయ్యే పాటల ద్వారా వస్తుంది.



ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్ కి కొంచెం కూడా పని చేయదని భావిస్తాను. నా వరకూ బాగా వర్క్ చేయాలి. డైరెక్టర్ బాగా తీయాలి. అది జనాలకి కనెక్ట్ కావాలి. నాగార్జునగారితో పని చేయడం నాకు అలవాటైన విద్య. మా కాంబినేషన్ ఎప్పుడూ విజయం సాధిస్తూ వచ్చింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది. కొత్త దర్శకుడు బిన్నీ ఈ సినిమాతో పరిచయం అవుతున్నాడు. కొత్త దర్శకులు ఎలాగైనా నిరూపించుకోవాలనే కసితో పని చేస్తారు. అలాంటి కొత్త దర్శకులతో పని చేయడం ఆసక్తిగా వుంటుంది. ప్రెసిడెంటు గారి పెళ్ళాం ఎంతటి ఘన విజయం సాధించిందో నా సామిరంగ కూడా అలాంటి విజయం అందుకుంటుంది. ప్రెసిడెంటు గారి పెళ్ళాం విలేజ్ నేపథ్యం వున్న సినిమా. ఇది కూడా అంతే. అందులో ఎన్ని రకాల వినోదాత్మకమైన అంశాలు ఉంటాయో ఇందులో కూడా అన్నీ వుంటాయి. ఇది మరో ప్రెసిడెంటు గారి పెళ్ళాం అవుతుందని ఆశిస్తున్నాను. నా సామిరంగ నాగార్జున గారికి యాప్ట్ టైటిల్. తెలుగు సాంప్రదాయం, మన కట్టుబాట్లు, నేటివిటీ, సంక్రాంతి పండగ కళ ఉట్టిపడేలా ఈ చిత్రాన్ని రూపొందించారు. సంగీతం కూడా ఫ్రెష్ గా వుంటుంది. ఈ చిత్రానికి సింగిల్ కార్డ్ చంద్రబోస్ గారే. అయితే అన్నం తిన్నప్పుడు కొంచెం పచ్చడి నంచుకుంటాం. అలా అని పచ్చడి తిన్నామని ప్రత్యేకంగా చెప్పం కదా.(నవ్వుతూ). ఇదీ అంతే. నేను ప్రొఫిషినల్ లిరిక్ రైటర్ ని కాదు. ఎవరైన వచ్చి రాయమని అడిగినా రాయను. కానీ రిరీకార్డింగ్ చేసినప్పుడు ఒక సందర్భం వుడుతుంది. అలాంటి సందర్భంలో నుంచి ఆలోచన వస్తుంది. సందర్భం వచ్చింది కాబట్టి రాశాను. అవసరమైతేనే రాస్తాను.

# సక్సెస్ లేకున్నా... గ్లామర్ హిట్



సినిమా ప్రపంచంలో సక్సెస్ తో సంబంధం లేకుండా కొంతమంది హీరోయిన్స్ క్రేజ్ అందుకుంటున్న విధానం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది. సోషల్ మీడియా ప్రపంచంలో వారి అందంతో ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. ఎప్పటికప్పుడు ఫ్యాన్ ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంటున్న బ్యూటీలలో ప్రగ్యా జైస్వాల్ టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఎలాంటి ఫోటో షేర్ చేసిన కూడా అందులో తన గ్లామర్ తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తూ ఉంటుంది. ఇక ఇప్పటికే చాలా సార్లు బికినీలో దర్శనం ఇచ్చిన అమ్మడు మరోసారి స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. సముద్ర తీరంలో అలా చిన్న షిప్ లో అమ్మడు కలర్ఫుల్ బికినీలో కనిపించిన విధానం కుర్రాళ్ళ మనసును దోచేసింది. సక్సెస్ లేకపోయినా.. గ్లామర్‌లో ఈ బ్యూటీ సూపర్ హిట్ అంటూ పాజిటివ్‌గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ప్రగ్యా సినిమా కెరియర్ అయితే మొదట నుంచి కూడా కాస్త కష్టంగానే కొనసాగుతూ ఉంది. మొదట ఈ బ్యూటీ కొన్ని చిన్న సినిమాల్లో నటంచి ఆ తర్వాత కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింవున అందుకుంది. అందులో ఆమె గ్లామర్ హడావిడి ఎక్కువగా ఏమీ చేయ లేదు. కేవలం తన పర్ఫామెన్స్‌తోనే మంచి గుర్తింవును సొంతం చేసుకుంది. అలాగే పలు అవార్డులు కూడా వచ్చాయి. ఆ తర్వాత అమ్మడికి తిరిగి ఉండదు అని అందరూ అనుకున్నారు. కానీ ఆమెకు అదృాష్టం కలిసి రావడం లేదు. మంచి నటన గ్లామర్ ఉన్నప్పటికీ కూడా రేంజ్‌ను పెంచే స్థాయిలో అయితే పెద్ద సినిమాలు పడటం లేదు. ఆ మధ్య బాలకృాఎష్ణ అఖండ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నప్పటికీ పెద్దగా కెరీర్ పై ప్రభావం చూపలేదు. ఇక తర్వాత మోహన్ బాబు సన్నాఫ్ ఇండియా ఏ స్థాయిలో ఫలితాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అనంతరం అమ్మడికి పెద్దగా అవకాశాలు ఏమీ రాలేదు. మరి తన గ్లామర్‌తో అమ్మడు రాబోయే రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044